# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 293 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 06-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




పవన్ కల్యాణ్ మీద అందుకే ఆ వ్యాఖ్యలు చేశా: ఉండవల్లిలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం: యనమల

### విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గని అడగరు..

## ప్రైవేటు ప్లాంట్‌కు అడుగుతారా?

**విపక్షంలో ఉండగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు**

ప్రైవేటీకరించకుండా అడ్డుకుంటామని ప్రగల్భాలు పలికి ఇప్పుడు మాట మారుస్తారా?

ఎన్నికలకు ముందు స్టీల్ ప్లాంట్ కాపాడుకుంటాం... కలిసి పోరాడతాం అని చెప్పారు

ఇప్పుడేమో ఇంట్లో పడుకుంటే జీతాలివ్వాలా? తమాషాలొద్దంటూ సీరియస్ అవుతారా?

స్టీల్ ప్లాంట్ విషయంలో చంద్రబాబు మామూలు దగా చేయలేదు



"ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు.. ప్రైవేటీకరించకుండా కాపాడుకుంటాం అంటూ ప్రగల్భాలు పలికిన చంద్రబాబు ఇప్పుడు మాట మార్చుతున్నారు. ప్రైవేటు సంస్థ స్టీల్ ప్లాంట్ పెడితే లాభాల్లో మిగతా 2లో

### ఇండిగో వైఫల్యానికి ఈ ప్రభుత్వ గుత్తాధిపత్యమే ప్రధాన కారణం.



ఈ పరిస్థితికి ప్రభుత్వ గుత్తాధిపత్యమే కారణం.. ఇండిగో వైఫల్యంపై రాహుల్

నిర్వహణపరమైన లోపాల వల్ల దేశంలోని అతి పెద్ద ఎయిర్‌లైన్ సంస్థ ఇండిగో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలుగుతోన్న విషయం తెలిసిందే.

నిర్వహణపరమైన లోపాల వల్ల దేశంలోని అతి పెద్ద ఎయిర్‌లైన్ సంస్థ ఇండిగో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలుగుతోన్న విషయం తెలిసిందే మిగతా 2లో

### జగన్ మరోసారి అబద్ధాలతో ప్రజలను

## మోసం చేయాలని చూస్తున్నారు

**రైతులను మోసం చేసిన చరిత్ర జగన్‌ది**

రైతులను దగా చేసిన వైసీపీ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శ

కేవలం 4 గంటల్లో రూ.3,350 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడి

రాష్ట్రవ్యాప్తంగా రైతులకు 50 వేల టార్పాలిన్లు ఉచితంగా అందిస్తున్నామన్న నాదెండ్ల



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని, ప్రజలు ఆయన మాయమాటలు నమ్మి మోసపోవద్దని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హితవు పలికారు. మిగతా 2లో

## సీఎం ఆదేశిస్తే రాజీనామాకు సిద్ధం



- ఎన్నికల్లో పోటీ చేయడం, పోరాడటం తనకు కొత్త కాదని వ్యాఖ్య
- ఎమ్మెల్యేల అనర్హత కేసు సుప్రీంకోర్టులో కొనసాగుతోందని వెల్లడి
- మరో పదేళ్లు రేవంత్ సీఎంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్న దానం

పార్టీ ఫిరాయింపుల ఫిర్యాదుపై సమాధానం ఇచ్చేందుకు తమకు మరింత గడువు ఇవ్వాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మిగతా 2లో

### ఎర్రబస్సే కాదు.. ఎయిర్ బస్సును

# ఆదిలాబాద్‌కు తీసుకొస్తా

**ప్రధాని మోదీతో మాట్లాడి ఆదిలాబాద్ వేదికగా ప్రకటన చేస్తున్నా**

**ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తిచేసుకుంది**

**ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు చేయాలి**

**కేంద్రం, విపక్షాలను కలుపుకుని ముందుకు సాగుతాం**

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిశంకుస్థాపన చేశారు.

సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ముందుకు వెళ్తున్నాం..

రెండేళ్ల నుంచి ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు

చిన్న వయసులోనే నాకు ప్రజలు గొప్ప అవకాశం ఇచ్చారని తెలిపారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

గత ప్రభుత్వం పదేళ్ల పాటు ప్రభుత్వ కార్యక్రమాలకు విపక్ష ఎమ్మెల్యేలను అనుమతించలేదని గుర్తుచేశారు.

సచివాలయంలో రాకుండా కూడా అడ్డుకున్నారు.. అన్నీ గమినంచిన ప్రజలు.. ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని దింపారు.. ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారని అన్నారు.



సోనియా గాంధీ కలలుగన్న తెలంగాణను త్వరలోనే తీర్చి దిద్దుతామని అన్నారు.ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు.

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిశంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తిచేసుకుంది. సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ముందుకు వెళ్తున్నాం.. రెండేళ్ల నుంచి ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చిన్న వయసులోనే మిగతా 2లో

### ఆ రెండు దేశాల్లో బంధీలుగా భారత యువత



- విదేశాల్లో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసి విదేశాల్లో యువతను బంధీలుగా మార్చుతున్న గ్యాంగులను అరికట్టాలని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి అన్నారు.
- తెలుగు రాష్ట్రాల నుండి ముఖ్యంగా యువతను థాయ్ లాండ్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి, నిరుద్యోగుల నుండి లక్షలాది రూపాయలు ఏజెంట్లు వసూలు చేస్తున్నారని అర్వింద్ పార్లమెంటు దృష్టికి తీసుకొచ్చారు.
- ఎన్నో ఆశలతో ఉద్యోగంలో చేరేందుకు అక్కడికి వెళ్లిన వెంటనే వారి పాస్ పోర్టులను స్వాధీనం చేసుకుని హింసిస్తున్నారని అన్నారు.

విదేశాల్లో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసి విదేశాల్లో యువతను బంధీలుగా మార్చుతున్న గ్యాంగులను అరికట్టాలని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి అన్నారు. మిగతా 2లో

### పాకిస్థాన్ త్రివిధ దళాలకు అధిపతిగా మునీర్

పాక్ తొలి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్‌గా అసిమ్ మునీర్

దేశంలో అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా మారిన ఆర్మీ మాజీ చీఫ్

త్రివిధ దళాల సమన్వయం కోసం కొత్తగా సీడీఎఫ్ పదవి ఏర్పాటు



పాకిస్థాన్ ప్రభుత్వం ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. ఆ దేశ ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌ను కొత్తగా సృష్టించిన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ పదవిలో నియమించింది. మిగతా 2లో

### ఎడారిలో కూలిన అమెరికా యుద్ధ విమానం

అమెరికా వైమానికి దళానికి చెందిన అత్యాధునిక యుద్ధ విమానం కాలిఫోర్నియా ఎడారిలో కూలిపోయింది.



ట్రోనా (యూఎస్): అమెరికా వైమానికి దళానికి చెందిన అత్యాధునిక యుద్ధ విమానం కాలిఫోర్నియా ఎడారిలో కూలిపోయింది. పైలట్ ముందుచూపుతో విమానం కుప్పకూలడానికి మిగతా 2లో

### "సోమాలియా వలసదారులు అమెరికాకు పెనుభారంగా మారారు.

వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ధ్వజమెత్తారు. ఈసారి సోమాలియా దేశం, ఆ దేశ ప్రజలను ఉద్దేశిస్తూ తీవ్ర వ్యాఖ్యలే చేశారు.



వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ధ్వజమెత్తారు. ఈసారి సోమాలియా దేశం, ఆ దేశ ప్రజలను ఉద్దేశిస్తూ తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పనిలో పనిగా మిన్నెసోటా డెమొక్రటిక్ నేత ఇల్హాన్ ఒమర్‌ను ఉద్దేశిస్తూ పరుష పదజాలంతో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## అబద్ధాలకు అంబాసిడర్ జగన్ రెడ్డి



- మాజీ సీఎం జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు
- జగన్ ఐదేళ్ల పాలనలో రైతులను మోసం చేశారని ఆరోపణ
- తాము అధికారంలోకి వచ్చాకే ధాన్యం బకాయిలు, పరిహారం చెల్లించామన్న అచ్చెన్న
- రైతు సంక్షేమంపై బహిరంగ చర్చకు రావాలని జగన్‌కు సవాల్ మిగతా 2లో

అమరావతిలో ప్రతి భవనం ఓ అద్భుతంలా ఉండాలి: సీఎం చంద్రబాబు

అమరావతిని క్రియేటివ్ సిటీగా తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు

గవర్నర్ నివాసం, జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణాలకు ఆమోదం

మౌలిక వసతుల కోసం రూ.7,380 కోట్ల నాబార్డు రుణానికి అంగీకారం

నీరుకొండపై తెలుగు వైభవ ప్రతీకగా భారీ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం

రాష్ట్రంలోని టీచర్ల బాధ్యత తమదని.. విద్యార్థుల బాధ్యత టీచర్లదని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలను తెలియజేశారు.

జూలైలో రెండు కోట్ల మందితో రెండో మీటింగ్ పెట్టి గిన్నిస్ రికార్డు సాధించామన్నారు.

సమయం, నిధులు ఖర్చు పెట్టి చేసే ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తు కోసం చేసే మహత్తర కార్యక్రమాలన్నారు

ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దేశానికి చూపిస్తామని మంత్రి లోకేష్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.

మన్యం జిల్లాలో మెగా పీటీఎం 3.0 కార్యక్రమంలో సీఎం ప్రసంగిస్తూ ఏజెన్సీ ప్రాంతం డెవలప్ చేస్తే ప్రపంచానికి ఆదర్శ నమూనాగా మారుతుందన్నారు.

### టీచర్ల బాధ్యత మాది.. విద్యార్థుల

# బాధ్యత టీచర్లది

**ఇక్కడి స్వచ్ఛమైన ప్రేమ, అభిమానాలు ఎక్కడా దొరకవన్నారు.**

**విద్యార్థులు మీటింగును పర్ఫెక్ట్ గా చేయడం బాగా అనిపించింది**

**2024 డిసెంబరులో మొదటి మెగా పీటీఎం శ్రీకారం చుట్టాం**

రాష్ట్రంలోని టీచర్ల బాధ్యత తమదని.. విద్యార్థుల బాధ్యత టీచర్లదని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మన్యం జిల్లాలో మెగా పీటీఎం 3.0 కార్యక్రమంలో సీఎం ప్రసంగిస్తూ ఏజెన్సీ ప్రాంతం డెవలప్ చేస్తే ప్రపంచానికి మిగతా 2లో

పిల్లలే తల్లిదండ్రులకు ఆస్తి, శ్రీరామ రక్ష, భవిష్యత్తు అన్నారు. వారిపై శ్రద్ధ పెడితే కష్టాలు తీర్చే శక్తి వారికి వస్తుందన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచామన్నారు.



### నాకు భగవద్గీతే ప్రామాణికం

## కర్తవ్య నిర్వహణపైనే నా దృష్టి



- రక్తలేఖలు రాసి బెదిరించారు...మాజీ జేడీ లక్ష్మీనారాయణ సంచలన వ్యాఖ్య
- పనులు మంచివి అయినపుడు పరిణామాలకు బెదరాల్సిన అవసరం లేదంటూ సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ కర్నూలు లో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొని తెలిపారు.

రక్తంతో బెదిరింపు లేఖ రాశారు...నీ అంతు చూస్తామని బెదిరించారు...కానీ వాటికి బెదరక మిగతా 2లో

## పాకిస్థాన్ త్రివిధ దళాలకు అధిపతిగా మునీర్

ఈ నియామకంతో ఆయన పాకిస్థాన్‌లో అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా అవతరించారు. ఈ మేరకు పాక్ అధ్యక్ష కార్యాలయం అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది.ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లను ఏకీకృతం చేసే లక్ష్యంతో 27వ రాజ్యాంగ సవరణ ద్వారా పాక్ ప్రభుత్వం ఈ సీడీఎఫ్ పదవిని తీసుకొచ్చింది. ప్రధాని సిఫార్సు మేరకు అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ ఈ నియామకాన్ని ఆమోదించినట్టు అధ్యక్ష కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పదవిలో మునీర్ ఐదేళ్ల పాటు కొనసాగుతారు. సీడీఎఫ్‌గా ఆయనకు అధ్యక్షుడితో సమానంగా న్యాయపరమైన రక్షణ లభిస్తుంది. దీనివల్ల ఆయనపై ఎలాంటి విచారణ జరిపే అవకాశం ఉండదు.ఆర్మీ చీఫ్‌గా పనిచేసిన అసిమ్ మునీర్ ఈ ఏడాదే అరుదైన ఫీల్డ్ మార్షల్ హోదాను కూడా అందుకున్నారు. పాక్ చరిత్రలో జనరల్ అయూబ్ ఖాన్ తర్వాత ఈ గౌరవం పొందిన రెండో వ్యక్తి మునీర్ కావడం విశేషం. గత నెల 29న ఆయన ఆర్మీ చీఫ్ పదవీ కాలం ముగిసిందికాగా, ఈ నియామకానికి ముందు ప్రభుత్వం, సైన్యానికి మధ్య విభేదాలు ఉన్నాయని, ప్రధాని షేక్ బాజ్ షరీఫ్ కావాలనే ఆలస్యం చేస్తున్నారని ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే, వాటన్నింటికీ తెరదిస్తూ ప్రభుత్వం తాజాగా అధికారిక ప్రకటన విడుదల చేసింది.

## ఎడారిలో కూలిన అమెరికా యుద్ధ విమానం

ముందే పారాచూట్ సహాయంతో సురక్షితంగా బయటపడ్డారు. యుద్ధ విన్యాసాల ప్రదర్శన స్క్వాడ్రన్ (థండర్‌బర్డ్స్)కు చెందిన యుద్ధ విమానం దక్షిణ కాలిఫోరనియాలోని ట్రోనా ఎయిర్‌పోర్ట్ సమీపంలో కూలిపోయిందనీ సైన్యం తెలిపింది. కానీ.. పైలట్ స్వల్ప గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని వెల్లడించింది. బుధవారం ఉదయం 10:45 గంటల ప్రాంతంలో శిక్షణలో ఉండగా ఎఫ్%-%16ఇ ఫైటర్ ఫాల్కన్ కూలిపోయిందని తెలిపింది. ఈ ప్రమాదంపై దర్యాప్తు నిర్వహిస్తున్నామని ఎయిర్‌ఫోర్స్ ఒక ప్రకటనలో తెలిపింది. నేవీకి చెందిన థండర్‌బర్డ్స్, బ్లూ ఏంజిల్స్ స్క్వాడ్రన్‌లోని ఫైటర్ జే ట్స్ యుద్ధ విన్యాసాలకు ప్రసిద్ధి. అతి సమీపంగా ఎగరడంలో శిక్షణ పొందినవి. దశాబ్దాలుగా ఉపయోగిస్తున్న విమానాలు పదుల సంఖ్యలో ప్రమాదాలకు గురయ్యాయి.

## “సోమాలియా వలసదారులు అమెరికాకు పెనుభారంగా మారారు.

కేబినెట్ మీటింగ్ అనంతరం జరిగిన ప్రెస్‌మీట్‌లో ట్రంప్ సంచలన వ్యాఖ్యలే చేశారు. “సోమాలియా వలసదారులు అమెరికాకు పెనుభారంగా మారారు. వాళ్ల సంక్షేమం కోసం ఫెడరల్ ప్రభుత్వం అనవసర ఖర్చులు చేస్తోంది. తిరిగి వాళ్ల నుంచి మన దేశానికి ఒరుగుతోంది ఏం లేదు. అలాంటి వాళ్లను మన దేశంలో ఉంచాల్సిన అవసరం లేదు” అని అన్నారు. ఆ దేశం అస్సలు మంచిది కాదు. పైగా కంపు కొడుతుంటుంది. మన దేశంలోకి అలాంటి చెత్తను అనుమతిస్తే.. దేశం తప్పు దారిలో వెళ్తుంది. ఇల్హాన్ ఒమర్ ఓ చెత్త. ఆమె స్నేహితులు కూడా చెత్తనే. వాళ్లు పని చేసే రకం కాదు. అమెరికాకు ఏ రకంగానూ ఉపయోగపడకపోగా.. ఫిర్యాదులతో బద్నాం చేస్తున్నారు. అలాంటి వాళ్లతో ఏం లాభం?.. అని అన్నారాయన.

## సీఎం ఆదేశిస్తే రాజీనామాకు సిద్ధం

ఇటీవలే ఎమ్మెల్యే దానం నాగేందర్ కోరిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలోనే తాజాగా ఆయన తన రాజీనామాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశిస్తే.. ఇప్పటికిప్పుడు రాజీనామా చేసేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. ఎన్నికల్లో పోటీ చేయడం..పోరాడటం తనకేమీ కొత్త కాదని కామెంట్ చేశారు. ఇప్పటి వరకు 11 సార్లు ఎన్నికల్లో పోటీ చేశానని అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత కేసుపై సుప్రీంకోర్టులో వాదనలు కొనసాగుతున్నాయని తెలిపారు. మరో పదేళ్ల పాటు సీఎంగా రేవంత్ రెడ్డి ఉంటేనే అభివృద్ధి సాధ్యమని దానం నాగేందర్ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే తాను ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన ప్రకటన చేశారు.

## ఆ రెండు దేశాల్లో బంధీలుగా భారత యువత

ఆయన పార్లమెంటులో మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల నుండి ముఖ్యంగా యువతను థాయ్ లాండ్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి, నిరుద్యోగుల నుండి లక్షలాది రూపాయలు ఏజెంట్లు వసూలు చేస్తున్నారని అర్వింద్ పార్లమెంటు దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నో ఆశలతో ఉద్యోగంలో చేరేందుకు అక్కడికి వెళ్లిన వెంటనే వారి పాస్ పోర్టులను స్వాధీనం చేసుకుని హింసిస్తున్నారని అన్నారు. ఈ నేరాలకు స్థానిక మిలీషియా, సైన్యంలో కొందరు లంచాలు తీసుకుని సహకరిస్తున్నందున రక్షణ చర్యలు మరింత కష్టతరం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ముఠాకు బలైన వారిలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన పలువురు యువకులు కూడా ఉన్నారని, వారంతా ప్రస్తుతం అక్కడే చిక్కుకుపోయి ఉన్నారని ఆయన హౌజ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పరిస్థితిని అత్యవసరంగా పరిగణించి, ఆయా దేశాల్లో చిక్కుకున్న భారతీయ నిరుద్యోగ యువకులను రక్షించి, వారిని తిరిగి స్వదేశానికి రప్పించే చర్యలు చేపట్టాలని అర్వింద్ కోరారు.

## అబద్ధాలకు అంబాసిడర్ జగన్ రెడ్డి

మాజీ ముఖ్యమంత్రి జగన్ పై రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌ను ‘అబద్ధాల అంబాసిడర్’ అని అభివర్ణించిన ఆయన, రైతు సంక్షేమంపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. జగన్ ప్రభుత్వంపై చేస్తున్న నీచ ఆరోపణలు, ఆయన ఐదేళ్ల అబద్ధపు పాలనపై ఆయనే బురద చల్లుకున్నట్లు ఉందని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు స్పందిస్తూ, “జగన్ ఐదేళ్ల మోసపూరిత పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగింది. రూ. 1,674 కోట్ల ధాన్యం బకాయిలు పెట్టి రైతుల హక్కులను తాకట్టు పెట్టారు. కష్టకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఆయన హయాంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించడంలో కూడా విఫలమయ్యారు” అని ఆరోపించారు.తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. “మేము అధికారంలోకి రాగానే ధాన్యం బకాయిలను, రైతు ఆత్మహత్యల పరిహారాన్ని వెంటనే చెల్లించి బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చాం. కేవలం 18 నెలల్లోనే మద్దతు ధరల కోసం రైతుల కోసం రూ. 800 కోట్లు ఖర్చు చేసి అండగా నిలిచాం. రైతును రాజుగా చేసింది ఎవరో ప్రజలకు స్పష్టంగా తెలుసు” అని వివరించారు.జగన్ అబద్ధాలు, తమ ప్రభుత్వ వాస్తవాలపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, దమ్ముంటే రావాలని జగన్‌కు అచ్చెన్న సవాల్ విసిరారు.

## నాకు భగవద్గీతే ప్రామాణికం.కర్తవ్య నిర్వహణపైనే నా దృష్టి

నా ఉద్యోగ కర్తవ్యం నేను నిర్వర్తించాను అంతే. అప్పటికీ ఇప్పటికీ నాకు భగవద్గీతే ప్రామాణికం.కర్తవ్య నిర్వహణపైనే నా దృష్టి...పనులు మంచివి అయినపుడు పరిణామాలకు బెదరాల్సిన అవసరం లేదంటూ సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ కర్నూలు లో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొని తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వేల మంది పైచిలుకు విద్యార్థులు కలిసి భగవద్గీత 15వ అధ్యాయంలోని 20 శ్లోకాలు పఠించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ తన ఉద్యోగ కాలంలో ఎదుర్కొన్న పలు సవాళ్ళను విద్యార్థులకు వివరించారు. తాను వాటిని ఎలా ధైర్యంగా ఎదుర్కొన్నారో వివరించారు. కర్మణ్యే వాధికారస్య అన్న మాటకు ఉన్న విలువను అందరూ గుర్తించాలని హితవు పలికారు.లక్ష్మీనారాయణ ప్రసంగం ఇపుడు సంచలనంగా మారింది. తను విధులు నిర్వర్తిస్తున్నప్పుడు ఎవరు బెదిరించారు? దాన్ని వారు ఎలా ఎదుర్కొన్నారు? అని నెటిజన్లు ఆసక్తి ప్రదర్శిస్తున్నారు.

## పవన్ కల్యాణ్ మీద అందుకే ఆ వ్యాఖ్యలు చేశా: ఉండవల్లిలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మీద తాను ఇటీవల చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. కోనసీమ పచ్చదనానికి తెలంగాణ నాయకుల దిష్టి తగిలిందని ఇటీవల పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంటనే క్షమాపణలు చెప్పాలని, లేదంటే ఆయన సినిమాలను తెలంగాణలో ఆడనివ్వమని మండిపడ్డారు.హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు మంత్రి కోమటిరెడ్డి ఏపీకి వెళ్లారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి ఆయన వచ్చారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ, పవన్ కల్యాణ్‌పై అప్పటి పరిస్థితుల మేరకు అలా మాట్లాడానని అన్నారు. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చానని వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి ఉండాలని, ఇదే స్నేహం కొనసాగాలని ఆకాంక్షించారు. చంద్రబాబు విజన్ 2020 అభివృద్ధికి ప్రతిరూపమే హైదరాబాద్ అని తెలిపారు. ఇప్పుడు చంద్రబాబు విజన్‌కు తగినట్టు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్‌గా అభివృద్ధి చెందుతోందని అన్నారు.

## జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం: యనమల

ఆర్థిక క్రమశిక్షణకు ఉద్దేశించిన ఎఫ్‌ఆర్‌ఎంబీ(ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్) నిబంధనలను జగన్ తన పాలనలో ఎప్పుడూ పాటించలేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో బడ్జెట్ రుణాలు 6.5 లక్షల కోట్లకు చేరాయని, ఇది జీఎస్డీపీలో 35 శాతమని తెలిపారు. ఆ రుణాలను ఎక్కడ ఖర్చు చేశారో కూడా లెక్కలు లేవన్నారు. కాగా.. జగన్ మైనార్టీల ద్రోహి అని, 2014-19 మధ్య కాలంలో మైనార్టీలకు చెందిన 11 సంక్షేమ పథకాలను జగన్ అధికారంలోకి రాగానే రద్దు చేశారని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ విమర్శించారు. జగన్ హయాంలో వేలాది ఎకరాల వక్ఫ్ భూములను కబ్జా చేశారని, 12 మైనార్టీ గురుకులాలకు ఒక్క రూపాయీ ఇవ్వలేదని ధ్వజమెత్తారు.

## ఎర్రబస్సే కాదు.. ఎయిర్ బస్సును ఆదిలాబాద్‌కు తీసుకొస్తా

నాకు ప్రజలు గొప్ప అవకాశం ఇచ్చారని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు ప్రభుత్వ కార్యక్రమాలకు విపక్ష ఎమ్మెల్యేలను అనుమతించలేదని గుర్తుచేశారు. సచివాలయంలో రాకుండా కూడా అడ్డుకున్నారు.. అన్నీ గమినంచిన ప్రజలు.. ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని దింపారు.. ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని ఎక్కడా వమ్ము చేయకుండా రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఏడాది తిరిగే లోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ఆదిలాబాద్‌లో ఇక నుంచి ఎర్రబస్సులు కాదు.. ఎయిర్ బస్సును తీసుకొస్తా అని మాటిచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంటరీ రూపొందించినట్లు చెప్పారు. పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8న, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్వరలో మళ్లీ వస్తా.. ఒక రోజంగా ఉండి.. సమీక్షలు చేసి.. సమస్యలు తెలుసుకొని అక్కడే పరిష్కరించి పోతా అని హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ అభివృద్ధిని నాదే హామీ అని ప్రకటించారు.గత ప్రభుత్వం ప్రజా ధనాన్ని లూటీ చేసింది. కాళేశ్వరం పేరుతో కడితే అది కూలేశ్వరం అయింది. అది వాళ్ల ఇంట్లో మాత్రం కాసులు కురిపించింది. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు నిర్మించి వేల కోట్లు దోచుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఏ ఉద్దేశంతో సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారో.. అందుకు భిన్నంగా రాష్ట్రంలో పదేళ్ల పాలన సాగిందని మండిపడ్డారు. సోనియా గాంధీ కలలుగన్న తెలంగాణను త్వరలోనే తీర్చి దిద్దుతామని అన్నారు.ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు.అనంతరం బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. గ్రామాన్ని అభివృద్ధి చేసే మంచి వ్యక్తులను సర్పంచ్‌లుగా ఎన్నుకోండి అని పిలుపునిచ్చారు. అభివృద్ధిని అడ్డుకునే వారిని ఎన్నుకోవద్దని సూచించారు. ప్రభుత్వ వ్యతిరేకులను ఎన్నుకున్నా ఉపయోగం ఉండదని సూచించారు. నోరు మంచిదైతే.. ఊరు మంచిదైతదని అన్నారు. సర్పంచ్ అభ్యర్థులు కూడా డబ్బులు అనవసరంగా ఎక్కువ ఖర్చు చేయొద్దని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు.ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నాది. ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్టు ఇచ్చాం.. త్వరలోనే యూనివర్సిటీ ఇస్తాం.. అది ఎక్కడ నిర్మించాలో ఇక్కడి నేతలంతా కలిసి ఓ నిర్ణయం తీసుకోవాలి.. ఇంద్రవెల్లిలో అయితే బాగుంటుందని నా అభిప్రాయం కానీ.. అదే ఫైనల్ కాదు.. స్థలం ఎక్కడో నిర్ణయించాల్సిన బాధ్యత ఉమ్మడి ఆదిలాబాద్ నేతలదే అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్ కట్టి తీరుతాం.. ప్రారంభోత్సవానికి నేను వస్తాను.. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గనులు ఉన్నాయి.. ఇక్కడ సిమెంట్ కంపెనీని మళ్లీ ప్రారంభిస్తాం.. అత్యంత వెనకబడిన ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటా అని సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడిన తర్వాత అదిలాబాద్ వేదికగా ప్రకటన చేస్తున్నానని, సంవత్సరం తిరిగేలోగా ఆదిలాబాద్‌లో విమానాశ్రయ పనులను ప్రారంభిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లాలో రూ.260 కోట్లతో అభివద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, తాను రెండేళ్లలో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోలేదని అన్నారు.విపక్ష నేతలను కలుపుకుని తాము ముందుకు పోతున్నామని ఆయన అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు చేయాలని, ఆ తర్వాత ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి విపక్ష ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. కానీ ఇప్పుడు తాము ప్రతిపక్షాలతో కలిసి ముందుకు సాగుతున్నామని అన్నారు.తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించానని, దేశంలోని ముఖ్యమంత్రులను కూడా ఆహ్వానిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సహకరించుకుని ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. తాను కాంగ్రెస్ ముఖ్యమంత్రిని కావొచ్చు.. కానీ కేంద్రం సహకారంతో ముందుకు సాగాలని, అందుకే మోదీతో మాట్లాడిన తర్వాత విమానాశ్రయంపై ప్రకటన చేస్తున్నానని రేవంత్ రెడ్డి అన్నారు.ఎర్రబస్సు కష్టమనుకున్న ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు తీసుకు వచ్చి, పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యతను తీసుకుంటామని హామీ ఇచ్చారు. అత్యంత వెనుకబడిన ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేసే బాధ్యతను తాను తీసుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు. రాబోయే రెండు నెలల్లో అభివృద్ధి ప్రణాళికతో మళ్లీ వస్తానని, అధికారులతో సమీక్ష నిర్వహించి, ఆదిలాబాద్‌ను ఆదర్శ జిల్లాగా చేస్తానని అన్నారు.కన్నతల్లితో సమానమైన సోనియా గాంధీ ఆశీర్వాదం తీసుకుని తాను ఇక్కడకు వచ్చానని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ప్రాంతంలో సున్నపు గనులు ఉన్నాయని, కాబట్టి ఇక్కడకు పరిశ్రమను తీసుకువచ్చి వ్యాపార కేంద్రంగా తయారు చేస్తామని హామీ ఇచ్చారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తామని అన్నారు. విద్య, నీటి పారుదల విషయంలో ఆదిలాబాద్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.ఇక్కడ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సిద్ధమని, కానీ ఎక్కడ నిర్మించాలో జిల్లా ప్రజాప్రతినిధులు కలిసి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు. ఆదిలాబాద్‌కు విశ్వవిద్యాలయం ఇచ్చే బాధ్యత నాదే, కానీ ఎక్కడ కావాలో మీరే నిర్ణయించుకోండని అన్నారు. తన ఆలోచన మేరకు ఇంద్రవెల్లి బాగుంటుందని, అయితే ఇది తన సూచన మాత్రమేనని, నిర్ణయం కాదని స్పష్టం చేశారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉన్నారు కాబట్టే మన వద్ద రెండేళ్లుగా వర్షాలు బాగా కురుస్తున్నాయని, పంటలు సమృద్ధిగా పండుతున్నాయని అన్నారు.

## టీచర్ల బాధ్యత మాది.. విద్యార్థుల బాధ్యత టీచర్లది

ఆదర్శ నమూనాగా మారుతుందన్నారు.ఇక్కడి స్వచ్ఛమైన ప్రేమ, అభిమానాలు ఎక్కడా దొరకవన్నారు. విద్యార్థులు మీటింగును పర్ఫెక్ట్ గా చేయడం బాగా అనిపించిందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలను తెలియజేశారు. 2024 డిసెంబరులో మొదటి మెగా పీటీఎం శ్రీకారం చుట్టామన్నారు. జూలైలో రెండు కోట్ల మందితో రెండో మీటింగ్ పెట్టి గిన్నిస్ రికార్డు సాధించామన్నారు.సమయం, నిధులు ఖర్చు పెట్టి చేసే ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తు కోసం చేసే మహత్తర కార్యక్రమాలన్నారు. ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దేశానికి చూపిస్తామని మంత్రి లోకేష్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలను ఆస్తిగా తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో జనాభా తగ్గుతోందన్నారు. భవిష్యత్తులో పిల్లలు, యువశక్తి ఎక్కువ ఉండే దేశం భారత్ కాబోతుందన్నారు. వారిని తీర్చిదిద్దితే వారి వద్ద తానే నేర్చుకునే రోజులు వస్తాయని చమత్కరించారు. మెగా పీటీఎం లక్ష్యం ఫౌండేషన్ న్యూమరసీ, లిటరసీ (ఎఫ్ఎల్ ఎన్) అని అన్నారు. అన్ని సబ్జెక్టుల్లో బలమైన పునాదులు వేసే కార్యక్రమం అన్నారు. స్కై, మౌంటెన్, స్ట్రీమ్ వర్గాలు వర్గీకరిస్తున్నామని వివరించారు. వారి బలం, బలహీనతలు తెలుసుకోవడం, వారికి ఎలా శిక్షణ ఇవ్వాలనే విషయానికి శ్రీకారం చుట్టారన్నారు. క్లిక్కర్ ద్వారా వినూత్నమైన కార్యక్రమం ఆడియో వీడియోలో బోధించి పరీక్షలు పెడుతన్నారన్నారు. క్లౌడ్ లో సమాధానం రికార్డ్ అవుతుందన్నారు. విద్యార్థి సామర్థ్యం సాంకేతికత ద్వారా అంచనా వేయడం జరుగుతుందన్నారు.నేడు 53 పాఠశాలల్లో క్లిక్కర్ విధానం ప్రారంభించడం జరిగిందన్నారు. పరీక్షల తరువాత విద్యార్థుల సామరథ్యం తెలుసుకోవడం కాదు చదివిన వెంటనే అంచనా వేసి వారిని సరిదిద్దే పరిస్థితి వచ్చిందన్నారు. మట్టిలో మాణిక్యాలైన విద్యార్థులకు సరైన మార్గదర్శనం చేస్తే ఏదైనా చేసే సామర్థ్యం ఉందన్నారు. అంధ విద్యార్థిని కరుణ అల్లూరి సీతారామ రాజు జిల్లా గిరిజన బిడ్డ విశాఖ ప్రభుత్వ రిసెడెన్షియల్ పాఠశాలలో చదువుతోంది. భారత క్రికెట్ లో తిరుగులేని విజయం సాధించి భారత ప్రతిష్ట పెంచిందన్నారు. పీటీఎంలో అందరినీ భాగస్వాములను చేశామన్నారు. సూపర్ సిక్స్ 18 నెలల్లో సూపర్ హిట్ చేశామన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థులకు ఆర్థిక సాయం ఇస్తున్నామన్నారు. పిల్లలే తల్లిదండ్రులకు ఆస్తి, శ్రీరామ రక్ష, భవిష్యత్తు అన్నారు. వారిపై శ్రద్ధ పెడితే కష్టాలు తీర్చే శక్తి వారికి వస్తుందన్నారు.మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచామన్నారు. మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పరిక్షిస్తున్నం అన్నారు. సన్నని నాణ్యమైన బియ్యం డొక్కా సీతమ్మ పథకం ద్వారా అందిస్తున్నాం అన్నారు. స్టూడెంట్ల స్టేషనరీపై పార్టీ రంగులు తొలగించామన్నారు. రాజకీయ ప్రభావం లేకుండా విద్యార్థులు చదువుకునేందుకు అన్ని చేస్తున్నాం అన్నారు. చాగంటి కోటేశ్వర రావు విలువలను అందరం అర్థం చేసుకునేలా ఆరో తరగతి విద్యార్థి చెప్పడం అభినందనీయం అన్నారు. విలువలు లేకుండా సంపద వ్యర్థమవుతుందన్నారు. విద్యార్థులు భౌతిక ఆనందానికి బానిసలై కన్నవారిని చూసుకోలేని పరిస్థితి ఉందన్నారు. విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని తాను ఆలోచించామన్నారు. అందుకే చాగంటి కోటేశ్వర రావును నియమించామన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయులకు ఒకప్పుడు 45 యాప్స్ పెట్టారన్నారు. ఇప్పుడు ఒక డ్యాష్ బోర్డుతో ఒకే యాప్ తో ఉపాధ్యాయులకు పనులను తేలిక చేశామన్నారు. ఒకటో తరగతి నుంచి జీవితంలో సెటిల్ అయ్యే వరకు అపార్ లింకుతో అనుసంధానం చేస్తున్నాం అన్నారు. విద్యార్థులను బెస్ట్ స్టూడెంట్స్ గా చేసే బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. శనివారం నో బ్యాగ్ డే తీసుకొచ్చామన్నారు. ఆడుతూపాడుతూ విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా చేశామన్నారు.కేవలం చదువే అంటే విసుగొస్తుందన్నారు. ఆడుతుపాడుతూ చదువుకోవాలన్నారు. 24 గంటలు రుద్దితే చదువు రాదని తల్లిదండ్రులకు సూచించారు. ఇష్టంతో చదివితేనే బ్రహ్మాండంగా రాణిస్తారన్నారు. చదువులో వెనకబడిన విద్యార్థుల కోసం వంద రోజుల పథకం తయారు చేశారన్నారు. షైనింగ్ స్టార్ అవార్డులు ఇస్తున్నారన్నారు. లీప్ యాప్ ద్వారా పిల్లల హిస్టరీని తల్లిదండ్రులు చూసుకోవచ్చని చెప్పారు. క్లస్టర్ అప్రోచ్ ద్వారా విద్యా బోధన జరుగుతోందన్నారు. జాతీయ స్థాయి ప్రమాణాలు అందుకోవడంలో ఏపీ ముందడుగు వేస్తోందన్నారు. అత్యాధునిక బోధన చేయడానికి పని చేస్తున్నాం అన్నారు.ఉపాధ్యాయులను ప్రపంచ దేశాలకు పంపి కొత్త విషయాలు నేర్పిస్తున్నామని పేర్కొన్నారు. 2024లో అధికారంలోకి వచ్చాక తన మొదటి సంతకం మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశామని గుర్తు చేశారు. కొందరు కోర్టుకు వెళ్లి అడ్డుకోవాలని చూసినా వాటిని ధీటుగా ఎదుర్కొని ప్రభుత్వం మెగా డీఎస్సీ పూర్తి చేసిందన్నారు. డిసెంబర్ 10 నుంచి టెట్ పరీక్షలు జరుగుతాయన్నారు. టీచర్ల బదిలీ పథకం తీసుకొచ్చామని చెప్పారు. పిల్లలకు బాగా చదువు చెబితే తేలికగా బదిలీలు చేస్తుందని హామీనిచ్చారు. ఉపాధ్యాయులను మద్యం దుకాణం వద్ద కాపాల పెట్టారని, మరుగుదొడ్లు శుభ్రం చేయించారని, జీతాలడిగితే వేధించారన్నారు. ఉపాధ్యాయులపై పెట్టిన కేసులను తాము రద్దు చేశామన్నారు. పిల్లలను ఉత్తమ విద్యార్థులు గా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లదేనని, వారి సంక్షేమ బాధ్యత తమదని ప్రకటించారు.సంక్రాంతి తరువాత స్టూడెంట్స్ కు ఇన్వెటర్స్ పార్ట్నర్ షిప్ సమ్మిట్ ఏర్పాటు చేస్తానన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గని అడగరు.. ప్రైవేటు ప్లాంట్‌కు అడుగుతారా?

ఉంటుందట, తమాషాలు చేయొద్దు... పీడీ యాక్ట్ పెట్టి లోపలేస్తాం అని ఉద్యోగులను బెదిరిస్తున్నారు. సినిమాల్లో విలన్ పాత్ర ఎలా ఉంటుందో చెప్పడానికి... చంద్రబాబు వ్యవహరిస్తున్న ఈ తీరే నిదర్శనం” - వైఎస్ జగన్‌విపక్షంలో ఉన్నప్పుడు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు.. ప్రైవేటీకరించకుండా కాపాడుకుంటాం అంటూ ప్రగల్భాలు పలికిన చంద్రబాబు ఇప్పుడు మాట మార్చుతున్నారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించకుండా కాపాడుకున్నామని, ప్రభుత్వ రంగంలోనే నడపాలని, సొంత గని (క్యాప్టివ్ మైన్) కేటాయించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపామని గుర్తుచేశారు. స్టీల్ ప్లాంట్ నష్టాలకు కారణం కార్మికులు కానే కాదని, సొంత గని లేకపోవడమేనని తేల్చి చెప్పారు. దీనికి ఆధారంగా రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్), స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఏఐఎల్) వార్షిక నివేదికలను చూపారు. “విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గని కేటాయించాలని అడగరు కాని.. మిట్టల్ సంస్థ పెట్టే ప్రైవేటు స్టీల్ ప్లాంట్‌కు సొంత ఇనుప గని కేటాయించాలని టీడీపీ కూటమి ఎంపీలతో కేంద్రాన్ని అడిగిస్తారా?” అంటూ చంద్రబాబుపై నిప్పులు చెరిగారు. గురువారం మీడియాతో మాట్లాడిన జగన్ ఇంకా ఏమన్నారంటే.. మా ప్రభుత్వ హయాంలో స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించకుండా అడ్డుకున్నాం. కానీ, ఎన్నికల ముందు చంద్రబాబు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఏం మాట్లాడారు..? ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారనేది చూడండి. (2021 ఫిబ్రవరి 16న చంద్రబాబు మాట్లాడిన మాటలు, 2025 నవంబర్ 15న మాట్లాడిన మాటల వీడియో క్లిప్పింగ్‌లను చూపించారు). ప్లాంట్‌ను కాపాడుకుంటాం. కలిసి పోరాడతాం అంటూ వీర డైలాగులు చెప్పారు. ఇప్పుడు ఇంట్లో పడుకుంటే జీతాలివ్వాలా? అంటున్నారు. ప్రైవేటు సంస్థ స్టీల్ ప్లాంట్ పెడితే లాభాల్లో ఉంటుందట, తమాషాలు చేయొద్దు పీడీ యాక్ట్ పెట్టి లోపలేస్తాం అని ఉద్యోగులను బెదిరిస్తున్నారు. నిజానికి నష్టాలకు ఉద్యోగులు కారణం కాదు. విశాఖ స్టీల్‌కు సొంత గనుల్లేకనే నష్టాలు. ఆర్ఐఎన్ఎల్, ఎస్ఏఐఎల్ 2023%-%24 వార్షిక నివేదిక ప్రకారం.. సెయిల్, విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల కోసం చేసే వ్యయం 11.2 శాతం ఉంది. కానీ, సెయిల్‌కు ఐరన్ ఓర్ ఉంది. క్యాప్టివ్ ఐరన్ ఓర్ ఉంది. దాన్నుంచి 34.34 మిలియన్ టన్నుల ఐరన్ ఓర్ తీసుకోవడమే కాకుండా, జార?ండ్ ప్రభుత్వం అనుమతితో 1.16 మిలియన్ టన్నుల ఐరన్ ఓర్‌ను మార్కెట్‌లో అమ్ముకున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు క్యాప్టివ్ ఐరన్ ఓర్ మైన్స్ లేవు. అందుకే ఐరన్ ఓర్ వ్యయం 18.6 శాతం అవుతుంటే సెయిల్‌లో ఇది 9.8 శాతమే. 10 శాతం తేడా ఉంది. ఊపిరి తీసుకోవడం భారతీయులు చేసుకున్న అదృష్టమని రష్యా అధ్యక్షుడు పుతిన్ కితాబిచ్చారు.భారతదేశంలో పర్యటన సందర్భంగా ఇక్కడి నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మోదీకి తన బాధ్యతల పట్ల ఉన్న అంకిత భావాన్ని ప్రశంసించారు. భారత్ తో తమకు ఎంతో నమ్మకమైన, ఫ్రెండ్లీ రిలేషన్స్ ఉన్నాయన్నారు. మోదీ చాలా నమ్మకమైన వ్యక్తి అని, ఎంతో నిజాయితీగా ఉంటారని ప్రశంసించారు.ప్రధాని నరేంద్రమోదీని కలవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

## జగన్ మరోసారి అబద్ధాలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు

వైసీపీ పాలనలో రైతులను నిలువునా ముంచి, దళారుల వ్యవస్థను ప్రోత్సహించిన చరిత్ర జగన్‌దని, ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు .కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రైతులకు భరోసా కల్పించారని మనోహర్ తెలిపారు. కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే రూ.3,350 కోట్లను రైతుల ఖాతాల్లోకి జమ చేశామని గర్వంగా చెబుతున్నామన్నారు. తుపాన్ల వంటి విపత్కర పరిస్థితుల్లో రైతులకు అండగా నిలిచేందుకు 50 వేల టార్పాలిన్లను ఉచితంగా అందిస్తున్నామని, ప్రతి రైతు సహాయక కేంద్రంలో 30 టార్పాలిన్లు అందుబాటులో ఉంచామని వివరించారు.ధాన్యం కొనుగోళ్లలోనూ తమ ప్రభుత్వ పనితీరు స్పష్టంగా కనిపిస్తోందని నాదెండ్ల అన్నారు. వైసీపీ ప్రభుత్వం 2023-24లో 5.22 లక్షల టన్నులు కొనుగోలు చేస్తే, తాము ఈ ఏడాది ఇప్పటికే 14 లక్షల టన్నుల ధాన్యం సేకరించామని తెలిపారు. తాము నేరుగా 6.97 లక్షల మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేశామని, వైసీపీ హయాంలో దళారులకే పెద్దపీట వేశారని ఆరోపించారు.‘దీపం-2’ పథకం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదని మనోహర్ అన్నారు. తాము ఇచ్చిన హామీ మేరకు అర్హులైన 2.85 కోట్ల మంది లబ్ధిదారులకు మూడు విడతల్లో ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామని, ఇందుకోసం రూ.2,406 కోట్లు ఖర్చు చేశామని లెక్కలతో సహా వివరించారు. తుపాన్ల సమయంలో ప్యాలెస్‌కే పరిమితమైన జగన్‌కు, క్షేత్రస్థాయిలో పర్యటించిన పవన్ కల్యాణ్‌కు ఉన్న తేడాను ప్రజలు గమనించాలని కోరారు. వైసీపీ పాలనలో రైతులు పడిన ఇబ్బందులను ప్రజలు మర్చిపోలేదని, వాస్తవాలను గ్రహించి నిర్ణయం తీసుకోవాలని మనోహర్ విజ్ఞప్తి చేశారు.ఫలితమంటూ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో.. కేంద్ర ప్రభుత్వమే టార్గెట్‌గా ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. విమానాల ఆలస్యం, కాన్సిలేషన్ వల్ల బాధపడేది సామాన్యులేనంటూ రాహుల్ ట్వీట్ చేశారు. ప్రభుత్వం చర్యలు కారణంగా సామాన్యులు ఇబ్బందిపడుతున్నారన్నారు. ఈ సమస్య పునరావృతం కాకుండా చూడాలి. న్యాయమైన పోటీ ఉండాలన్న రాహల్... మ్యాచ్ ఫిక్సింగ్, గుత్తాధిపత్యం ఉండకూడదని వ్యాఖ్యానించారు. ఈ మేరకు కిందటి ఏడాది ఆయన చేసిన ఓ ట్వీట్‌ను ప్రముఖంగా ప్రస్తావించారు.దేశవ్యాప్తంగా ఇండిగో కష్టాలు కొనసాగుతున్నాయి. ఎయిర్ లైన్స్ సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఢిల్లీలోనే 220పైగా ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. ముంబై, బెంగళూరు, హైదరాబాద్ ప్రధాన విమానాశ్రయాల్లో ఒకే రోజు 70కి పైగా విమానాలు రద్దు అయ్యాయి.ప్రభుత్వ గుత్తాధిపత్య విధానాలే ఇండిగో వైఫల్యానికి కారణమని రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఇందుకు నిస్సహాయ ప్రజలు మూల్యం చెల్లించుకుంటున్నారని అన్నారు. భారత్‌లోని ప్రతి రంగంలో న్యాయమైన పోటీ అవసరమని ఎక్స్ వేదికగా కామెంట్ చేశారు.ఇండిగో విమానాల రద్దు ఉదంతానికి ప్రభుత్వం అనుసరిస్తున్న గుత్తాధిపత్య విధానాలే కారణమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ప్రభుత్వ విధానాలకు పౌరులు మూల్యం చెల్లించుకుంటున్నారని ఎక్స్ వేదికగా విమర్శలు ఎక్కుపెట్టారు భారత్‌లోని ప్రతి రంగంలో న్యాయమైన పోటీ ఉండాలని అభిలషించారు.

## ఇండిగో వైఫల్యానికి ఈ ప్రభుత్వ గుత్తాధిపత్యమే ప్రధాన కారణం.

గత మూడు రోజులుగా వందలాది విమానాలను సంస్థ రద్దు చేసింది నేడు కూడా దాదాపు 400కిపైగా విమానాలు రద్దయ్యాయి. ఇండిగోలో నెలకొన్న ఈ సంక్షోభంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తాజాగా స్పందించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.ఈ పరిస్థితికి ప్రభుత్వ గుత్తాధిపత్యమే ప్రధాన కారణమని ఆరోపించారు. ఎప్పటిలాగే జాప్యాలు, రద్దులు, నిస్సహాయతకు మూల్యం చెల్లించేది సాధారణ పౌరులే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ‘ఇండిగో విమానాల రద్దు, అంతరాయాల కారణంగా దేశంలో విమానయాన రంగంలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఇండిగో వైఫల్యానికి ఈ ప్రభుత్వ గుత్తాధిపత్యమే ప్రధాన కారణం. ఎప్పటిలాగే జాప్యాలు, రద్దులు, నిస్సహాయతకు మూల్యం చెల్లించేది సాధారణ పౌరులే. ఇలాంటివి మరోసారి జరగకుండా ఉండేందుకు విమానయాన రంగంతో సహా అన్నింటిలోనూ న్యాయమైన పోటీ ఉండాలి. మ్యాచ్‌ఫిక్సింగ్, గుత్తాధిపత్యాలు కాదు’ అంటూ తన పోస్టులో రాసుకొచ్చారు. మరోవైపు ఈ పరిస్థితిపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చ చేపట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.ఇండిగో విమానాల రద్దు, ఆలస్యాలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలకు దిగారు. ఈ సంక్షోభానికి ‘గుత్తాధిపత్య మోడల్’ ఫలితమంటూ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో.. కేంద్ర ప్రభుత్వమే టార్గెట్‌గా ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు.విమానాల ఆలస్యం, కాన్సిలేషన్ వల్ల బాధపడేది సామాన్యులేనంటూ రాహుల్ ట్వీట్ చేశారు. ప్రభుత్వం చర్యలు కారణంగా సామాన్యులు ఇబ్బందిపడుతున్నారన్నారు. ఈ సమస్య పునరావృతం కాకుండా చూడాలి. న్యాయమైన పోటీ ఉండాలన్న రాహల్... మ్యాచ్ ఫిక్సింగ్, గుత్తాధిపత్యం ఉండకూడదని వ్యాఖ్యానించారు. ఈ మేరకు కిందటి ఏడాది ఆయన చేసిన ఓ ట్వీట్‌ను ప్రముఖంగా ప్రస్తావించారు.దేశవ్యాప్తంగా ఇండిగో కష్టాలు కొనసాగుతున్నాయి. ఎయిర్ లైన్స్ సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఢిల్లీలోనే 220పైగా ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. ముంబై, బెంగళూరు, హైదరాబాద్ ప్రధాన విమానాశ్రయాల్లో ఒకే రోజు 70కి పైగా విమానాలు రద్దు అయ్యాయి.ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఈ భేటీలో మోదీ-పుతిన్ మధ్య కీలక చర్చలు జరిగాయి. ఇరుదేశాల సంబంధాలు, అంతర్జాతీయ అంశాలపై చర్చ జరిగింది.పుతిన్‌కు ప్రధాని మోదీ శాంతి సందేశం ఇచ్చారు. ఇది శాంతియుగం.. భారత్ శాంతిపక్షమేనన్నారు. భారత్-రష్యా మధ్య 25 ఒప్పందాలు జరగనున్నాయని మోదీ అన్నారు. భారత్‌కు రష్యా నిజమైన స్నేహితుడన్న ప్రధాని మోదీ.. పుతిన్ విజన్‌ను అభినందించారు.వరుస భేటీతో పుతిన్ షెడ్యూల్ ఇవాళ (శుక్రవారం) బిజీబిజీగా సాగుతోంది. పుతిన్‌కు ఉదయం రాష్ట్రపతి భవన్ వద్ద భారత త్రివిధ దళాలు లాంఛనంగా స్వాగతం పలికాయి.

అఖండ భూమి

శనివారం 06-12-2025

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు




**క్రిష్ణగిరి డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్నదని పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ పాలకొండ నబి సాహెబ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం పండుగ వాతావరణాన్ని తలపించింది. క్రిష్ణగిరి మోడల్ స్కూల్లో నిర్వహించన సమావేశంలో టిడిపి నాయకులు నబి సాహెబ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ నిర్వహించి ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొందారన్నారు. అదేవిధంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో అనేక మార్పులు తీసుకువచ్చారని మధ్యాహ్నం భోజనంలో మెనూ మార్చారని ప్రతి పాఠశాలలో సన్న బియ్యంతో అన్నం వండి విద్యార్థులకు వడ్డిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భావితరాల విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో నూతన విధానాలను అమలు చేసి ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగేలా చర్యలు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కార్యదర్శి గురుస్వామి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

విద్య వల్ల గుర్తింపు, మంచి భవిష్యత్

కష్టపడి చదివి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్










**కర్నూలు, డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తోందనిజాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ వెల్దుర్తి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల మధ్య మంచి బంధం ఏర్పరిచేందుకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ప్రతి విద్యార్థిపై ప్రభుత్వం రూ. 6 నుండి 8 వేల వరకు ఖర్చు చేస్తోందన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో నే చదివి ఐఎఎస్ స్థాయికి ఎదిగానని, విద్యార్థులు తన లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు..విద్య వల్ల గుర్తింపు, మంచి భవిష్యత్ లభిస్తుందన్నారు.. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్యం చేరేదాక కష్టపడి చదివితే, సాధ్యం కానిది ఏదీ లేదని జేసీ విద్యార్థినులను ప్రోత్సహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు బాగాచదువుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. బాల్య వివాహాలు చేయకూడదని, ఆడపిల్లల్ని బాగా చదివించాలని జేసీ సూచించారు. తొలుత జేసీ పాఠశాల లో నీటి వసతి, టాయిలెట్ లు, వంట గది ని పరిశీలించారు. తరగతి గదులకు వెళ్ళి విద్యార్థులతో సంభాషించారు.. ప్రోగ్రెస్ కార్డు లను పరిశీలించారు. తల్లిదండ్రులతో ముచ్చటించారు. సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్ర శేఖర్ వర్మ, ఎంపిడిఓ, హెడ్ మాస్టర్, విద్యా కమిటీ చైర్మన్ రాజేష్, మండల నాయకులు జ్ఞానేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

వైద్య అధికారి డాక్టర్ గంగాధర్






**గుంతకల్ డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 21వ తేదీ జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని గుంతకల్ పట్టణంలో విజయవంతం చేద్దామని పి పి యూనిట్ వైద్య అధికారి డాక్టర్ గంగాధర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోనే ఏరియా ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి లు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత, డాక్టర్ సంజీవ్, డాక్టర్ రఘునందన్ లు మాట్లాడుతూ ఆశలు ,ఏఎన్ఎం లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఫార్మసిస్ట్ లు, సూపర్వైజర్ లు సంయుక్తంగా కలిసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు. పోలియో ని సాధారణంగా పిలవబడే పోలియో మైలిటీస్ అనే వ్యాధి వైరస్ ద్వారా కలిగే నాడీ మండలాన్ని దెబ్బతీసే ఒక వ్యాధి అన్నారు. ముఖ్యంగా మెదడువాపు మరియు పక్షవాతం కలిగించే లక్షణాలు ఈ వ్యాధికి ఉంటాయన్నారు. అందులో వెన్నుపాము లేదా మెదడు కాండంలోని నరాలను దెబ్బ తీస్తుందన్నారు. తీవ్రమైన సందర్భాలలో ఇది శాశ్వత పక్షవాతానికి దారి తీవచ్చన్నారు. ...



## "బడివైపు ఒక అడుగు పిల్లల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకం"...



**నందికొట్కూర్ డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** పాములపాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ (పీటీఎం)%-%3.0 కార్యక్రమం ఆత్మీయంగా జరిగింది. ఈ సమావేశానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ పలు సంస్కరణలు అమలు చేస్తోందన్నారు. ... ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

దేశ అభివృద్ధిలో విద్యార్థి,యువతను భాగస్వామ్యం చేద్దాం

యువతను నిర్వీర్యం చేస్తూ, నేర సంస్కృతిని ప్రేరేపిస్తున్న

గంజాయి,మత్తు పదార్థాలను ప్రభుత్వం పూర్తిగా నిషేధించాలి.





**వెల్దుర్తి డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్) :** గంజాయి మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం వెల్దుర్తి లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని ఉపన్యాసాలు ఇచ్చి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ప్రత్యేక దళాలను ఏర్పాటు చేస్తున్నాం గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత మాది అంటూ ప్రగల్భాలు పలికిన ప్రభుత్వ పెద్దలు, అధికార పార్టీ నాయకులు నేడు రాష్ట్రంలో వరుస ఘటనలు జరుగుతున్నా ఏమైపోయారనే ప్రశ్న అందరిలోనూ తలెత్తుతుంది అన్నారు. ... ఈ సమావేశంలో వెల్దుర్తి ఏఐవైఎఫ్ నాయకులు రాముడు, బ్రహ్మం, సుదీప్ రాముడు, సురేష్, అనిల్, కృష్ణ, కె. రమణ తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణగిరి తహసిల్దార్ మండల ఆర్ ఐ వి ఆర్ ఓ పై

విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయండి

కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమల్ ని

కలిసి వినతి పత్రం సమర్పించిన

ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ



**పత్తికొండ డిసెంబర్ 05 ( అఖండ భూమి న్యూస్):** పత్తికొండ ఆర్టీఓ భరత్ నాయక్ రాజకీయ నాయకుల పైల సమస్యలు పరిష్కారం మీద ఉన్న శ్రద్ధ సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం మీద దృష్టి పెట్టండి ... సర్వేనెంబర్ 759/%ఖ%1 700/1 విస్తీర్ణం 43 ఎకరాలు 23 సెంట్లు భూమి ... ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు గిడ్డయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు

## విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రుల మధ్య

సుహృద్ సమన్వయానికి మెగా పీటీఎం%-3.0

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి

సాధనకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి







**కర్నూలు డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్) :** విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రుల మధ్య సుహృద్ సమన్వయం కోసం మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ %-%3.0 ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు... శుక్రవారం కల్లూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ... ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి శామ్యూల్ పాల్,స్టేట్ ఎడ్యుకేషన్ %ఐ% ఇన్స్పెక్టర్ డైరెక్టర్ నాగమణి, మండల విద్యాశాఖాధికారి వసఐ, తహశీల్దార్ ఆంజనేయులు, పాఠశాల చైర్మన్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందిస్తున్న సేవలలో సంతృప్తి స్థాయి పెరగాలి

**ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కేసులకు సంబంధించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**




**కర్నూలు, డిసెంబర్ : 05 (అఖండ భూమి న్యూస్) :** ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలకు సంబంధించి ఐవిఆర్ఎస్ ద్వారా తీసుకుంటున్న ఫీడ్ బ్యాక్ లో సంతృప్తి స్థాయి శాతం తప్పనిసరిగా పెరగాలని, అలాగే ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు సంబంధించి పరిష్కారం చేసే సమయంలో ప్రతి అర్జీదారునితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి హౌసింగ్, రెవెన్యూ సేవలు, %×ఎ=ూ%, దేవాదాయ%-%వక్ఫ్ ఆస్తులు తదితర అంశాలపై ఆర్డీవోలు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, %=ూఋ% లు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజల అర్జీల పరిష్కారానికి సంబంధించి రికార్డు కచ్చితంగా నిర్వహించాలన్నారు..%×ఎ=ూ% కాల్స్ ద్వారా ఫీడ్‌బ్యాక్ పరిశీలించినప్పుడు సంతృప్తి స్థాయి తక్కువగా ఉన్నట్టు గుర్తించామని, సంతృప్తి స్థాయి పెరిగే విధంగా రెవెన్యూ అధికారులు పని చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మ్యూటేషన్ నోటీసులు రైతులకు ఇవ్వకపోవడం, డబ్బు అడిగారనే విషయంపై వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లపై వచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి దర్యాప్తు చేసి, వాస్తవమైతే కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. ఆదోని, ఆలూరు, ఆస్పరి, సి.బెలగల్ మండలాల్లో రెవెన్యూ సేవలకు సంబంధించి నెగెటివ్ ఫీడ్‌బ్యాక్ అధికంగా ఉందని, ఈ మండలాల్లో అధికారులు పనితీరు మార్చుకుని, ప్రజలకు మంచి సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. సరిహద్దు మండలాలు హొళగుంద, కౌతాళం, కోసిగి ప్రాంతాల్లో అధికారులు కార్యాలయానికి సమయానికి హాజరు కావడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ప్రతి అధికారి ఉదయం 10 గంటల లోపు ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ తప్పనిసరిగా నమోదు చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ పి టి స్ పోర్టల్‌లో డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, రెవెన్యూ సేవలను పూర్తిగా పారదర్శకంగా అందించాలని సూచించారు. క్రమశిక్షణ, పారదర్శకత, ప్రజా సేవ ప్రధాన లక్ష్యాలుగా తీసుకుని ప్రతి శాఖ సమర్థతను పెంచి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధకచట్టం కేసులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని పరిహారం కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ%ౌ% పరిహారం కేసుల నివేదికలు ఆలస్యంతో పెండింగ్‌లో ఉండకూడదని, ప్రతి కేసును అత్యవసరంగా పరిగణించి, నిర్ణీత గడువులోపు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. కల్లూరు మండల పరిధిలో మొత్తం 9 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి సంబంధించిన విచారణ నివేదికలను వారం రోజుల్లోపు పూర్తిచేసి సమర్పించాలని తహసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. గోనెగండ్ల మండలంలో మొత్తం 3 కేసులు ఉండగా, అందులో 2 కేసుల నివేదికలు ఇప్పటికే అందినట్లు వెల్లడించారు. మిగిలిన ఒక కేసు నివేదికను తక్షణం పంపించాలని తహసీల్దార్ ను ఆదేశించారు.. డాటెడ్ ల్యాండ్స్ వివరాలపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. మ్యుటేషన్ అర్జీలు గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. 22 ఎ కు సంబంధించి నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డి ఆర్వో వెంకట నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి




**చేతిపంపులు, రక్షిత నీటి పథకాలు, పైప్లైన్ల లీకేజీలు తదితర నీటి సరఫరా వనరులకు డిసెంబర్ 20 వ తేదీ లోపు అవసరమైన మరమ్మతులను చేయాలి**

**సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లు,మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్) :** వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదని, అందుకనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఇరిగేషన్, హంద్రీనీవా ఎస్ ఈ లు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో తాగునీటి అంశంపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఏమైనా మరమ్మతులు ఉంటే, ఇప్పుడే పూర్తి చేస్తే వేసవిలో నీటి సమస్య ఉండదని, ఆ మేరకు అధికారులందరూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేతి పంపులు, పైప్ లైన్ ల మరమ్మతులు, బోర్ల డీపెనింగ్, పవర్ సప్లై, తదితర నీటి పథకాల మరమ్మత్తులు ఏమైనా ఉంటే డిసెంబర్ 20 తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిగా నింపాలని కలెక్టర్ ఇరిగేషన్ ఎస్ ఈ ని ఆదేశించారు. గ్రామపంచాయతీలో నీటి పథకాలకు సంబంధించి చిన్న చిన్న మరమ్మతులు ఉంటే పంచాయతీ నిధుల నుండి చేయించాలని డిపిఓ ను ఆదేశించారు.. ఎక్కువ నిధులు అవసరమైన వాటికి, ఎస్టిమేట్స్ తో తనకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు. అలాగే కర్నూలు కార్పొరేషన్,ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపాలిటీల్లో కూడా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో నీరు నింపడం, పైప్లైన్ లీకేజీలు, బోర్లు, ఇతర మరమ్మతుల పనులను చేయించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాలు, ఇతర నీటి సరఫరా కు సంబంధించిన మరమ్మతు లను డిపివో తో సమన్వయం చేసుకుని, ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ముందుగానే జాగ్రత్త పడాలని గ్రామీణ నీటి సరఫరా ఎస్ ఈ ని ఆదేశించారు. గ్రామాల్లో నీటి పథకాల నిర్వహణను సక్రమంగా చేయాలని, ఒక ప్రాంతానికి ఎక్కువ, ఒక ప్రాంతానికి తక్కువ నీరు ఇవ్వకుండా, ఎంత నీరు అవసరమో, అంతే వదిలేలా క్రింది స్థాయి సిబ్బంది కి ఆదేశాలు జారీచేయాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ని ఆదేశించారు. అలాగే సుంకేసుల రిజర్వాయర్ మరమ్మత్తులు, దూదే కొండ వద్ద హంద్రీ నీవా ప్రధాన కాలువ గట్టు మట్టి కోత గురించి కలెక్టర్ ఇరిగేషన్ ఎస్ ఈ, హంద్రీ నీవా ఎస్ ఈ లతో ఆరా తీశారు.. మరమ్మతుల పనులు త్వరితగతిన పూర్తి కావాలని, ఎక్కడైనా కొంత మొత్తంతో పూర్తి చేయగలమని అనుకుంటే, తగిన ప్రతిపాదనలు తనకు పంపాలని కలెక్టర్ ఎస్ ఈ లకు సూచించారు. సమస్య ఏర్పడినపుడు ఇలా చేసి ఉంటే బాగుండు అనే పరిస్థితి రాకూడదని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.. టెలి కాన్ఫరెన్స్ లో ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి, హంద్రీనీవా ఎస్ ఈ పాండురంగయ్య, డిపిఓ భాస్కర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ మనోహర్, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రగతికి శ్రమిస్తున్న అభినవ కృష్ణార్జునులు చంద్రబాబు.. పవన్ కళ్యాణ్ : ప్రత్తిపాటి

**గత పాలకుల విషరాజకీయాలు.. విధ్వంసంతో భ్రష్టుపట్టిన రాష్ట్ర విద్యావ్యవస్థను లోకేశ్ అతి తక్కువ సమయంలో చక్కదిద్ది.. పేద విద్యార్థులకు నాణ్యతతో కూడిన బోధనను అందిస్తున్నారు.**

**మెగాపీటీఎం గిన్నిస్ రికార్డుల్లో చోటు సంపాదించడం మంత్రి లోకేశ్ పనితీరుకు నిదర్శనం.**

**నియోజకవర్గ మరియు పాఠశాలల సమస్యల పరిష్కారంపై ఉపముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపాలి.**

**రాజకీయాల్లోకి రాకముందు పవన్ కల్యాణ్ అభిమానిగా సుస్వాగతం సినిమా చూసి, ఆయనతో సినిమాచేయాలని వెళ్లి కలిస్తే వెంటనే ఓకే అన్నారు.**

**పవన్ కల్యాణ్ రాకతో చిలకలూరిపేట ప్రజల చిరకాల స్వప్నం సాకారమైంది.**

**పాఠశాలకు లైబ్రరీ, కంప్యూటర్లు అందిస్తానన్న ఉపముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ప్రత్తిపాటి.**

**పవన్ కల్యాణ్ సూచనతో ప్రభుత్వ సహకారంతో పాఠశాలకు ఆటస్థలం కేటాయింపుపై ప్రత్యేక దృష్టి పెట్టి, విద్యార్థుల కోరిక నెరవేరుస్తానన్న ప్రత్తిపాటి.**

**మెగా పీటీఎంలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి.**

**ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులు.. విద్యార్థులు, ఉన్నతాధికారులతో కలిసి పాఠశాలలోనే భోజనం చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట డిసెంబర్ 05 ( అఖండ భూమి న్యూస్):** కోట్లాది అభిమానుల గుండె గుడిలో కొలువైన కథానాయకుడు, క్రమశిక్షణ, రుజువర్తన, అంకితభావం కలగలసిన ఆత్మీయుడు, రాజకీయ నాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని,ఆత్మగౌరవం.. ఆత్మవిశ్వాసం...ఆత్మీయత..అభిమానాల కలబోత ..అహంకారం ఏమాత్రం లేని వ్యక్తిత్వం ఆయన సొంతమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఇప్పుడు విద్యాభ్యాసం పూర్తిచేసుకునే ప్రతి విద్యార్థికి భవిష్యత్ లో వారికోసం ఉద్యోగాలు ఎదురుచూసేలా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిరంతరం శ్రమిస్తున్నారని, వారికి మోదీ సహాయసహకారాలు ఉండటం రాష్ట్రప్రజల అదృష్టమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. శుక్రవారం చిలకలూరిపేట పట్టణంలోని శ్రీ శారదా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పీటీఎం 3.0(ఉపాధ్యాయులు..తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం) లో ప్రత్తిపాటి మాట్లాడారు. మెగాపీటీఎం 1.0 డిసెంబర్ 7, 2024న జరిగిందని, 2.0 జూలై 05, 2025న నిర్వహించుకున్నామని, ఇప్పుడు జరుపుకుంటున్న 3.0 విద్యావ్యవస్థలో సరికొత్త మార్పులు తీసుకురానుందని ప్రత్తిపాటిచెప్పారు. ఈ పీటీఎం కార్యక్రమం గిన్నిస్ రికార్డుల్లో చోటు దక్కించుకోవడం విద్యాశాఖ మంత్రి లోకేశ్ పనితీరుకు నిదర్శనమన్నారు. పవన్ కల్యాణ్ రాకకోసం చిలకలూరిపేట ప్రజానీకం ఎప్పటినుంచో ఆసక్తిగా ఎదురు చూస్తోందని, ఆయన రాకతో ప్రజల కలలు నెరవేరాయన్నారు. బాపూజీ కలలుగన్న గ్రామస్వరాజ్య సాధనలో భాగంగా రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి పవన్ కల్యాణ్ విశేష కృషి చేస్తున్నారని, పల్లెపండుగ కార్యక్రమంతో ప్రభుత్వ సేవలు, పథకాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన మహానాయకుడు పవన్ కల్యాణ్ అని ప్రత్తిపాటి చెప్పారు. స్వర్ణాంధ్ర సాధనకోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కల్యాణ్ కుడిభుజంలా అండగా నిలుస్తున్నారని, వారిద్దరూ రాష్ట్ర ప్రగతికి శ్రమిస్తున్న అభినవ కృష్ణార్జునులని ప్రత్తిపాటి కొనియాడారు.

### లోకేశ్ విద్యారంగ ప్రగతిలో భాగస్వాముల్ని చేశారు

విద్యావ్యవస్థలో గొప్ప సంస్కరణలు ప్రవేశపెట్టడం ద్వారా మంత్రి లోకేశ్.. గత పాలకుల నిర్లక్ష్యం..విధ్వంసానికి గురై భ్రష్టుపట్టిపోయిన రాష్ట్ర విద్యారంగాన్ని చక్కదిద్ది పూర్వవైభవం తీసుకొచ్చా రని ప్రత్తిపాటి చెప్పారు. నేటి విద్యార్థులు రేపు ఉన్నత స్థానాల్లో నిలిచేలా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేట్ పాఠశాలలు తీసిపోని విధంగా విద్యాభ్యాసం అందేలా చేశారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో విద్యావ్యవస్థపై గొప్ప నమ్మకం కలిగించి, విద్యారంగ ప్రగతిలో వారిని భాగస్వామ్యుల్ని చేశారన్నారు. తల్లిదండ్రుల కలలు నిజం చేసేలా .. తమ బిడ్డల భవిష్యత్ పై వారు ఆందోళన చెందకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. మంత్రి లోకేశ్ లకే దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో విద్యారంగంతో పాటు.. రాష్ట్రంలోని అన్ని రంగాలు దేశం గర్వించే స్థాయిలో వృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్ ల నాయకత్వం ఏపీకి ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు తమ విద్యాభ్యాసం పూర్తిచేసుకునే నాటికి వారికోసం ఉద్యోగాలే ఎదురు చూసే పరిస్థితి కూటమిప్రభుత్వం వల్లే ఉంటుందన్నారు.

### ఐఏఎస్ కృష్ణ తేజ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్నారు..

పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఎం.కృష్ణతేజ ఈ ప్రాంతవాసేనని, ఆయన సాధారణ పాఠశాలలో చదివి ఐఏఎస్ అవ్వడం నిజంగా చిలకలూరిపేట ప్రజలకు గర్వకారణమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. కృష్ణతేజ పూర్వీకులు వందలకోట్ల ఆస్తుల్ని ప్రజలకోసం ఉదారంగా త్యాగం చేశారని, అలాంటి గొప్ప కుటుంబం నుంచి వచ్చిన అధికారి.. నియోజకవర్గ అభివృద్ధికి తగిన సహాయసహకారాలు అందిస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. ఈ నియోజకవర్గం నుంచి భాస్కరుడు, ముద్దనపల్లి సాంబశివరావు, కృష్ణతేజ లు ఐఏఎస్ లు సాధించడం.. మాకెంతో గర్వకారణమన్నారు.







### ఆయనతో సినిమా చేయాలని నిర్ణయించుకున్నా..

రాజకీయాల్లోకి రాకముందు పవన్ కల్యాణ్ అభిమానిగా 1998లో సుస్వాగతం సినిమా ప్రివ్యూ షో చూసిన తాను.. ఆ ఉత్సాహంతో నిర్మాతగా పవన్ తో సినిమా తీయాలని భావించి వెళ్లి ఆయన్ని కలిసినట్టు ప్రత్తిపాటి చెప్పారు. దర్శకుడు భీమినేని శ్రీనివాసరావు, తాను వెళ్లి పవన్ కలిసి మా ఆలోచన చెప్పిన వెంటనే ఆయన ఓకే అన్నారని..ఈ విషయం ఇప్పటివరకు చిలకలూరిపేట వాసులకు కూడా తెలియదని ప్రత్తిపాటి తెలిపారు.

### పవన్ గొప్ప మనసుకు ప్రత్యేక ధన్యవాదాలు...

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ చిన్నారుల భవిష్యత్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని. పిల్లల్లోని బెరుకు, ఆందోళన తొలగిపోయి.. వారు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ప్రేమగా, స్నేహంతో మెలగాలన్న ఆలోచనతోనే మంత్రి లోకేశ్ పీటీఎం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి చెప్పారు. గత ప్రభుత్వంలో ఏనాడైనా ఇలాంటి కార్యక్రమం జరిగిందా అని ప్రత్తిపాటి విద్యార్థుల్ని.. తల్లిదండ్రుల్ని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఇలాంటి ఆలోచన గతపాలకులు చేయలేదని, వారికి అసలు అలాంటి పరిణితే లేదన్నారు. తమ పిల్లల భవిష్యత్ ఎలా ఉండనుందో తల్లిదండ్రులు పాఠశాల విద్యాభ్యాసంలోనే వారిపై దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన వాటిని పవన్ కల్యాణ్ కు తెలియచేశానన్న ప్రత్తిపాటి.. పిల్లలకోసం మంచి గ్రంథాలయం.. 25 కంప్యూటర్లు అందచేస్తానన్న ఆయన గొప్ప మనసుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు చెప్పారు. ఉపముఖ్యమంత్రి సూచించిన విధంగా ప్రభుత్వ సహకారంతో పాఠశాలకు అవసరమైన ఆటస్థలం కేటాయింపునకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు. సభా కార్యక్రమం ముగిసిన తర్వాత ప్రత్తిపాటి.. విద్యార్థులు. ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులు.. ఉన్నతాధికారులతో కలిసి పాఠశాలలోనే భోజనం చేశారు.

# కృష్ణ దేవి పేట ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి 20, వేలు విరాళం

**జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన దొరబాబు**





**గొలుగొండ అనకాపల్లి జిల్లా డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడే ఉన్నత శిఖరాలను అవరోధిస్తారని జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన్న దొరబాబు విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం గొలుగొండ మండలం కృష్ణ దేవి పేట ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అప్పన దొరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ విద్యార్థుల దశ దిశ మార్చేది విద్య ఒక్కతే నన్న విషయం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పిల్లలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం పాఠశాలల్లో విద్య నాణ్య ప్రమాణాలు తల్లిదండ్రులు తెలుసుకోవాలనే ఇలాంటి సమావేశాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిందని తెలియజేశారు. పాఠశాలలో మంచినీటి సమస్య పరిష్కారానికి తన వంతుగా 20వేల రూపాయలను విరాళంగా అందిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం గ్రామంలో స్మశాన వాటికను సందర్శించారు. స్మశాన వాటికలో సిసి రోడ్లు నిర్మాణానికి మంత్రులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుంపలపూడి సహదేవుడు, సిపిఐ నాయకులు మేకా, సత్యనారాయణ, సిపిఎం నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, మువ్వల బుజ్జి, గుడివాడ శివాజీ, ఎర్ని చిన్ని, మాజీ ఎంపిటిసి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్, టీచర్స్ పీటిఎం 3.0 ఆత్మీయ సమావేశం - ఎమ్మెల్యే ఆనందరావు





కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యాశాఖ నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం పండుగలా జరిగిందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. పట్టణంలోని మహాత్మా గాంధీ మునిసిపల్ హైస్కూల్ లో జరిగిన మెగా పీటీఎం 3.0 కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతున్నారని, విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ విద్యా వ్యవస్థలోనే వినూత్న రీతిలో మార్పులు తీసుకొచ్చారని అన్నారు. ఈ మార్పుల వల్ల విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తుందన్నారు. తాను కూడా ఇదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థినని గుర్తు చేశారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఢిల్లీ స్థాయి వరకూ వెళ్లారంటే అది ఈ హైస్కూల్ ఉపాధ్యాయుల పని తీరుకి నిదర్శనం అన్నారు. హైస్కూల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఇందుకోసం కోరిన విధంగా సైకిల్ షెడ్డు మరియు అభివృద్ధి పనులకు చర్యలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మునిసిపల్ చైర్మన్ రెడ్డి సత్యనాగేంద్ర మణి, అమలాపురం టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, జనసేన నాయకులు కల్వకోలను తాతాజీ, ఏడిద శ్రీను, పిండి రాజా, కౌన్సిలర్ పిండి అమరావతి, దున్నాల దుర్గా, దిన్న బాబు, పుల్లయ్య నాయుడు, బొర్రా ఈశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు గాణ సత్యనారాయణ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లితండ్రుల భాగ్యస్వామ్యం కీలకం

**నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా వెంకట కృష్ణారావు**



**నాతవరం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకమని నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు అన్నారు. నాతవరం మండలం మర్రిపాలెం కస్తూరిబాయి బాలికల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్%-%టీచర్స్ ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థుల చదువు, ప్రవర్తన, హాజరు, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాల్లో తల్లిదండ్రులు పాఠశాలతో సమన్వయం కొనసాగించాలని సూచించారు. బాలికల విద్యకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి, అందుబాటులో ఉన్న అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేసినప్పుడు ప్రతి విద్యార్థి మెరుగైన ఫలితాలను సాధించగలడని చెప్పారు. ఈ పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయం చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ భవాని, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆస్తులు, అంతస్తుల కంటే చదువు చాలా ముఖ్యం : గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు





**డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం జడ్పీ హైస్కూల్‌లో ఘనంగా 'మెగా పిటిఎం 3.0' (తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం). కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ అసెంబ్లీ గౌరవ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు రోజుకు కనీసం 10 నిమిషాలు కేటాయించాలని గౌరవ స్పీకర్ గారి పిలుపు. ఆస్తుల కంటే చదువే గొప్ప సంపద అని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలని స్పీకర్ గారి సూచన. పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ స్టాల్స్ ను ఆసక్తిగా వీక్షించిన గౌరవ స్పీకర్ గారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, వారి ప్రతిభను చూసి ప్రత్యేకంగా మెచ్చుకున్న అయ్యన్నపాత్రుడు గారు. కార్యక్రమంలో పాల్గొన్న జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, కౌన్సిలర్ ధనవి రెడ్డి మధు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు.

# బాల్యవివాహాలకు నో విద్యకే ఓటు: కౌన్సిలర్ చాంద్ బాషా




**నందికొట్కూరు డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా, నందికొట్కూరు: నందికొట్కూరు పట్టణంలోని 24వ వార్డులో ఉన్న ఎంపీపీ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్‌లో 24వ వార్డు కౌన్సిలర్ చాంద్ బాషా, పాఠశాల హెచ్‌ఎం డీ. మహబూబి పాల్గొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల పిల్లల జీవితాలు నాశనం అవుతాయని, చదువే వారి భవిష్యత్తుకు సరైన మార్గమని తెలిపారు. ప్రతి పిల్లవాడిని తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని, తల్లిదండ్రులు తమ బాధ్యతను గుర్తించి పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, విద్యార్థులు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అఖండ భూమి



# ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్






**త్రిపురాంతకం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** దుపాడుబాలికల గురుకులపాఠశాలలో మెగా పేరేంట్స్ మీటింగ్ ఘనంగా జరుపుకోడం జరిగింది ఈ మీటంగ్ లో వైస్ ప్రిన్సిపాల్ గారు బాల్య వివాహాలు గురించి వివరిస్తూ వారి తోటి టీచర్సతో ప్రతిజ్ఞ చేయించారు పిల్లలు చేత మంచి పద్యాలు భక్తి గీతాలు నీతి వాక్యాలు నృత్యాలు చేయంచి తలిదండ్రుల ను ఆకర్షణ కు గురి చేశారు ఇంక ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తలిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ పిలల కు శుభాకాంక్షలు చెబుతూ పిల్లల పొగ్రెస్ గురించి మాట్లాడి ఈ విద్య సంవత్సరం పదవ తరగతి 100/పరిసెంట్ తీసుకొస్తాము అని చెప్పారు త్రిపురాంతకం సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత గురించి సైబర్ నేరల గురించి పిల్లలకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రామానికి ముఖ్యతిగా హాజరు అయినా ఆళ్ల నాసరరెడ్డి మాట్లాడుతూ పిల్లల తలిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ విద్య సంవత్సరం కూడ 10%రావాలని కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ యస్ భారతి వైస్ ప్రిన్సిపాల్ షేక్ రజియా సుల్తాన్ త్రిపురాంతకం సబ్ ఇన్స్పెక్టర్ బసవరాజు మండల నాయకులు ఆళ్ళ నాసరరెడ్డి మండల సర్వేయర్ సైదరావు స్కూలు చైర్మన్ నాగయ్య వైస్ చైర్మన్ జ్యోతి ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది

# పిడికిటి వారి పల్లె జడ్పీ హైస్కూల్ లో మెగా పేరెంట్స్ డే




**పుల్లల చెరువు డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** పుల్ల చెరువు మండలం పిడికిటివారిపల్లె జడ్పీ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు నిర్వహించిన మెగా పేరెంట్స్ డే సందర్భంగా కాకర్ల కోటయ్య పుల్లలచెరువు మండల తహసిల్దారు కె వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . విద్యార్థిలుచదువు పై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పూర్తి బాధ్యత వహించాలని, వారి విద్యా అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి ,టిడిపి గ్రామ కన్వీనర్ పిడికిట కోటేశ్వరరావు , గ్రామ సర్పంచ్ వెంకట రెడ్డి ,ఆర్ఎంపి మస్తాన్ రెడ్డి ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు అందరూ పాల్గొని ఈ మెగా పేరెంట్స్ డే ని ఘనంగా నిర్వహించారు.

# క్రీడాకారులకు స్పోర్ట్స్ టీ షర్టు పంపిణీ కి ఎస్సై సంసిద్ధత

కృతజ్ఞతలు తెలియజేసిన పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లగుడు రాజుల నాయుడు



**గొలుగొండ అనకాపల్లి జిల్లా డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** కృష్ణ దేవి పేట పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడలు నిమిత్తం టీ షర్టు ఇచ్చేందుకు అంగీకరించిన నూతన ఎస్సై రిషికేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు అని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లగుడు రాజుల నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ కమిటీ సమావేశంలో కృష్ణ దేవి పేట ప్రభుత్వ జడ్పీ పాఠశాలలో చదువుతున్న క్రీడాకారులకు ఉచితంగా స్పోర్ట్స్ టీ షర్టు అంద చేసేందుకు ఎస్సై రిషికేశ్వరరావు అంగీకరించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఎస్సైగా విధుల్లోకి చేరి వారం రోజులు కాకముందే ప్రభుత్వం పాఠశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించడం పట్ల విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినట్లు రాజులనాయుడు అన్నారు

# ఈనెల 11,12వ తేదీన సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సమావేశాలు.

అల్లూరి సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టిక సత్యనారాయణలి.



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అల్లూరి సీతారామరాజు జిల్లా సమితి కౌన్సిల్ సమావేశాలు ఈనెల 11,12వ తేదీన పాడేరులో నిర్వహిస్తున్నామని, సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోట్టక సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ: ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జెవి సత్యనారాయణమూర్తి, రాష్ట్ర సమితి సభ్యులు బాలంపల్లి వెంకటరమణ హాజరవుతున్నారని. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ గా ఆదివాసి ప్రాంతంలో భవిష్యత్తు పోరాటాలు పార్టీ నిర్మాణం తదితర అంశాలపై చర్చించనున్నట్లు సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇరవడ దేముడు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఎదుగుదలలో తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి

టీడీపీ మాజీ జిసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్







**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ మాజీ జీసీసీ చైర్మన్ ఎంవి వి ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్నికొయ్యురు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ గిజన ఆశ్రమ పాఠశాల (బాలికల)కస్తూరిబాయి,ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల బాయ్స్ (1) (2)ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎ పి టి డబ్ల్యూ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ జీసీసీ చైర్మన్ ఎంవి వి ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఎదిగినప్పుడే ఉన్నత శిఖరాల్లో అభివృద్ధిస్తారన్నారు విద్యార్థులు ఎదుగుదలలో ఉపాధ్యాయులు తోపాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. మీ పిల్లలు సెలవు దినాల్లో మీ గ్రామానికి వచ్చినప్పుడు ఇటువంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా చూడాలన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో చిన్నతనం నుండే అనేక వ్యసనాలకు బానిసై యువకుతా జీవితాన్ని నాశనం చేసుకుంటుందన్నారు. మీ పిల్లలను మీరు ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. పాఠశాలలో ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకొస్తే ఉపాధ్యాయులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసాదరావు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఆరోగ్యం పై వార్డెన్ హెచ్ఎంలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఏ సమస్యలున్న మా దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ రాంబాబు రాజేంద్రపాలెం మెడికల్ ఆఫీసర్ నాయక్, కొయ్యురు సర్పంచ్ మాకాడ బాలరాజు రాజేంద్రపాలెం సర్పంచ్ పిటా సింహాచలం, జనసెన జి లక్షణరావు ఎస్ రసూల్, శేషు బిజెపి నాయకులు చిన్నా అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లితండ్రులు పాల్గున్నారు.

# ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్



**త్రిపురాంతకం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం దూపాడు బాలి కల గురుకులపాఠశాలలో మెగా పేరేంట్స్ మీటింగ్ ఘనంగా జరుపుకోడం జరిగింది ఈ మీటంగ్ లో వైస్ ప్రిన్సిపాల్ బాల్య వివాహాలు గురించి వివరిస్తూ వారి తోటి టీచర్సతో ప్రతిజ్ఞ చేయించారు పిల్లలు చేత మంచి పద్యాలు భక్తి గీతాలు నీతి వాక్యాలు నృత్యాలు చేయంచి తలిదండ్రుల ను ఆకర్షణ కు గురి చేశారు ఇంక ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తలిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ పిలల కు శుభాకాంక్షలు చెబుతూ పిల్లల పొగ్రెస్ గురించి మాట్లాడి ఈ విద్య సంవత్సరం పదవ తరగతి 100/పరిసెంట్ తీసుకొస్తాము అని చెప్పారు త్రిపురాంతకం సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత గురించి సైబర్ నేరాల గురించి పిల్లలకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రామానికి ముఖ్యతిగా హాజరు అయినా ఆళ్ల నాసరరెడ్డి మాట్లాడుతూ పిల్లల తలిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ విద్య సంవత్సరం కూడ 10%రావాలని కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ యస్ భారతి వైస్ ప్రిన్సిపాల్ షేక్ రజియా సుల్తాన్ త్రిపురాంతకం సబ్ ఇన్స్పెక్టర్ బసవరాజు మండల నాయకులు ఆళ్ళ నాసరరెడ్డి మండల సర్వేయర్ సైదరావు స్కూలు చైర్మన్ నాగయ్య వైస్ చైర్మన్ జ్యోతి ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది

# కోనసీమలో కొబ్బరి రైతులను ఆదుకోండి

జిల్లాలో కోకోనట్ డెవలప్మెంట్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయండి : ఎంపీ హరీష్ బాలయోగి

**డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి రైతులను ఆదుకోవాలని పార్లమెంట్ వేదికగా కోరినట్లు అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యానవన వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు కొబ్బరిపంటలకు వెన్నెముక లాంటిదన్నారు. దేశంలో అత్యధిక కొబ్బరి దిగుబడి ఆంధ్రప్రదేశ్ ఇస్తుందన్నారు. అలాగే దేశ మొత్తం కొబ్బరి ఉత్పత్తి విలువలో 10 శాతం ఆంధ్ర రాష్ట్రం నుంచి వస్తోందని, అందులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కొన్నసీమ జిల్లా ఆంధ్రప్రదేశ్లో ఉత్పత్తి అయ్యే కొబ్బరిలో 50 శాతం ఉందన్నారు.43,390 హెక్టార్ల విస్తీర్ణం నుంచి 6,942 లక్షల కొబ్బరికాయలు ఉత్పత్తి అవుతూ, దేశంలోనే అత్యంత ఫలప్రదత కలిగిన ప్రాంతంగా నిలిచిందన్నారు. కొన్నసీమలో కొబ్బరి కేవలం పంట మాత్రమే కాదని కుటుంబాలు, చిన్న పరిశ్రమలు, సంప్రదాయ జీవనోపాధిని నిలబెట్టే సాంస్కృతికి ఆర్థిక ఆధారమన్నారు. అయితే, ఈ ప్రాణాధార కొబ్బరి పంటలు ఇప్పుడు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటోందని డెల్టా భూభాగం ఉప్పునీటి శాతం పెరిగటంతో భూగర్భజలాల మార్పులు కలిసి తోటల్లో చెట్ల తలలు విరిగిపోవడం, ఆస్మాటిక్ ఒత్తిడి, ఆకులు ఎండిపోవడం, పసుపు పచ్చగా మారడం, ముందుగానే రెమ్మలు ఊడిపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. వేసవి నెలల్లో సరైన డ్రైనేజ్ లేకపోవడంతో ఉప్పునీరు కొబ్బరి పంటల తోటల్లోకి చేరి, 2019 నుండి నేటి వరకు నిరంతర ఉప్పు శాతం కొనసాగుతోందన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు రివిట్మెంట్ పనులు ప్రారంభించినప్పటికీ, సంవత్సరాల తరబడి అవి పూర్తికాలేదని, తాజాగా రాష్ట్ర ప్రభుత్వం 22 కోట్లు మిగిలిన పనుల కోసం మంజూరు చేసినప్పటికీ, అప్పటికే మట్టినాణ్యత తీవ్రమైనదిగా మారిందన్నారు. ఉప్ప శాతం నుండి భూమి పూర్వస్థితికి రావడానికి మరో రెండు నుండి మూడు సంవత్సరాల కాలం పడుతుందన్నారు. ఆ తరువాతే తిరిగి కొబ్బరి మొక్కలు నాటడం సాధ్యమవుతుందన్నారు. దీని వల్ల కొబ్బరి రైతులకు భారీ నష్టాలు ఏర్పడ్డాయని, ఈ సమస్య వల్ల 2019 నుండి ఇప్పటి వరకు 150 హెక్టార్లలోని 40 ఏళ్ల వయసున్న కొబ్బరి చెట్లు దెబ్బతిన్నాయని తెలిపారు. అలాగే 650 హెక్టార్లలో ఒక లక్ష కంటే ఎక్కువ కొబ్బరి చెట్లు చనిపోయాయి దిగుబడి రావడంలేదన్నారు. వాతావరణ మార్పులు, తుపాన్లు, వరదల కారణంగా మట్టిచరియలు, ఉప్పునీటి ప్రవేశం వంటి సమస్యలను మరింత పెంచాయన్నారు. మట్టిసార శక్తి తగ్గిపోవడం, ఒక్క పంట వైపే ఆధారపడటం, మంచి నాణ్యమైన నిరోధక రకాల కొరత ఇవన్నీ రైతుల ఇబ్బందులను మరింత గురిచేసాయన్నారు. విత్తనాలు, ఎరువులు, నీరు, పనివారి ఖర్చులు పెరిగిపోతుండగా, లాభాలు పడిపోతుండటం వల్ల రైతులు కొబ్బరి సాగును వదిలే దశకు చేరుకున్నారన్నారు. జిల్లాకు వచ్చిన నష్ట పరిమాణం కూడా ఎన్నడూ లేనంతగా పెరుగుతోందన్నారు. డెల్టా ప్రాంతానికి ఉన్న ప్రత్యేక సమస్యల పరిష్కారానికి స్థానికంగా కోకోనట్ డెవలప్మెంట్ బోర్డ్ కార్యాలయం లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమస్యలను ముందుగానే గుర్తించడం, సకాలంలో సాంకేతిక సహాయం ఇవ్వడం, నివారణ చర్యలు చేపట్టడం వంటివి ఆలస్యమారుతుందన్నారు. వ్యవసాయ



క్షేత్రాలను పరిశీలించే, సమన్వయం చేసే, త్వరిత స్పందన ఇస్తున్న ప్రాంతీయ కార్యాలయం ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని అందువల్ల, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిత్వ శాఖ దృష్టి సారించి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కొన్నసీమ జిల్లాలో ఒక ప్రత్యేక కోకోనట్ డెవలప్మెంట్ బోర్డ్ రీజినల్ ఆఫీస్ లేదా రాష్ట్ర సెంటర్ ఏర్పాటు చేయాలని కోరినట్లు చెప్పారు. తద్వారా రైతులకు మేలు జరుగుతుందని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

# తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పిల్లల తల్లిదండ్రులు ఎక్కడ?

హై స్కూల్ మెగా పేరెంట్స్ డే లో ప్రశ్నించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల హాజరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నెహ్రూ

**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో విద్యాభ్యాసంలో మౌలికమైన మార్పులు తీసుకువచ్చే దశలో మానవ వనరుల శాఖ మంత్రి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థుల తల్లిదండ్రులతో ,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పేరెంట్స్ డే జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం పిల్లలు ఏ విధంగా చదువుతున్నారు, ఏ స్థాయిలో వారి విద్యాభ్యాసం జరుగుతుంది, ఈ పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు ఏ విధంగా ఉన్నాయి, వీటికి కావలసిన ఏర్పాట్లు ఏ విధంగా




చేసుకోవాలి అన్న విషయాలు పై విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించుకునే సమావేశం ఈ ఆత్మీయ సమావేశమని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. కానీ ఈ ఆత్మీయ సమావేశంలో విద్యార్థులు ఉన్నారే తప్ప వాళ్ళు తల్లిదండ్రులు తక్కువ మంది హాజరు కావడంతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హై స్కూల్ హెడ్మాస్టర్ ను ప్రశ్నించారు. పాఠశాల పై దృష్టి పెట్టి మీ యొక్క విధి నిర్వహిస్తే ఈ విధంగా జరిగేది కాదని హెచ్చరించారు. మీకేమైనా పనులు ఉంటే, వ్యాపారాలుంటే, వేరే ఉద్యోగాలు ఏమైనా చేసుకుంటే ఇక్కడ నుంచి బదిలీ అయిపోయి మీ ఉద్యోగాలు చేసుకోండి అని సలహా ఇచ్చారు. అంతేగాని ఇక్కడ ఉద్యోగం చేస్తూ మీ యొక్క వ్యవహారాలను చక్కబెట్టుకోవడం సరైన విధానం కాదని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మీరు హెచ్ఎం గా ఉండగా పాఠశాలలో 10 50 మంది ఉండగా ఇప్పుడు 850 మందికి ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. హై స్కూల్లో మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులందరూ భోజనం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన మెగా పేరెంట్స్ డే లో పాల్గొని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. కాలేజీలో జరుగుతున్న మంచి కార్యక్రమాలను చూసి ఆయన అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రుల హాజరు ఎక్కువగా ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఒక విద్యార్థిని తల్లి ప్రభుత్వం చేస్తున్న ఈ మంచి కార్యక్రమం పై మాట్లాడి ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, లెక్చరర్స్, స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడండి పార్టీని బలోపేతం చేయండి






రాజకీయ ప్రత్యామ్నాయాన్ని సిద్ధం చేయండి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

జి ఈశ్వరయ్య

**రాజమండ్రి డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** గ్రామ గ్రామాన అనేక ప్రజా సమస్యలు నెలకొని ఉన్నాయని ఆ సమస్యలను గుర్తించి వాటిపై పోరాటాలు చేయాలని తద్వారా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య పిలుపునిచ్చారు శుక్రవారం మధ్యాహ్నం స్థానిక సిపిఐ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా విస్తృత సమితి సమావేశం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు అధ్యక్షతన జరిగింది దీనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జి ఈశ్వరయ్య మాట్లాడుతూపార్టీ శతాబ్దిక పోరాట గాథలు, కార్మిక%-%రైతు ఉద్యమాల్లో చేసిన త్యాగాలను స్మరించుకునే విధంగా భారీ ఎత్తున ప్రజలను సమీకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు, ప్రజాసంఘాలు, కార్మిక వర్గాలు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఈశ్వరయ్య తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువత, రైతులు, విద్యారంగానికి చేసిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కావడం లేదన్నారు. పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పినా రెండు సంవత్సరాలు గడిచినా ప్రభుత్వం దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం దారుణమని పేర్కొన్నారు. బడ్జెట్లో ఒక రూపాయి కూడా కేటాయించకపోవడం పేదలపై తెరచాప ద్రోహమని అన్నారు. 2014లో చంద్రబాబు నాయుడు పేదలకు ఇళ్లు కట్టిస్తానని చెప్పి నిర్మించిన ఇళ్లను తాకట్టు పెట్టి వేల కోట్లు అప్పు తీసుకోవడం వల్ల, పూర్తయిన ఇళ్లు కూడా లబ్ధిదారులకు అందలేని పరిస్థితి ఏర్పడిందని ఈశ్వరయ్య ఆరోపించారు. కనీసం ఇప్పటికే కట్టిన పిడికో ఇళ్లు అయినా వెంటనే స్వాధీనం చేసి పేదల చేతికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు...స్మార్ట్ మీటర్లపై కూటమి ప్రభుత్వ వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఎన్నికల సమయంలో ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడిన నాయకులు ఇప్పుడు అధికారంలోకి వచ్చాకే స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై ?12,000 కోట్లపైచిలుకు భారం మోపుతున్నారని అన్నారు. రాత్రి 10 గంటల తర్వాత ఫ్యాన్ తిరిగిందన్న కారణానికే అదనపు బిల్లులు విధించడం ప్రజలపై అదనపు భారం మోపడమే అని వ్యాఖ్యానించారు.రోజుకు 14 గంటల పని వంటి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించడం కొత్త బానిసత్వపు వైఖరి అని ఈశ్వరయ్య మండిపడ్డారు. కార్మికులు దీర్ఘకాల పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను ఒక్కొక్కటిగా హరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ కార్మిక చట్టాల ఉల్లంఘనకుగానీ, కార్మికులకు ఎక్కువ గంటలు పనిచేయించే వ్యవస్థకుగానీ సిపిఐ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు. పెట్టుబడుల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన లోకేష్ బాబుపై విమర్శలు గుప్పించారు. విదేశీ పర్యటనలు పెడుతూ పెట్టుబడులు వస్తున్నాయని ప్రచారం చేస్తున్నా, రాష్ట్రంలో ఒక్క పెద్ద పరిశ్రమ అయినా ప్రారంభమైందా? ఒక్క కొత్త ప్రాజెక్టు వచ్చిన ఆధారం ఉందా? అని ఈశ్వరయ్య ప్రశ్నించారు..సిపిఐ శతాబ్ది మహాసభ ఖమ్మం నుంచి రాష్ట్ర రాజకీయాలకు, ప్రజాసమస్యల పరిష్కారానికి కొత్త దిశానిర్దేశం ఇవ్వనున్నదని గుజ్జల ఈశ్వరయ్య తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు, జిల్లా కార్యదర్శి రేఖ భాస్కరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వి కొండలరావు, పి లావణ్య, కె శ్రీనివాస, సప్ప రమణ, పి త్రిమూర్తులు, అల్లం వెంకటేశ్వరావు, నల్ల రామారావు పి డెమిడుబాబు, రెడ్డి రమణ ఎం ప్రసాద్, నాగరాజు, పంతం నాగేశ్వరావు, జట్ల పెద్దాయన సత్యనారాయణ , కొండావతి దుర్గమ్మ తదితరులు ఉన్నారు

# పోలవరం ముంపులో ఆదివాసీలే నష్టపోతున్నారు ు

హక్కుల కోసం పోరాటం ముమ్మరం చేస్తున్న ఆదివాసి సంక్షేమ పరిషత్

**రంపచోడవరంనియోజకవర్గం, డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలో ఇందుకూరు%-%కొండమోదులు ఆర్ అండ్ ఆర్ కాలనీ, పోలవరం ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల్లో నిజమైన ఆదివాసీలు నష్టపోతుండగా, అక్రమంగా ఏజెన్సీలోకి వలస వచ్చిన ఆదివాసి కాని వ్యక్తులు లబ్ధులు పొందుతున్నారన్న ఆరోపణలు మళ్లీ తీవ్రతరమయ్యాయి. ఈ అన్యాయంపై ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను శుక్రవారం ఇందుకూరు పంచాయతీ కొండమోదులు ఆర్ అండ్ ఆర్ కాలనీని సందర్శించి స్థానిక భూమి కోల్పోయిన ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసీలకు వర్తించే చట్టాలు, రాజ్యాంగ పరిరక్షణలు, ఏజెన్సీ ప్రాంతాల్లో అమలు చేయాల్సిన ప్రత్యేక నిబంధనలు గురించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. “ఏజెన్సీ చట్టాలు సక్రమంగా అమలు అయితేనే ఆదివాసులకు న్యాయం జరుగుతుంది. అందుకే ప్రతి ఆదివాసి హక్కుల సాధన పోరాటంలో భాగస్వామ్యం కావాలి” అని నాయకులు పిలుపునిచ్చారు. పోలవరం ముంపు ు అన్యాయమే ఎక్కువ: కాకి మధు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు మాట్లాడుతూ భూమికి భూమి ఇవ్వకుండా గాలు మాటలు పోలవరం ముంపుతో ఇళ్లను, భూములను కోల్పోయిన నిజమైన ఆదివాసీలకు భూమికి భూమి ఇవ్వలేదని, ఎంతోమంది బాధితులకు నష్టపరిహారం కూడా చెల్లించలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జీవించి ఉన్న వారిని ‘చనిపోయినవారిగా’ చూపించిన పతిత చర్యలు “బతికున్న బాధితులను కూడా



చనిపోయినట్లు చూపించి నష్టపరిహారం ఇవ్వకుండా మోసం చేశారు. ఇది అత్యంత హీనమైన, హృదయ విదారకమైన వ్యవహారం” అని ఆయన విమర్శించారు.

### చట్టాల ఉల్లంఘన ు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధం

సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా చెప్పినట్లుగా పోలవరం ప్రాజెక్టు కింద నిర్వాసితులైన ప్రతి ఆదివాసికి నష్టపరిహారం తప్పనిసరిగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పోడు భూములపై పట్టాలు ఉన్నా లేకున్నాఅన్ని భూములకు నష్టపరిహారం ఇవ్వాల్సిందేనని గుర్తుచేశారు. పట్టాలు చూపకుండా, భూములు ఇవ్వకుండా మోసగిస్తున్న అధికారులు కొంతమందికి భూమిని చూపించి పట్టాలు ఇవ్వకపోవడం, మరికొందరికి పట్టాలు ఇచ్చి భూములు చూపించకపోవడం వంటి విచిత్ర పరిస్థితులు కొనసాగుతుండటం ప్రజలకు తీవ్ర కష్టాలు తెచ్చిపెడుతోందని ఆయన పేర్కొన్నారు. సరైన ప్రతిస్పందనలేకుండా అధికార యంత్రాంగం వ్యవహరిస్తుండటాన్ని ఆయన ప్రశ్నించారు.

### ఉద్యమం ముమ్మరం అవుతుందన్న హెచ్చరిక

“ప్రభుత్వ ఉన్నతాధికారులు వెంటనే కొండమోదులు ఆర్ అండ్ ఆర్ కాలనీని సందర్శించి సమస్యలు పరిష్కరించాలి. లేకపోతే ప్రజా భాగస్వామ్యంతో దశలవారీగా ఉద్యమాన్ని ప్రారంభిస్తాం” అని ఆదివాసి సంక్షేమ పరిషత్ హెచ్చరించింది.

### కార్యక్రమంలో పాల్గొన్నవారు

ఆదివాసి నాయకులు యాలగడ్డ నాగేశ్వరరావు, నడిపూడి గాంధీ, బి. రామన్న దొర, సరే గంగరాజు, అబ్బాయిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం తల్లిదండ్రుల సమావేశంలో ఎమ్మెల్యే శిరీషదేవి







**రంపచోడవరంనియోజకవర్గం, డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం శుక్రవారం నాడు విద్యార్థుల అభ్యున్నతి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం ముగ్గురు సమన్వయంతో పని చేయాల్సిన అవసరాన్ని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ అధ్యక్షురాలు మిరియాల శిరీషదేవి స్పష్టంగా తెలియజేశారు. గంగవరం మండలం కొత్తాడ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కె. సూర్యలక్ష్మి అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి కె.జి.బి.వి ప్రిన్సిపాల్ కె. పద్మావతి సౌజన్యంతో 'మా తెలుగు తల్లికి మల్లెపూ దండ' గేయంతో సంగీతబద్ధంగా ప్రారంభం పలికింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం అమలు చేస్తున్న పథకాలు గత ప్రభుత్వ కాలంతో పోల్చితే మరింత మెరుగ్గా, విశాలంగా ఉన్నాయని వివరించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి విద్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. తమ పిల్లల విద్య, ప్రవర్తన, సమయపాలనపై తల్లిదండ్రులు కూడా నిరంతర పర్యవేక్షణ చేయాలని కోరారు. విద్యార్థులకు "తల్లికి వందనం" వర్తింప చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క పిల్లకే వర్తించే విధంగా ఏర్పాటు చేసిన పథకాన్ని కూటమి ప్రభుత్వం అన్ని పిల్లలకు విస్తరించింది అని ఆమె వివరించారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ చర్యలు నాణ్యమైన ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, బ్యాగులు వసతి గృహాలలో అదనపు సదుపాయాలు పాఠశాలల%-%కళాశాల సమస్యలను తల్లిదండ్రులే గుర్తించి సూచించే వ్యవస్థ ఈ విధానం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పండుగ వాతావరణంలా కొనసాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. తల్లిదండ్రులు%-%విద్యార్థులకు ఇచ్చిన సూచనలు ఆడపిల్లల భద్రత, ప్రవర్తన, చైతన్యంపై ప్రత్యేక అవగాహన సామాజిక మాధ్యమాల దుర్వినియోగం వల్ల కలిగే నష్టాలపై హెచ్చరిక విద్యార్థుల పురోగతిని ఉపాధ్యాయులు నిరంతరం తల్లిదండ్రులకు తెలియజేయాలి ప్రతి విద్యార్థి యోగక్షేమాలపై నిత్య పర్యవేక్షణ అవసరం పాఠశాల సమస్యలపై స్పందన గ్రామసేవ సమస్యతో పాటు ఆహార నాణ్యతపైనా తల్లిదండ్రుల అభిప్రాయాలు విన్న ఎమ్మెల్యే, వెంటనే పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పునరావృతం కాకుండా పాఠశాల యాజమాన్యం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏజెన్సీ జిల్లా విద్యా శాఖాధికారి టి. మల్లేశ్వరరావు, గంగవరం మండల విద్యా శాఖాధికారి టి. మల్లేశ్వరరావు, ఎంపిడిఓ లక్ష్మణరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తురక లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ పాము అర్జున్, పలు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులతో పాటు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విలేఖరిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి





## డీఎం అండ్ హెచ్‌వో కు ఫిర్యాదు చేసిన అల్లవరం ప్రెస్‌క్లబ్ సభ్యులు.

**అల్లవరం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అల్లవరం మండలం గోడిలంక పీహెచ్‌సీ నిర్వహణకు సంబందించి కాయకల్ప ప్రోగ్రాంలో అట్టడుగు స్థాయికి పడిపోయిందని దిశ పత్రికలో వచ్చిన కథనానంపై ఆ పీహెచ్‌సీలో సూపర్ వైజర్‌గా పనిచేస్తున్న సాపే సత్యనారాయణ అనే వ్యక్తి ఆ పత్రిక విలేఖరిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై డీఎం అండ్ హెచ్‌వో సీహెచ్ దుర్గారావు దొరకు విలేఖరులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. దీనిపై సంబందిత విలేఖరితోపాటు అల్లవరం మండల ప్రెస్‌క్లబ్ సభ్యులు సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని డీఎం అండ్ హెచ్‌వో ను కోరారు. గోడిలంక పీహెచ్‌సీలో ఇటీవల నిర్వహించిన కాయకల్ప ప్రోగ్రాంలో స్కోరు పడిపోయి అట్టడుగుస్థాయికి పడిపోయిందని దిశ పత్రికలో వచ్చిన కథనంతోపాటు ఇదే పీహెచ్‌సీలో కొత్తగా వచ్చిన వైద్యునిపై ఎప్పటినుంచో పాతుకుపోయిన కొంత మంది సిబ్బంది తప్పుడు ఫిర్యాదు చేస్తున్నారన్న విషయంపై ప్రజాసంఘాల నేతలు నిజనిర్ధారణ వెళ్లిన క్రమంలో సూపర్ వైజర్ సత్యనారాయణ వార్త రాసిన విలేఖరిని ఎదవ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు.. దీనిపై సీపీఎం నాయకుడు కారెం వెంకటేశ్వరరావు, వీసీకే పార్టీ నాయకుడు శెట్టిబత్తుల తులసీరావు తీవ్ర అభ్యంతరం చెప్పి వారిస్తున్నప్పటికీ సదరు ఉద్యోగి తన బాద్యత మరచి తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. ఈ ఘటనకు సంబందించిన వీడియోను డీఎం అండ్ హెచ్‌వో కు సమర్పించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదరు సూపర్ వైజర్ సత్యనారాయణ కొత్తగా వచ్చిన డాక్టర్‌ను, కొంత మంది ఏఎన్ఎం లను కూడా వేధిస్తున్నట్లు కొంత మంది తమ వద్ద వాపోతున్నారని దీనిపై కూడా విచారణ చేపట్టాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఏపీఎంఫ్ జిల్లా అధ్యక్షుడు కె.సుధీర్, అల్లవరం ప్రెస్ క్లబ్ సభ్యులు కట్టా .మురళి, గంటా అరుణ్‌బాబు, దంగేటి శ్రీనివాస్, ఎం. త్రీమూర్తులు, కె.రాజేంద్ర తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు విలువలు ముఖ్యం- ఎపిఆర్డిసి డైరెక్టర్ వెన్నా శివ








## విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలి

## విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలు తెచ్చిన మంత్రి నారా లోకేష్

## కత్తిపూడి జడ్పీ హైస్కూల్ మెగా పేరెంట్స్ సమావేశంలో మాట్లాడిన వెన్నా శివ

**ప్రత్తిపాడు (అఖండభూమి న్యూస్ డిసెంబర్ 5):** విద్యార్థులకు చదువుతోపాటు విలువలు ముఖ్యమని,వారి ప్రవర్తనపై ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ) పేర్కొన్నారు.శంఖవరం మండలం కత్తిపూడి జడ్పీ హైస్కూల్లో హెచ్ఎం రామలింగేశ్వర రావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఉపాధ్యాయుల,తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు.ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులు విలువలతో ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు.నేటి ఆధునిక సమాజంలో కొంతమంది విద్యార్థులు సోషల్ మీడియా,చెడు సహవాసాలు ద్వారా పెడదారి పడుతున్నారని,విద్యార్థుల ప్రవర్తనపై స్కూల్లో ఉపాధ్యాయులు, ఇంట్లో తల్లిదండ్రులు నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఉపాధ్యాయులు,తల్లిదండ్రులతో సమావేశాలు (మెగా పిటిఎం) నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు.చదువు ద్వారానే ఉన్నత స్థానాలకు ఎదగగలం అనే జీవిత సత్యాన్ని గుర్తించి విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నారు.తుని బ్లాక్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం,శంఖవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గాబు సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకొచ్చారన్నారు.పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఇసరపు సురేష్,కత్తిపూడి సొసైటీ అధ్యక్షుడు గాబు కృష్ణమూర్తి మాట్లాడుతూ మెగా పేరెంట్స్ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు,విద్యార్థులు మధ్య సమన్వయం పెరిగి మంచి ఫలితాల సాధనకు దోహదపడతాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల సూచనలు, సలహాలు తీసుకోవటం ద్వారా పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎస్వీ రమణ,మాజీ ఎంపీటీసీ కంచిబోయిన శ్రీను,గ్రంధి చక్రి,కొయ్యా రమణ,కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఎదుగుదలలో తల్లిదండ్రుల బాధ్యత తీసుకోవాలి.

## టీడీపీ రాష్ట్ర మాజీ చైర్మెన్ ఎంవీవీ ప్రసాద్.

**కొయ్యూరు అల్లూరి జిల్లా, డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** తమ పిల్లల భవిష్యత్ దృష్ట్యా పాఠశాలల్లో చదివే వారి పట్ల ఉన్నత స్థానాలకు ఎదగాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు తమ వంతు భాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ జీసిసి చైర్మెన్ ఎంవీవీ ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మెగా పేరెంట్స్ డే కార్యక్రమాల్లో భాగంగా కొయ్యూరు మండల కేంద్రంలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ సి హెచ్ స్కూల్ ఒన్, టూ పాఠశాలల్లో హెచ్ ఎం లు దట్టెం మురళీకృష్ణ, సి హెచ్ శ్రీనివాసరావు , హాస్టల్ వెల్ఫేర్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశాలతో పాటు, ఖాస్తురీ భా పాఠశాలలను సందర్శించి పిల్లలను, వారి తల్లిదండ్రులను , ఉపాధ్యాయులను కలిసిన ఎంవివి ఈ ఆత్మీయ కలయిక సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంవివి మాట్లాడుతూ విధ్యార్థులు, క్రమశిక్షణతో ఎదిగినప్పుడే ఉన్నత శిఖరాల్లో రాణించి అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు భాధ్యత తీసుకోవాలని సూచించారు. మీ పిల్లల సెలవు దినాల్లో మీ గ్రామానికి వచ్చినప్పుడు ఏటివంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా చూడాలన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో చిన్నతనం నుండే పలు చెడు వ్యసనాలకు బానిసై యువకులంతా జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వీటిపై తల్లిదండ్రులు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మెగా పేరెంట్స్ సమావేశాల్లో నడింపాలెం ఆశ్రమ పాఠశాలలో ఎంపీపీ రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులు, పేరెంట్స్ పిల్లల పట్ల, పాఠశాలల్లో విద్యార్థులకు అందించే చదువు, ఆరోగ్యం, ఇతర అంశాలపై పరిశీలించేందుకు స్వయంగా అప్పుడప్పుడు సందర్శించాలన్నారు . మండల పరిధిలో శరభన్నపాలెం, నడింపాలెం, పి. మాక వరం, కొమ్మిక, రావాణాపల్లి, డౌనూరు, చిట్టింపాడు, రాజేంద్రపాలెం, కొయ్యూరు, ఖాస్తురీ భా పాఠశాలలో పాటు ఏపిఅర్ గురుకుల పాఠశాలతో పాటు అన్నీ ప్రాథమిక పాఠశాలల్లో ఈ మెగా పేరెంట్స్ సమావేశాలను విజయవంతంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సహోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ అధికార్ల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

**మెగా పేరెంట్స్ సమావేశాలను సందర్శించిన ఎంపీడీవో, ఎం ఈ ఓ లు.**

మండల కేంద్రంలో ఉన్న అన్ని గిరిజన సంక్షేమ బాలికల, బాలుర, ఉన్నత, గురుకుల పాఠశాలలో శుక్రవారం అట్టహాసంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశాలను కొయ్యూరు మండల ఎంపీడీవో జీవిడి ప్రసాద్, ఎంఈఓ రాంబాబు లు సందర్శించి అన్నీ పాఠశాలల్లో ఈ మెగా పేరెంట్స్ సమావేశాలను సందర్శించారు. గతంలో కంటే ఈ ఏడాది మెగా పేరెంట్స్ సమావేశాలు అట్టహాసంగా జరపటం, పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యల పై ప్రసంగించటం అభినందనీయాం అని కొనియాడారు. హెచ్ ఎం లు సి హెచ్ శ్రీనివాసరావు, దట్టెం మురళీ కృష్ణ, ఏపి అర్ ప్రిన్సిపాల్ నరసింహమూర్తి , గోపాల్, ఇంచార్జి హెచ్ ఎం గాంధీ మాష్టర్, దర్శి సత్యనారాయణ, రవికుమార్, సంధ్య, జోరంగి సత్యనారాయణ,అప్పలనాయుడు, కే.బాలన్నదొర,తదితరుల ఆధ్వర్యంలో ఈ మెగా పేరెంట్స్ సమావేశాలను విజయవంతంగా నిర్వహించటం పట్ల వారని ఎంఈఓ రాంబాబు ఎంపీడీవో ప్రసాద్ లు అభినందించారు.



# 'గోకవరానికి డిగ్రీ కాలేజీ తీసుకురావడం నా లక్ష్యం" ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గోకవరం, డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్): తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమం శనివారం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలతో రాష్ట్ర విద్యారంగంలో విస్తృతమైన సంస్కరణలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలద్వారా ఉన్నత విద్య అందించడమే తన లక్ష్యమని మంత్రి లోకేష్ స్పష్టంగా సూచించారని, ప్రపంచ స్థాయి పోటీని తట్టుకునే విధంగా నూతన సాంకేతిక విద్యను విద్యార్థులకు అందుబాటులోకి తెస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రభుత్వ వ్యవస్థఈ మూడు కలిసి పనిచేస్తేనే విద్యార్థుల భవితవ్యం మరింత ప్రకాశవంతంగా మారుతుందని ఎమ్మెల్యే నెహ్రూ తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా డిగ్రీ కళాశాలలు మంజూరు చేసే ప్రక్రియ మొదలైతే, గోకవరానికి డిగ్రీ కాలేజీ తీసుకురావడంలో మంత్రి లోకేష్‌తో ప్రత్యేకంగా మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఇప్పటికే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మౌలిక వసతులు పెంపు చెందడంలో ఎమ్మెల్యే నెహ్రూ చేసిన కృషిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రశంసించారు. కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్‌వీఎస్ అప్పలరాజు, సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, మండల కన్వీనర్ పిల్లా అర్జున సారథి, క్లస్టర్ ఇంచార్జ్ కన్న బాబు, బిజెపి మండల అధ్యక్షుడు ఇనుకోటి బాపన్నదొరతో పాటు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రూరల్ గోవిందగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రంలో అభిషేక సేవ







**రంపచోడవరం, డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్ కేంద్రం ు రూరల్ ప్రాంతం గోవిందగిరిలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుబంధంగా నిర్మించబడిన శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్యక్షేత్రంలో శుక్రవారం ఉదయం ప్రత్యేక అభిషేక సేవ, పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ అధికారులు రూపు సాయి, డిల్లీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీ మణికంఠాచార్యులు సంప్రదాయ పద్ధతుల్లో అభిషేకం, అర్చనలు, ప్రత్యేక శ్రీవారి సేవను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై, శ్రీవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సేవకులు, సిబ్బంది చురుకైన సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ సక్రమంగా చేపట్టారు. భక్తుల విరాళాలు, సేవకుల సేవా తత్పరతతో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పుణ్యమయంగా నిలిచింది. భక్తుల స్పందన ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు మాట్లాడుతూ ఈ దివ్యక్షేత్రంలో నిర్వహించిన అభిషేక సేవ, శ్రీవారి దర్శనం తమకు తిరుమల శ్రీవారి దర్శనం చేసినంత అనుభూతి కలిగించిందని హర్షం వ్యక్తం చేశారు. గోవిందగిరి క్షేత్రం ఆధ్యాత్మిక శోభ, సేవా కార్యక్రమాలు, తీర్థప్రసాదాలు తమ మనసుకు ఎంతో శాంతిని అందించాయని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని గోవిందగిరి శ్రీవారి సేవా బృందం విజయవంతంగా నిర్వహించింది.

# ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి... ఆర్బిఐ ఎల్ డి ఒ రామకృష్ణ...



**కాకినాడ,: డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ప్రతి ఒక్కరూ ఆర్దిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్ డి ఎం రామకృష్ణ తెలిపారు.కాకినాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ నందు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ అవేర్నెస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆర్బిఐ ఎల్ డి ఓ రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకింగ్ పద్ధతులు మరియు రీ-%ఖ్ఙ% ప్రాముఖ్యతపై వివరించారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఖాతాలను సమయానికి రీ-%ఖ్ఙ% చేయించుకోవాలని, తద్వారా లావాదేవీలలో ఎటువంటి అంతరాయం లేకుండా సులభంగా సేవలు పొందవచ్చని సూచించారు.సామాజిక భద్రతా పథకాలైన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (%ూవీజీజీదీ%), ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (%ూమీదీ%), అటల్ పెన్షన్ యోజన (%ూూ్%) గురించి వివరించబడింది. బ్యాంకులలో పొందుపరిచిన సొమ్ముకు డిఐసి జిసిసి యాక్ట్ ద్వారా 5 లక్షల వరకు బీమా పాలసీ కలిగి ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ పథకాలపై ప్రశ్నలు అడగగా, అధికారులు వాటి ప్రయోజనాలను, చేరిక విధానాన్ని వివరించారు. %ఖ్ఙ% సౌకర్యం కోసం గ్రామానికి సమీపంలో ఉన్న బ్యాంక్ కరస్పాండెంట్ (%దీఙ%) పాయింట్లలో కూడా సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దీంతో గ్రామస్థులకు సమయాన్ని, ఖర్చును ఆదా చేసుకోవచ్చని వివరించారు. గ్రామ ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత కేవలం వ్యక్తిగత ప్రయోజనానికి మాత్రమే కాకుండా, కుటుంబం మరియు సమాజ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలియజేసి, అందరూ డిజిటల్ బ్యాంకింగ్, భద్రతా చర్యలు మరియు ప్రభుత్వ పథకాల సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బ్యాంకు ఖాతాలలో జమ చేసిన సొమ్మును మర్చిపోతే ఆ సొమ్మును తిరిగి పొందేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిసెంబర్ నెల చివరి వరకు అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి సి హెచ్ ఎస్ ప్రసాద్, ఎస్ ఎస్ టి డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ బి సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో భోజనం చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి





**రాజమహేంద్రవరం సిటీ డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** 43వ డివిజన్లోని నాగరాజ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ - టీచర్ సమావేశానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరై విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేయడం జరిగింది. అలాగే విద్యార్థులతో ఆయన సరదాగా సెల్ఫీలు దిగారు. కాగా నాగరాజా మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ సమావేశం లో ఆసక్తికర సంఘటన ఇది. నాగరాజా పాఠశాలలో చదువుకున్న ఎల్. త్రివేణి చక్కగా చదువుకుని 2025 మెగా డి ఎస్ సి లో ఉపాధ్యాయ కొలువు సాధించి, రాజమహేంద్రవరంలోనే, ఊటలంక నగరపాలక సంస్థ పాఠశాలలో ఉపాధ్యాయినిగా జాయిన్ అవ్వడం గ్రేట్ అని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆమెను అభినందించారు. తమ పాఠశాల మరో పూర్వ విద్యార్థి పొడుగు లక్ష్మి కూడా మెగా డి ఎస్ సి లో ఎంపికై టౌన్ మునిసిపల్ స్కూల్ లో పనిచేస్తున్నట్టు ప్రధానోపాధ్యాయులు టి చక్రధర్ ఎమ్మెల్యే వాసు కి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాతృభాషను మరుస్తున్న మనకు ఆదర్శం

## పల్నాడు కలెక్టర్ తెలుగు భాషాభిమానాన్ని కొనియాడిన పవన్ కళ్యాణ్!



**చిలకలూరిపేట డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లాజీపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రశంసల వర్షం కురిపించారు. తెలుగు భాషపై ఆమెకున్న అభిమానం, నిబద్ధతను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు.చిలకలూరిపేటలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... కృతికా శుక్లాజీ తెలుగు మాట్లాడుతుంటే, "మీరు ఇక్కడే పుట్టారా?" అని తాను అడిగానని తెలిపారు. "పక్కగుంటూరు-విజయవాడ ప్రాంతం వారేమో అనుకున్నాను, కానీ ఆమె 'లేదు, లేదు... మాది హర్యానా' అని చెప్పారు" అని తెలిపారు.మన మాతృభాషను నేర్చుకోవడానికి మనం ఇబ్బంది పడుతుంటే, హర్యానా నుంచి వచ్చినప్పటికీ, ఆమె స్వయంగా తెలుగు నేర్చుకుని చక్కగా మాట్లాడుతున్నారని పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. తెలుగు భాష పట్ల ఆమె చూపిన అభిమానానికి మరియు పిల్లలకు భాషను అర్థమయ్యేలా వివరించడానికి ఆమె పడుతున్న శ్రమకు పవన్ కళ్యాణ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇతర ప్రాంతాల వారికి మన మాతృభాషపై ఉన్న గౌరవంపై పవన్ కళ్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి.

అఖండ భూమి

శనివారం 06-12-2025

# మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి

విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు అందజేత





**రంపచోడవరం, డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లాలోని రంపచోడవరం మండలం రంప పంచాయతీ పరిధిలోని పందిరిమామిడి గ్రామం జీపీఎస్ పాఠశాలలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమం శుక్రవారం సజావుగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి పాఠశాల పిల్లలకు పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేస్తూ వారిని ఉత్సాహపరిచారు. పాఠశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల ప్రతిభను అభినందించిన జెడ్పీటీసీ "గ్రామీణ విద్యను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం" అని పేర్కొన్నారు. పిల్లలు విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గణపవరం పీ.హెచ్.సి సిబ్బందిపై సస్పెన్షన్ వేటు...!

ఇద్దరు డాక్టర్లతో పాటు పదిమంది సిబ్బందిపై చర్యలు




**చిలకలూరిపేట డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినగణపవరం పీహెచ్సీకి సుబంధించి ఇద్దరు వైద్యాధికారులు, 10 మంది సిబ్బందిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని ఘనపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ వీర పాడియన్ బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన తనిఖీకి వచ్చిన సమయంలో ఆరోగ్య కేంద్రానికి తాళాలు వేసి డాక్టర్లతో పాటు సిబ్బంది కూడా వెళ్ళిపోయారు. విధి నిర్వహణలో ఉన్న ఇరువురు రువురు డాక్టర్లు ఒక డాక్టర్ సాయంత్రం నాలుగు గంటలకే విధి నిర్వహణ ముగించుకొని వెళ్ళిపోతాడు, రెండవ డాక్టర్ సిబ్బందికి డ్యూటీ చార్ట్ చేసి వెళ్ళవలసి ఉండగా డాక్టర్ నిర్లక్ష్యంగా డ్యూటీ చార్ట్ వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి వెళ్లిపోవడంతో సిబ్బంది కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తాళాలు వేసి వెళ్లిపోయారు. అదే సమయంలో తనిఖీకి వచ్చినా కమిషనర్ కి తాళాలు వేసినట్లు గమనించి ఆగ్రహం వ్యక్తం చేసి ఫోటోలు వీడియోలు తీసుకొని వెళ్ళిపోయి. నివేదికను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు అందజేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇరువురు డాక్టర్లు ప్ర సాద్ నాయక్, కవిత అనసూయతో పాటు పదిమంది సిబ్బందిపై వైద్య ఆరోగ్యశాఖ సస్పెన్షన్ వేటు వేసినట్లు పల్నాడు జిల్లా వైద్యాధికారి రవి తెలిపారు. వీరి స్థానంలో వివిధ ప్రాంతాల నుంచి డాక్టర్లను సిబ్బందిని డిప్టేషన్ పై నియమించినట్లు వారందరూ విధులకు హాజరైనట్లు రవి తెలిపారు.

# చిలకల గడ్డ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఆత్మీయ సమావేశం





**అల్లూరి జిల్లా అనంతగిరి డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** మండలంలో చిలకలగడ్డ ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా మెగా ఆత్మీయ తల్లిదండ్రుల ఉపాధ్యాయుల విద్యార్థుల సమావేశం జరిగింది, ఈ సమావేశం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు కిలో నోకుల్ దాస్, నారాజీ మల్లేశ్వరరావు, అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశంలో ముఖ్యఅతిధులుగా డాక్టర్ సాగరి గణేశ్వరవు, ఎంపీటీసీ టి. మితుల, సర్పంచ్ అప్పారావు, ఎస్ ఏం సి చైర్మన్ జానకిరామ్, హాజరయ్యారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాట్లాడుతూ విద్యార్థులకు విద్య అభివృద్ధి మెరుగుపడాలంటే ప్రత్యేకంగా తల్లిదండ్రుల ప్రోత్సాహం లేకుండా విద్యార్థులు విద్య కొనసాగించడం జరగదని ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా హాజరైన అధికారులు ప్రజాప్రతినిధులు తెలిపారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి చెందాలంటే విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం కూడా ఉండాలని ఆయన కొనియాడారు, అలాగే ఆత్మీయ సమావేశ సభ అధ్యక్షులు మాస్టర్ నారాజి మల్లేశ్వరరావు మాట్లాడుతూ బాల్యదశ నుండే విద్యపై విద్యార్థులు ఆసక్తి కలిగే ఉంటే విద్యార్థులపై ఉపాధ్యాయులు బోధన విషయం లో ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్తారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వచ్చేసిన డాక్టర్ గనేశ్వరరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధి ప్రజా భాగస్వామ్యంతోనే ముందుకు వెళ్తుందని తెలియజేస్తూ విద్యార్థులు విద్యపై శ్రద్ధ వహిస్తూ చదువుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు, అలాగే విద్యార్థులు చిన్ననాటి నుండి ఒక టీచర్ ఒక డాక్టర్ ఒక పోలీస్ ఒక ఇంజనీరింగ్ అవ్వాలని చిన్ననాటి నుండి పట్టుదల ఉన్నప్పుడు గొప్ప వ్యక్తులు గా జీవితం విజయాన్ని అందుకుంటామని విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జి. కృష్ణ వేణి, ఎస్ఏంసి చైర్మన్ జానకిరామ్, పాఠశాల ఉపాధ్యాయులు కమిడి రఘు, జమితి లక్ష్మణమ్మ, పట్టాసి వనిత, అంగన్వాడీ టీచర్ శ్రీ దేవి, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిద్ధన పాలెం తెల్ల గట్ల లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం పాల్గొన్న అధ్యక్షులు గోవిందు






**పుల్లల చెరువు అఖండ భూమి డిసెంబర్ 5 న్యూస్:** ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం 3.%వా% కార్యక్రమం పుల్లల చెరువు మండలంలో సిద్ధన్నపాలెం , తెల్లగట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నందు జరిగిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం లో పుల్లల చెరువు మండల కన్వీనర్ పొట్ల గోవింద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పుల్లలచెరువు మండల కన్వీనర్ పొట్ల గోవింద్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అంటూ అందరినీ మంచిగా చదువుకోమని మంచి భవిష్యత్తు ముందు కాలంలో మీ అందరికీ ఉంటుందని విద్యార్థులకు తెలియజేసి నన్ను ఆహ్వానించిన స్కూల్ చైర్మన్ కి హెడ్మాస్టర్ కి గ్రామల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు...ఈ కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవింద్ ,తెల్లగట్ల ఆంజనేయులు ఎంపీపీ ఎస్ సిద్దెన పాలెం ఎస్ ఎం సి ఛైర్మెన్ గుంజ అంజిబాబు , వైస్ చైర్మన్ నీలబోయిన సుబ్బారావు (బుజ్జి),సిద్దెన పాలెం తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు సోమేపల్లి సుబ్బారావు , నీటి సంఘం వైస్ చైర్మన్ మేకల కృష్ణయ్య , నీటి సంఘం నెంబర్ మేకల మన్నెయ్య , మాజీ డీలర్ మేకల సుబ్బయ్యా ,మగులూరి వెంకటేశ్వర్లు ఎరువ లింగయ్య ,తిరుపతి పెద్ద సత్యం , డీలర్ గోపి ,%ఎ.వీ% థియోఫిలాస్,ఉపాధ్యాయులు కాటమ రాజు,విజయ నాయక్ భాస్కర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

# గాడితప్పిన గోడిలంక పీహెచ్‌సీ..!

స్థానిక ఉద్యోగుల పెత్తనంతో ఇబ్బందులు పాలు..?

పనిచేయరు.. చేసేవాళ్లను చేయనీయరన్న

చందంగా రాజకీయాలు..

పడకేస్తున్న ప్రజారోగ్యం..

**అల్లవరం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ఒకప్పుడు సమర్ధవంతమైన వైద్యసేవలలో కళకళలాడే గోడిలంక లో పీహెచ్‌సీ పూర్తిగా గాడితప్పింది.. అంకిత భావంతో పనిచేద్దామని అనుకుంటున్నవారికి స్థానికత పేరుతో పెత్తనం చేస్తున్న కొంతమంది తప్పుడు ఫిర్యాదులతో మొత్తం అభాసుపాలవుతోంది... ఈనేపథ్యంలోనే ఇటీవలే ఈ పీహెచ్‌సీకు కొత్తగా వచ్చిన వైద్యుడిపై కొంత మంది రెచ్చగొట్టి తప్పుడు ఫిర్యాదు చేయడంతో ఈ పీహెచ్‌సీ మరింత రచ్చకెక్కింది.. విచిత్రం ఏంటంటే ఉన్నతాధికారులు పీహెచ్‌సీలో అసలు సమస్య ఎక్కడుందో నిగ్గ తేల్చి అసలు లిటికెంట్లపై చర్యలు తీసుకోవాల్సింది పోయి కష్టపడి పనిచేస్తున్నవారినే లక్ష్యంగా పెట్టుకోవడంపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

**అసలు సమస్య ఎక్కడంటే...**

గోడిలంక పీహెచ్‌సీకు ఇటీవలే కొత్తగా అదనపు వైద్యాధికారిని నియమించింది.. కొంత మంది స్థానిక ఉద్యోగులు ఆడిందే ఆటగా




సాగిన క్రమంలో ఆ వైద్యాధికారి ప్రతీ విషయంలోనూ ప్రశ్నించడం, కాలం చెల్లిన మందులు ఇంకా వారి వద్దనే ఉంచడం, రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడంపై ప్రశ్నించిన క్రమంలో కక్షకట్టి తమను వేధిస్తున్నాడంటూ కొందరిని రెచ్చగొట్టి అతనిపై తప్పుడు ఫిర్యాదులు చేయించినట్లు తెలుస్తోంది.. ఇటీవలే ఆసుపత్రిని పరిశీలించిన సీపీఎం, వీసీకే పార్టీ నేతలకు ఇదే అవగతం అయినట్లు సమాచారం. ఈక్రమంలోనే వారిపైనా చిందులేసిన స్థానికుడైన ఓ ఉద్యోగి ఈ తంతుపై కథనాలు రాసిన పత్రికా విలేఖరులను కూడూ ధూషిస్తూ వ్యాఖ్యలు చేయడం కనిపించింది.. మొత్తం మీద గోడిలంక పీహెచ్‌సీలో రాజకీయం రచ్చకెక్కుతోన్న పరిస్థితిలో అసలు లక్ష్యమైన ప్రజా ఆరోగ్య సేవలు నీరుగారుస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి..

**కాయకల్పలో దిగువకు పడిపోయిన గోడిలంక పీహెచ్‌సీ స్కోరు..**

ఇటీవలే కాయకల్ప ప్రోగ్రాంలో భాగంగా గోడిలంక పీహెచ్‌సీని డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజ్ మెంట్ ఆఫీసర్ టీకే శ్రీనివాస్ పరిశీలించారు. కాయకల్ప ప్రోగ్రాంలో భాగంగా ఉండాల్సిన పరిస్థితులకు అనుగుణంగా ఒక్కటంటే ఒక్క విభాగాల్లో లేకపోవడంతో మొత్తం దిగువ స్థాయికి పడిపోయినట్లు తెలిసింది. ఆసుపత్రి అపరిశుభ్ర వాతావరణంలో ఉండగా బయో మెడికల్ వేస్తేజ్ నిర్వహణ అధ్వాన్నంగా ఉందని తేలింది.. ఆసుపత్రిలోపల ఇన్ఫెక్షన్ కంట్రోల్ స్టాండర్డ్స్ మరీ దారణంగా ఉన్నట్లు తెలుస్తోంది.. ఆసుపత్రి ప్రాంగణంలో హెర్బల్ గార్డెన్ ఉండాల్సి ఉండగా పిచ్చిమొక్కలుతో నిండిపోయింది.. ఇలా ఆసుపత్రి నిర్వహణ అత్యంత అధ్వన్నంగా మారడంతో చెక్ లిస్ట్ మొత్తం అన్ని విభాగాల్లోనూ ఆసుపత్రి స్కోర్ జీరో స్థాయికి పడిపోయి ప్రోత్సహకంగా రావాల్సిన రూ.లక్ష దూరమయ్యింది.. పక్కనే ఉన్న బెండమూర్లంక పీహెచ్‌సీ ఇదే ప్రోగ్రాంలో మంచి స్కోరును సాధించడం కనిపించింది.. దీనిపై డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజ్ మెంట్ ఆఫీసర్ టీకే శ్రీనివాస్ కాయకల్పలో గోడిలంక పీహెచ్‌సీ స్కోర్ పడిపోయి ప్రోత్సహకం దూరమైనట్లు తెలిపారు. ఇలా మొత్తం మీద గోడిలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరు ఇలా మారడంతో స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.. ఉన్నతాధికారులు ఇప్పటికైనా దీనిపై దృష్టిపెట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు..

# మండలంలో సాగునీటి సమస్యలు పరిష్కరించండి



గుండ్లకొండ దగ్గర స్లూయిస్ ఏర్పాటు చేయాలి

పంట కాలువల నిర్మాణం మరియు హంద్రీనీవా పెండింగ్ పనులు పూర్తి చేసి 46 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి

వైకుంఠం జ్యోతికి సిపిఎం ప్రజా సంఘాలు మరియు సర్పంచులు విజ్ఞప్తి

**దేవనకొండ డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** మండలంలో సుదీర్ఘంగా కొనసాగుతున్న సాగునీటి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఈ ప్రాంత రైతంగాన్ని ఆదుకోనేందుకు కృషి చేయాలనీ సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బి వీరశేఖర్ సర్పంచులు మహేశ్వర్ రెడ్డి, రామప్పలు ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వైకుంఠం జ్యోతి గారి కి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాన్ని శుక్రవారం నాడు ఆస్పరి మండల కేంద్రంలో జరిగిన గ్రీవేన్స్ లో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మండలంలో అధికారికంగా ప్రభుత్వం 46 వేల ఎకరాలకు నీరు ఇస్తామని చెబుతున్న పంట కాలువలు లేకపోవడం వలన అంత లబ్ధి రైతాంగానికి చేకూరడం లేదని, అనధికారికంగా రైతులు హంద్రీనీవా ప్రధాన కాలువల ద్వారా వ్యయ ప్రయాసాలతో డీజిల్ మోటార్లు పెట్టుకుని సాగునీరు ద్వారా పంటలు సాగు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. నిర్దిష్టంగా పంట కాలువలకు సాగునీరు రావడంలేదని దీనివలన రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. కావున మండలంలో పంట కాలువల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు మండలంలో తెర్నే కల్- కరివేముల- కప్పట్రాళ్ల గ్రామాల మధ్యలో పెండింగ్లో ఉన్న ప్రధాన కాలువల పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గత వేసవిలో హంద్రీ నీవా కు లైనింగ్ ఏర్పాటు సందర్భంగా హంద్రీనీవా ప్రధాన కాలువకు దాదాపు 11 చోట్ల స్లూయిస్ ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం గుండ్లకొండ దగ్గర మాత్రం గుర్తించలేదని దాదాపు పది పన్నెండు గ్రామాలకు ఉపయోగపడే ఈ స్లూయిస్ కు వెంటనే ఏర్పాటుకు చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేశారు గుండ్లకొండ గ్రామం వద్ద ప్రధాన హంద్రీనీవా కు స్లూయిజ్ ఏర్పాటు చేయడం ద్వారా గుండ్లకొండ, గుడిమిరాల, బేతపల్లి, బంటుపల్లి, చెల్లెలచలిమల, బండపల్లి, కోటకొండ, మాచపురం, అదేవిధంగా ఆయా గ్రామాలకు సాగునీరు, త్రాగునీరు అందుతుందన్నారు నామ మాత్రం ఖర్చుతో కేటాయింపులు కేటాయించడం ద్వారా హంద్రీనీవా కు గుండ్లకొండ దగ్గర స్లూయిసు మరియు పంట కాలువల నిర్మాణాలు పూర్తి చేయవచ్చని వారు పేర్కొన్నారు. హంద్రీనీవా నుండి కుప్పం వరకు నీళ్లు తీసుకు వెళుతున్న ప్రభుత్వం దేవనకొండ మండలం పైన నీళ్లు ప్రవహిస్తున్న రైతాంగానికి సాగునీరు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని వెంటనే తమరు జోక్యం చేసుకొని మండలంలోని సాగునీటి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ కోరారు, వరుస కరువుల నుండి ఇప్పుడిప్పుడే మండలం కోరుకుంటుందని ప్రభుత్వ విధానాల వలన తిరిగి మండలంలో కరువు చాయలు నెలకొంటున్నాయని వారు పేర్కొన్నారు సాగునీటి కోసం సిపిఎం పార్టీ చేస్తున్న ఆందోళన, పోరాటాలకు మద్దతు తెలిపి సాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అదేవిధంగా మండలంలో పెద్ద చెరువులైన మాచాపురం నేల తలమారి చెరువులకు హంద్రీనీవా ద్వారా నీళ్లు మళ్లించాలని , పల్లె దొడ్డి వెంకటాపురం ,బుర్రకుంట గ్రామాలకు సాగు తాగునీరు అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు అశోక్, సూరి, యూసుఫ్ బాషా, మార్కండేయులు, పాండురంగడు, మరియు ఆయా గ్రామాల రైతులు, నాయకులు శేషగౌడ్, తెలుగు వీరన్న, కాశీంమన్న, రంగప్పప, రాజ శేఖర్ తో పాటుగా ఆయా గ్రామాల రైతులు 25 మంది పాల్గొన్నారు.

# చెంచు గిరిజనుల అభివృద్ధికి ఆర్ హెడ్స్ సంస్థ సహకారం అభినందనీయం

**యర్రగొండపాలెం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ఐటీడీఏ శ్రీశైలం ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట శివప్రసాద్ సూచనల మేరకు ఆర్ హెడ్స్ సమస్త ప్రాజెక్ట్ డైరెక్టర్ వి రామకృష్ణ ఆదేశాల మేరకు దోర్నాలలోని మండల పరిషత్ కార్యాలయంలో చెంచు గిరిజన యువతకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి టిఎల్ ప్రసున్నదేవి మాట్లాడుతూ గిరిజన గూడాలలోని గిరిజనులందరూ ఆధార్ కార్డ్స్, ఓటు కార్డు, బియ్యం కార్డు, బ్యాంక్ అకౌంటు, జాబ్ కార్డు, పాన్ కార్డు లాంటి ముఖ్య ఆధారిత పత్రాలన్నీ కలిగి ఉండాలని ప్రభుత్వం ప్రభుత్వ పథకాలు ప్రకటించినప్పుడు వాటిని సద్వినియోగ పరుచుకోవాలి అంటే ముందుగా పైన తెలిపినటువంటి అన్ని ముఖ్య ఆధారిత పత్రాలు ప్రతి గిరిజనుడికి ఉండాలని ఆధార్ కార్డుకి బయోమెట్రిక్ అప్డేషన్స్ ఆధార్ కార్డుకి ఫోన్ నెంబర్ లింక్ చేయించుకోవాలని ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్నవారు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని కొత్తగా వచ్చిన స్మార్ట్ రైస్ కార్డులకి కార్డు ఉన్న ప్రతి కుటుంబ సభ్యుడు ఈ కేవైసీ చేయించుకోవాలని ప్రతి గిరిజనుడు ప్రభుత్వం అందించే పథకాలకి దరఖాస్తులను




ప్రభుత్వం నిర్ణయించే నిర్ణయత సమయాలలోనే అప్లికేషన్లను అందించి ప్రభుత్వం అందించే పథకాలకి దరఖాస్తులు చేసుకోవాలని వాటి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మండల అభివృద్ధి అధికారి టి యల్ ప్రసన్న దేవి గిరిజన యువతకి తెలియజేయడం జరిగింది పీఎంయు కమ్రుద్దీన్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనిని ఉపాధి ఆమె జాబ్ కార్డు ఉన్న ప్రతి గిరిజనుడు ఉపాధి హామీ పనిని సద్వినియోగం చేసుకొని 100 రోజుల పని దినాన్ని సద్వినియోగపరచుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని జాబ్ కార్డ్స్ లేనటువంటి గిరిజనులు మీ యొక్క అప్లికేషన్లను ఉపాధి హామీ కార్యాలయంలో ఇచ్చి కొత్త జాబ్ కార్డులను పొందాలని తెలియజేయడం జరిగింది ఆర్ హెడ్స్ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అడిపి కరుణాకర్ మాట్లాడుతూ దోర్నాల మండలంలో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలు ప్రైమరీ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు సెకండ్ గ్రేట్ టీచర్ పోస్టులు కాంటాక్ట్ పద్ధతిన అకాడమిక్ ఇన్స్ట్రక్చర్స్ ను ప్రభుత్వం నియమిస్తుంది కనుక అర్హులైన గిరిజనులు అప్లికేషన్స్ ను స్థానిక ఎంఈఓ కార్యాలయంలో అప్లై చేసుకోవాలన్నారు స్వయం ఉపాధి మహిళా సంఘాలు ఏర్పడాలని పొదుపు సంఘాలలో చేరి వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని నెల నెల పొదుపు కట్టుకొని బ్యాంకు రుణాలు పొందుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ హెడ్స్ సంస్థ సిబ్బంది జి ప్రసాద్, బి కోటేశ్వరరావు, సామ్యూల్ జాన్, బి వెంకటేశం, దావీదు కుమార్, చెంచు గిరిజన యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# మహిళల ఆరోగ్యమే కుటుంబానికి తరగని సంపద : ప్రత్తిపాటి





డ్వాక్రా, మెప్మా మహిళల ఆరోగ్య రక్షణకోసం మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి సురక్ష పథకాన్నిలాంఛనంగా ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య రక్షణలో భాగంగా వారికి ఉచిత వైద్యసేవలు, ఉచిత పరీక్షల్ని సఖి సురక్ష పథకం కింద అందిస్తున్నారని, కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని ఉచిత వైద్య పథకాల్ని కూడా దీనికి అనుసంధానించారని శాసనసభ్యులు ప్రత్తిపాటి చెప్పారు. సమాజ ఆర్థిక ప్రగతిలో కీలకంగా వ్యవహరిస్తున్న డ్వాక్రా మహిళలు తమ ఆరోగ్యాన్ని పదిలంగా చూసుకోవాలని, వారికోసమే మెప్మా విభాగం ఉచిత వైద్య సేవలు..పరీక్షలు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు.శుక్రవారం ఆయన స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సఖి సురక్ష వైద్యసేవా, పరీక్ష కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. డ్వాక్రా, మెప్మా విభాగాల్లోని 35 సంవత్సరాలు పైబడిన మహిళలకు సఖి సురక్ష పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయక్తంగా అందిస్తున్న ఉచిత వైద్యసేవల్ని వారు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలో ఈ వైద్య సేవలు అందిస్తున్నారని, ఏపీలోని 3 లక్షల మంది డ్వాక్రా మహిళలు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రత్తిపాటి తెలిపారు. మహిళల ఆరోగ్యమే ప్రతి కుటుంబానికి తరగని సంపదని. వారు ఉత్సాహంగా పనులు చక్కబెడితేనే ఇల్లైనా, సమాజమైనా, రాష్ట్రమైనా బాగుంటాయన్నారు. అన్నిరకాల దీర్ఘకాలిక, సాధారణ వ్యాధులు.. ఇతరత్రా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఈ పథకం సేవలు వినియోగించుకోవాలన్నారు. త్వరలో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న సంజీవని ఆరోగ్యయాప్ లో తాజాగా సేకరించిన మహిళల ఆరోగ్య సమాచారాన్ని పొందుపరచాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మెప్మా పీడీ మురళి, మెప్మా సిఏయం అరిఫా సుల్తానా, సివో లు మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, ఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్

**త్రిపురాంతకం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం దూపాడు బాలి కల గురుకులపాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా జరుపుకోడం జరిగింది ఈ మీటంగ్ లో వైస్ ప్రిన్సిపాల్ బాల్య వివాహాలు గురించి వివరిస్తూ వారి తోటి టీచర్సతో ప్రతిజ్ఞ చేయించారు పిల్లలు చేత మంచి పద్యాలు భక్తి గీతాలు నీతి వాక్యాలు నృత్యాలు చేయంచి తలిదండ్రుల ను ఆకర్షణ కు గురి చేశారు ఇంక ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తలిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ పిలల కు శుభాకాంక్షలు చెబుతూ పిల్లల పొగ్రెస్ గురించి మాట్లాడి ఈ విద్య సంవత్సరం పదవ తరగతి 100/పరిసెంట్ తీసుకొస్తాము అని చెప్పారు త్రిపురాంతకం సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత గురించి సైబర్ నేరాల గురించి పిల్లలకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రామానికి ముఖ్యతిగా హాజరు అయినా ఆళ్ల నాసరరెడ్డి మాట్లాడుతూ పిల్లల తలిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ విద్య సంవత్సరం కూడ 10%రావాలని కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ యస్ భారతి వైస్ ప్రిన్సిపాల్ షేక్ రజియా సుల్తాన్ త్రిపురాంతకం సబ్ ఇన్స్పెక్టర్ బసవరాజు మండల నాయకులు ఆళ్ళ నాసరరెడ్డి మండల సర్వేర్ సైదరావు స్కూలు చైర్మన్ నాగయ్య వైస్ చైర్మన్ జ్యోతి ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది

# ఆదర్శ హై స్కూల్‌లో రెండు రోజుల విజ్ఞాన ప్రదర్శన విద్యార్థుల ప్రతిభకు అతిథుల ప్రశంసలు

**గోకవరం, డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో జి.కొత్తపల్లి, ఆదర్శ ప్రాథమిక, హై స్కూల్లో రెండు రోజులపాటు జరుగుతున్న విజ్ఞాన ప్రదర్శన (విజ్ఞాన సదస్సు) గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ నెల 5 మరియు 6 తేదీల్లో నిర్వహిస్తున్న ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు సృజనాత్మకతతో, శాస్త్రీయ దృష్టితో రూపొందించిన మోడళ్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జయ సత్యనారాయణ ఈ వివరాలను వెల్లడించారు.

విద్యార్థుల ప్రదర్శనలో ముఖ్య ఆకర్షణలు

1. భూకంపాలపై అవగాహన మోడల్

తాజా రోజుల్లో తరచూ సంభవిస్తున్న భూకంపాలపై విద్యార్థులు రూపొందించిన మోడల్ ఆకట్టుకుంది. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే శక్తిగల భవనాలు, ఆధునిక వసతుల నిర్మాణం, రహదారి వ్యవస్థ బలపరచడం గురించి విద్యార్థులు వివరించిన తీరు ప్రశంసార్హమైంది.

2. స్మార్ట్ సిటీ నమూనా

ఆధునిక ప్రపంచ అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్న స్మార్ట్ సిటీ రూపకల్పనను విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. రవాణా, భద్రత, సేవల వినియోగం వంటి అంశాలను సాంకేతికతతో సమన్వయం చేసిన ఈ మోడల్ ప్రేక్షకులను ఆకట్టుకుంది.

3. నిప్పుతో విద్యుత్ ఉత్పత్తి

తక్కువ వ్యయంతో నిప్పు ఉష్ణాన్ని వినియోగించి విద్యుత్తును ఉత్పత్తి చేసే పద్ధతిని విద్యార్థులు ప్రదర్శించడంతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



4. తోలుబొమ్మలాట ు సంప్రదాయం, సృజనాత్మకత కలయిక

ప్రాచీన కళారూపమైన తోలుబొమ్మలాటను ఆధునిక వైజ్ఞానిక వేదికపై ప్రదర్శించిన విద్యార్థుల ప్రతిభ అతిథులను, ప్రేక్షకులను మెప్పించింది.

5. కాలుష్యం ు గ్రామాలకు చేరిన నగర సమస్య

ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద సమస్యగా మారుతున్న కాలుష్యంపై విద్యార్థులు రూపొందించిన ప్రదర్శన ఆలోచనాత్మకంగా నిలిచింది. నగరాలతోపాటు పల్లెల్లోనూ కాలుష్య ప్రభావం పెరుగుతున్నదని స్పష్టంగా వివరించారు.

ముఖ్య అతిథి ప్రశంసలు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మినర్వ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు డీవైఎస్ రాజు (రమేష్) విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారు. వారికి సూచిస్తూ తెలియని విషయాలను తెలుసుకోవాలనే తపన ప్రతి విద్యార్థిలో ఉండాలి ప్రశ్నించే స్వభావం శాస్త్రీయ దృక్పథానికి పునాది తల్లిదండ్రులు, పెద్దల పట్ల గౌరవం, క్రమశిక్షణతో ముందుకు సాగాలి అని సూచించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో విద్యా అవకాశాలు విస్తరించేలా ఆదర్శ





విద్యాసంస్థలు చేస్తున్న సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆ సంస్థల చైర్మన్ కనకరాజు కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ విజ్ఞాన ప్రదర్శనలో ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ పి. కనకరాజు, కార్యదర్శి డాక్టర్ నాగమణి, డైరెక్టర్ డాక్టర్ ప్రవల్లిక, కోఆర్డినేటర్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ త్రినాధ్ రావు, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణతో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రదర్శనను వీక్షించి తమ పిల్లల ప్రతిభను అభినందించారు. ప్రదర్శన కార్యక్రమం శుక్రవారం నుంచి విజయవంతంగా కొనసాగుతోంది.

# నేటి పౌరులే రేపటి బంగారు భవిష్యత్తు



## పెద్ద బిడ్డ ఆశ్రమ పాఠశాలలో ముఖ్యఅతిథిగా సర్పంచ్ సాలెపు పెంటమ్మ...!

## విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులపై శ్రద్ధ వహించాలి హెచ్ఎం దురియా. కోగేశ్వరరావు,

**అనంతగిరి అల్లూరి జిల్లా డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేసిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది, కాబట్టి విద్యార్థుల పట్ల తమకెంత



బాధ్యత ఉంటుందో తల్లిదండ్రులకు అంతే బాధ్యత కలిగి ఉండాలని ఉన్నత శిఖరాలకు విద్యార్థులు చేరుకుంటారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ సాలెపు. పెంటమ్మ, మాట్లాడుతూ విద్యాభివృద్ధి విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతోనే విద్యార్థులు బాల్యదశ నుండి విద్య పై ఆసక్తి కలిగి విదంగా దృశ్య బోధన చేయాలనీ విద్యార్థులే నేటి పౌరులు రేపటి బంగారు భవిష్యత్తు అందుకున్న విధంగా తమ జీవితం మార్చుకోవాలని ఆమె కొనియాడారు, డాక్టర్, ఇంజినీరింగ్, పోలీస్, కలెక్టర్,ఎం ఆర్ ఓ, టీచర్,తదితర తగ్గట్టు గొప్ప వ్యక్తుల జీవిత విజయాలను విద్యార్థులకు ఉద్దేశించి ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు, ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలకు చదువుకొనుటకు ఇంటి నుండి పంపిన తర్వాత మాకు ఎంత బాధ్యత ఉందో మీకు కూడా ఒక తల్లిదండ్రులుగా అంతే బాధ్యతగా ఉండాలని ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు, అలాగే మా తోటి ఉపాధ్యాయులతో పాటు మేము కూడా విద్యార్థులపై దృష్టి పెట్టి ఉంటామని ఆయన తెలిపారు,శుక్రవారం నాడు తల్లితండ్రుల ఆత్మీయ సమావేశ శభ అధ్యక్షులు సోషల్ మాస్టర్ కొర్రా రామచంద్రరావు మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాల సెలవులపై మీ ఇంటికి వచ్చినప్పుడు ఒక కంటి చూపు వారి పై గమనించి ఉంచాలని ఆయన అభిప్రాయపడ్డారు,అలాగే పాఠశాల లోని ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యంశాలను క్షుణ్ణంగా అభ్యసించి మంచి నడవడిక క్రమశిక్షణతో కూడిన విద్యను పొందాలని మాస్టర్ కొర్రా రామచంద్రరావు సూచించారు, అనంతరం సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన తల్లిదండ్రులకు పాఠశాల ప్రాంగణంలోని భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు, దింతో పాఠశాల ప్రాంగణమంతా సందడి వాతావరణం నెలకొంది, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ ఎం సి. చైర్మన్ జన్ని సింహాచలం, జన్ని. లక్ష్మణరావు, పి ఏ సి సి. ప్రెసిడెంట్ పాడి క్రిష్ణమూర్తి, నేచర్ ఎన్ జి ఓ. కృష్ణబాబు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాలను సాధించాలి

## ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా

**యర్రగొండపాలెం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాలను సాధించాలని యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెంలోని కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ తిరుమలదేవి అధ్యక్షతన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా హాజరై సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చారని విద్యార్థులకు మంచి బట్టలు, మంచి షూస్, చివరకు బ్యాగులు కూడా మంచి నాణ్యతతో తో సరఫరా చేస్తున్నారని తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి 13 వేల రూపాయలు చొప్పున వారి తల్లుల ఖాతాలో జమ చేశారని గుర్తు చేశారు.ఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం




పెరిగిపోయిందన్నారు. సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ సెల్ తోనే లింక్ ఉండటంతో మన సెల్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా అవసరం ఉంటుందని అన్నారు. దానిని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పొల్పడుతున్నారని తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైం, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాలపై యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్



చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేర గాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి. డబ్బులను కాజేస్తున్నారని అన్నారు.అదేవిధంగా విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్నటువంటి సౌకర్యాలను సద్వినియోగం బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు.బాగా చదివి స్కూల్ కి తల్లిదండ్రులకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ముందుగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ విచ్చేసే తల్లిదండ్రులకి ఘనంగా స్వాగతం పలికారు.వారికి మధ్యాహ్న రుచికరమైన భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయం సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కిర్లంపూడి హై స్కూల్లో ఘనంగా మెగా పిటిఎం 3. కార్యక్రమం

**డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు,విద్యార్థులు మధ్య సమన్వయం పెరిగి మంచి ఫలితాల సాధనకు దోహదపడుతుందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్,జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు.కిర్లంపూడి కొక్కొండ రామ శేషగిరిరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా మెగా పిటిఎం 3.%ా% సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణి కుమారి ఆధ్వర్యంలో సర్పంచ్ గుడాల శ్రీ లత రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు..ఉపాధ్యాయులను కలసి తమ విద్యార్థుల





ప్రగతి,ప్రవర్తన గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్,జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్,ఎంపీపీ తోట రవి,ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు విచ్చేసారు.వారికి ముందుగా ఎన్సిసి విద్యార్థులు స్వాగతం పలికారు.అనంతరం సభలో పాల్గొన్నారు.విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ప్రదర్శనలు,ఆర్ట్ గ్యాలరీ మరియు ఫ్యాషన్ డిజైనింగ్ ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నయోజకవర్గంలోనే కిర్లంపూడి హైస్కూల్ ప్రత్యేకమైనదన్నారు.కిర్లంపూడిలో చాలా ప్రైవేటు స్కూల్స్ ఉన్నప్పటికీ ఈ హైస్కూల్లో సుమారుగా 700 మంది విద్యార్థులు చదవడం గొప్ప శుభ పరిణామని వారన్నారు.విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మెగా పీటీఎం 3.0 కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల విద్య,ఆరోగ్యం ఇతర అంశాలను ఉపాధ్యాయులతో కలిసి కూర్చుని చర్చించుకునేందుకు చక్కని అవకాశమని ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈవోలు టి జోసెఫ్,చిన్నారావు,స్కూల్ చైర్మన్ ఆళ్ల వీర వెంకట సత్యనారాయణ (బాబులు),కిర్లంపూడి,వీరవరం సొసైటీ అధ్యక్షులు కుర్ల చిన్నబాబు,తోట గాంధీ,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సభ్యులు చదరం చంటిబాబు,భూపాలపట్నం ప్రసాద్, సీనియర్ నాయకులు తూము కుమార్,కాళ్ళ వెంకటేష్,గౌతు చిన్నా,యల్లపు దొరబాబు,శరకణం రాజబాబు,గంధం ప్రభాకర్,దాడి చిన్నబుజ్జి,రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్ఎస్ రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గోకవరం డ్రైవర్స్ కాలనీలో తల్లిదండ్రులు

## ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా



**గోకవరం, డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో స్థానిక తారకరామనగర్ ఎంపీపీ యూపీ పాఠశాల ప్రాంగణంలో తల్లిదండ్రులు%-%ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని శోభాయమానంగా మార్చారు. సమావేశానికి గోకవరం గ్రామ సర్పంచ్ కొమరం శ్రావణి (పులపర్తి బుజ్జి), టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు పాలాడి శ్రీనివాసరావు, విద్యా కమిటీ చైర్మన్ నాక్కా రామరాజు, టిడిపి ఆఫీసర్ కన్వీనర్ మార్త చిట్టిబాబు తదితరులు ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యా నాణ్యతను పెంపొందించేందుకు ప్రభుత్వ అధ్వర్యంలో ప్రతీ సంవత్సరం మెగా పేరెంట్స్%-%టీచర్స్ డే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వరుసగా రెండో సంవత్సరంగా ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో విజయవంతంగా సాగుతున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం వందల కోట్లు వెచ్చిస్తూ మౌలిక వసతులను విస్తృతంగా మెరుగుపరుస్తున్నదని, ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే అధిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని చైర్మన్ నాక్కా రామరాజు స్పష్టం చేశారు. విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించి ఉన్నత విద్యతో మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పాఠశాల అభివృద్ధి పై చర్చలు, తల్లిదండ్రుల సూచనలతో సమావేశం మరింత ప్రభావవంతంగా సాగింది.

# విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాలను సాధించాలి

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం కోటేశ్వరరావు



**యర్రగొండపాలెం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాలను సాధించాలని పెద్దారవీడు మండలంలో ఓబులక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఓబులక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం కోటేశ్వరరావు అధ్యక్షతన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చారని విద్యార్థులకు మంచి బట్టలు, మంచి షూస్, చివరకు బ్యాగులు కూడా మంచి నాణ్యతతో తో సరఫరా చేస్తున్నారని తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి 13 వేల రూపాయలు చొప్పున వారి తల్లుల ఖాతాలో జమ చేశారని గుర్తు చేశారు.ఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు.అదేవిధంగా విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్నటువంటి సౌకర్యాలను సద్వినియోగం బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు.బాగా చదివి స్కూల్ కి తల్లిదండ్రులకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ముందుగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ విచ్చేసే తల్లిదండ్రులకి ఘనంగా స్వాగతం పలికారు.వారికి మధ్యాహ్న రుచికరమైన భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ డి రమణారెడ్డి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాధవ నగరంలో ఘనంగా పేరెంట్స్ డే నిర్వహించను స్కూల్ చైర్మన్ కొండబాబు






**డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మాధవ నగరం గ్రామంలో శుక్రవారం ఎంపీయుపి స్కూల్లో పేరెంట్స్ డే నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ మాకిరెడ్డి కొండబాబు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆత్మీయ కలయికతో పిల్లల భవిష్యత్తు కొరకు ఈ పేరెంట్స్ డే నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు హాజరవ్వడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ఆయన అన్నారు అనంతరం గ్రామంలో పెద్దలను సత్కరించి మధ్యాహ్నం భోజనం పిల్లలకు పిల్లలు తల్లిదండ్రులకు వడ్డించి స్కూలుకి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శివలంక మల్లేశ్వరరావు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గోవిందు జనసేన పార్టీ నాయకులు గుడివాడ కృష్ణ స్కూల్ హెచ్ఎం సన్యాసియా గ్రామ పెద్దలు స్కూలు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కిర్లంపూడిలో సాయినాధుని విగ్రహం నుండి వస్తున్న విభూదితో కూడిన గంగాజలం

## భారీగా తరలివస్తున్న భక్తజనులు







**డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన కిర్లంపూడిలో ఏనుగు జోగారావు ఇంట్లో గత ఐదు వారాలుగా దేవుని మందిరంలో గల శిరిడి సాయి విగ్రహం నుండి విభూదితో కూడిన గంగాజలం రావడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.8 సంవత్సరముల క్రితం ఏనుగు వెంకటలక్ష్మి స్నేహితురాలు శిరిడీ నుంచి తీసుకువచ్చిన.. సాయిబాబా విగ్రహాన్ని ఇవ్వడం జరిగింది.ఆ విగ్రహాన్ని శిరిడీసాయి ప్రసాదంగా భావించి,తన ఇంట్లోని దేవుని మందిరంలో పెట్టి నిత్యం ధూప దీప నైవేద్యములతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వచ్చారు.గత కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నిత్యాది పూజలు నిర్వహిస్తున్న సందర్భంలో సాయిబాబా విగ్రహం నుండి జల ప్రవాహం రావడం గమనించిన వెంకటలక్ష్మి ఆనందోత్సాహాల మధ్య తమ బంధువులకు,స్నేహితులకు తెలియజేయడంతో ప్రతినిత్యం ఎంతోమంది భక్తులు వెంకటలక్ష్మి నివాసానికి చేరుకుని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.ఈ క్రమంలో గ్రామంలో గల సత్యసాయి సేవా సమితి వారికి విషయాన్ని తెలియజేశారు.దీంతో సమాజ సభ్యులు అక్కడకు చేరుకుని స్వామి వారి విగ్రహం నుండి జల ప్రవాహాన్ని చూసి సంతోషం వ్యక్తం చేశారు.ఇది ముమ్మాటికి సాయిబాబా వారి మహాత్యంగా భావించి సాయి నామ సంకీర్తనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇదే విధంగా గతంలో కొన్నిచోట్ల జరిగిందని ఈ సందర్భంగా సాయి సమాజ సభ్యులు తెలిపారు.సత్యసాయి సమాజ కన్వీనర్ ఒబిలిశెట్టి బద్రి,కుమారి, బోనం శ్రీనివాసరావు,బ్రహ్మ లింగం, కొత్త నూకరత్నం,మణి కుమారి, తదితర సమాజ సభ్యులు ఈ సాయి నామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాలికల భవిష్యత్తు కోసం చదువే ఆయుధం: ముచ్చుమర్రి ఎస్సై నరేంద్ర..



**నందికొట్కూరు డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా, పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ డే మీటింగ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ముచ్చుమర్రి ఎస్సై నరేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై నరేంద్ర మాట్లాడుతూ, బాల్యవివాహాలు ముఖ్యంగా బాలికల జీవితాలను నాశనం చేస్తున్నాయని, చదువే వారికి భవిష్యత్తుకు బలమైన ఆయుధమని అన్నారు. ప్రతి తల్లిదండ్రుడు తమ పిల్లలను, ముఖ్యంగా బాలికలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించి చదివించాలని సూచించారు. చదువుతోనే బాలికలు ఉన్నత స్థాయికి చేరుతారని స్పష్టంచేశారు.

# మైత్రి క్రీడా మైదానాన్ని ప్రారంభించిన తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ

**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో నాతవరం గ్రామంలో శుక్రవారం నాతవరం ఎస్సై వై తారకేశ్వరం ఆధ్వర్యంలో ఫారెస్ట్ గ్రౌండ్లో మైత్రి పోలీస్ క్రీడా మైదానం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ హాజరై రిబ్బన్ కట్ చేసి క్రీడా మైదానాన్ని ప్రారంభించడం జరిగింది . ఈ క్రీడా మైదానంలో ప్రతిరోజు కబడ్డీ కోకో వాలీబాల్ క్రికెట్ లాంగ్ జంప్ షటిల్ బ్యాట్మెంటన్ జరుగుతాయని క్రీడల్లో పాల్గొన్న వారికి ఫస్ట్ సెకండ్ ప్రైజులు ఇవ్వడం జరుగుతుందని ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు క్రీడా మైదానంలో గెలుపొందిన ప్రతి ఒక్కరు రాష్ట్ర జిల్లా స్థాయిలో కూడా వెళ్లి అక్కడ కూడా ప్రైజులు గెలిచి మన గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తెస్తారని కోరుకుంటున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ఎస్ శ్రీనివాసరావు పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్ ఎంఈఓ 2 కామరెడ్డి వరహాలు బాబు రాష్ట్ర ఎస్సీ సెల్ డైరెక్టర్ కొండ్రు మరిడియా తెలుగుదేశం పార్టీ నాతవరం మండలం యువజన విభాగం అధ్యక్షులు పోలుపర్తి సాయి మాజీ ఎంపీపీ నేతలు విజయ్ కుమార్ అనకాపల్లి రైతు ఉపాధ్యక్షులు ఇట్టం శెట్టి సీతారాం మాజీ యూత్ అధ్యక్షులు శెట్టి లోవ శెట్టి నానాజీ మాజీ ఎంపిటిసి బంగారు సూరిబాబు సామర్ల రామారావు గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు





Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## ఘనంగా దింతెనపాడు ఎంపీపీ స్కూల్‌లో మెగా పి.టి.ఏం 3.0





**చిలకలూరిపేట డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** యడ్లపాడు మండలంలోని దింతెనపాడు గ్రామంలోని స్థానిక ఎంపీపీ పాఠశాలలో నేడు మెగా పేరెంట్%-%టీచర్ మీటింగ్ 3.0 ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ స్కూల్ చైర్మన్ కొచ్చర్ల చందు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలకు చదువు మాత్రమే కాకుండా క్రమశిక్షణ కూడా గురువులే నేర్పిస్తారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు వారానికో లేదా నెలకోసారి పాఠశాలను సందర్శించి, తమ పిల్లల చదువుల పురోగతి మరియు మార్కులను పరిశీలించాలని సూచించారు. పాటశాల హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులోని మార్కులను తల్లిదండ్రులు పరిశీలించి సంతకం చేయాలని కోరారు. అదే విధంగా ఆటపాటలపై కూడా పిల్లల భాగస్వామ్యం పెంచాలని ఆయన అన్నారు.కార్యక్రమం అనంతరం పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన విందులో చైర్మన్‌తో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు. మధ్యాహ్న భోజనంపై తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు.తదుపరి భాగంలో హెచ్‌ఎం జ్యోత్స్న, ఉపాధ్యాయుడు షేక్ బాజీవలి తల్లిదండ్రులతో సమావేశమై, విద్యార్థుల వ్యక్తిగత మార్కులు మరియు వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు. తల్లిదండ్రుల వినతుల మేరకు ఉపాధ్యాయులు తగిన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జ్యోత్స్న, ఉపాధ్యాయులు బాజీవలి, పంచాయతీ సెక్రటరీ నాగరాజా, మాజీ సర్పంచ్ చంద్రకళ రాజు, వైస్ సర్పంచ్ యెహోవాను, తల్లిదండ్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో ఉపాధ్యాయులు మాట్లాడుతూ, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థుల చదువుతో పాటు ఆటపాటల్లోను 100 శాతం కృషి చేస్తామని, ప్రతి విద్యార్థి వ్యక్తిగత అభివృద్ధికి శ్రద్ధ చూపి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## మత్స్యకార కుటుంబాలకి న్యాయం చెయ్యాలని శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ కి విన్నవించుకున్న దరియాలతిప్ప మత్స్యకార మహిళలు..



**యానం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** యానాం నియోజకవర్గంలో మత్స్యశాఖ ద్వారా అందించిన ఐస్ బాక్స్ లు కనీసం స్థానికంగా ఉన్న వారికి ఇవ్వకుండా ఆంధ్ర ప్రదేశ్ నుండి వచ్చిన బలుసుతిప్ప ,పండి పొర,భైరవ్రపాలెం నుండి వచ్చిన వారికి ఇవ్వడం జరిగిందని, అంతేకాకుండా మత్స్యకార కుటుంబాలకి ఇచ్చే లోన్లు కూడా స్థానికులకు ఇవ్వకుండా వలస వచ్చిన వారికి ఇవ్వడం, గ్రామాలలో ఉన్న పెద్దలు చెప్పేవారికి మాత్రమే ఇవ్వడం చేస్తున్నారని,కావాలనే స్థానికులకు అన్యాయం చేస్తూ స్థానికులను ఇబ్బందులు పెడుతున్నారని శాసనసభ్యులు గొల్లపల్లికి మొరపెట్టుకున్న దరియాలతిప్ప మత్స్యకార మహిళలు. మహిళల సమస్యలపై స్పందించిన గొల్లపల్లి వెంటనే మత్స్యశాఖ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ గొంతియ్యని పిలిచి వారికి ఇవ్వకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకొని తక్షణమే వారికి ఐస్ బాక్స్ లు ఇవ్వాలని ఆదేశాలు జారీచేశారు.రెండవ విడతలో వారికి మంజూరు చేస్తామని గొంతియ్య చెప్పడం జరిగింది.అనంతరం వారిగ్రామాల్లో ఉన్న అనేక సమస్యలు గత 25 ఏళ్ళుగా గ్రామ పెద్దలకి కావాల్సిన వారికీ మాత్రమే అన్ని అందుతున్నాయని ఎన్నిసార్లు మొర పెట్టుకున్న కానీ మాకు న్యాయం జరగలేదని, పాతికేళ్లు ఒకే వ్యక్తిని నమ్మి మోసపోయామని మీరు(గొల్లపల్లి శ్రీనివాస అశోక్)అధికారంలో కి వచ్చాకే కనీసం మాగ్రామాల్లో మమ్మల్ని మనుషులుగా చూస్తున్నారని గొల్లపల్లి కి మహిళలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా మీలాంటి నాయకులు ప్రజలకు కావాలని మహిళలు కోరగా,ప్రతీపేదవాడుకి మంచి జరగాలనే నేను ఆలోచన చేస్తాను తప్ప నాకు ఓట్లువేసిన వారికి వేయనివారని బేధాలు నేను ఎప్పుడూ చూడలేదని గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తెలిపారు.

## కొత్తపల్లిలో మెగా పేరెంట్స్ మీటింగ్ అట్టహాసంగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న నాగేంద్ర కుమార్









**గోకవరం, డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలోని ప్రభుత్వ హై స్కూల్ ప్రాంగణంలో మెగా పేరెంట్స్ మీటింగ్ శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్, పాఠశాల అభివృద్ధి, తల్లిదండ్రుల బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు ఈ సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కూటమి ప్రభుత్వ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రాంతీయ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఉభయగోదావరి విభాగ ప్రతినిధి సింహాచలం పాల్గొని విద్యాసంస్థలలో విలువల పరిరక్షణ, విద్యార్థుల హక్కులపై స్పష్టమైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ఎం. నాగేంద్ర కుమార్‌కు అందజేయడం జరిగింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆయన సేవలు ప్రశంసనీయమని, పాఠశాల అభివృద్ధిలో అత్యుత్తమ కృషి చేశారని అతిథులు కొనియాడారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువు, ప్రవర్తన, హాజరు వంటి అంశాలపై మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని, ఉపాధ్యాయులు%-%తల్లిదండ్రులు కలిసి పనిచేస్తేనే పాఠశాల అభివృద్ధి సాధ్యమవుతుందని కూటమి నాయకులు సూచించారు. విద్యార్థుల్లో శైక్షణిక పురోగతితో పాటు నీతి%-%న్యాయం, క్రమశిక్షణ, శ్రమ వంటి విలువలను పెంపొందించే దిశగా పాఠశాలలు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరై పాల్గొన్నారు. వేదికపై స్థానిక నాయకులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, సంఘ ప్రతినిధులు సమావేశాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ సమాసం





**త్రిపురాంతకం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు త్రిపురాంతకం కస్తూరిబా పాఠశాలలో విద్యార్థిని, తల్లిదండ్రుల ,మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా త్రిపురాంతకంమండల ఎంపీడీవో ని ఆహ్వానించడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని మొదటగా మా తెలుగు తల్లి గేయం తోటి ప్రారంభించారు. అనంతరం టీచర్స్ అందరు కలిసి విద్యార్థినిల యొక్క ప్రోగ్రెస్ ని వాళ్ళ తల్లిదండ్రులకు వివరించారు .అనంతరం టిఎల్ఎం ఎగ్జిబిషన్ మరియు లైబ్రరీ బుక్స్ మరియు స్పోర్ట్స్ కు సంబంధించి మెటీరియల్స్, అలాగే సైన్స్ ప్రాజెక్టుని తల్లిదండ్రులకి చూపించడం జరిగింది. తరువాత ప్రిన్సిపాల్ మేడం గారు ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశము,పిల్లలకి మరియు తల్లిదండ్రులకు వివరించడంజరిగింది .తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల చేత సెల్ఫ్ డిఫెన్స్ ఆక్టివిటీ నిర్వహించారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ముఖ్యఅతిథి ఎంపీడీవో విద్యార్థిని మరియు తల్లిదండ్రులకు ఈ యొక్క కార్యక్రమ సందేశాన్ని వివరించడం జరిగింది. అలాగే ఈ సమావేశానికి వచ్చిన అందరికీ భోజనం ఏర్పాటు చేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల ప్రజా పరిషత్ అధికారి మరియు కస్తూరిబా ప్రిన్సిపల్ వసుమతి మేడంగా, అలాగే స్కూల్ స్టాఫ్, పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తు మా ప్రభుత్వ లక్ష్యం

పేద విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అందించేందుకు
కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి
టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు




**యర్రగొండపాలెం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** పేద విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పిటియం 3.0 మెగా తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరితో కలిసి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ పేద కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారిని ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థికి అవసరమైన అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.ఏ పేద విద్యార్థి విద్యాకు దూరం కాకూడదనే సంకల్పంతో ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా సంవత్సరానికి 15 వేలు అందజేస్తూ ఆదుకుంటుందని చెప్పారు.ఉన్నత చదువులు చదివి నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్న యువత కోసం అధికారంలోకి రాగానే మొదటి సంతకం మెగా డీఎస్సి మీద పెట్టి 16 వేళా పైచిలుకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకె దక్కుతుందని అన్నారు.తెలుగుదేశం పార్టీ స్వర్గీయ ఎన్టీఆర్ దగ్గర నుండి నేటి విద్యా శాఖ మంత్రి లోకేష్ విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు చేసి నూతన వరవడితో పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని అన్నారు.నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశ్యంతో దేశంలో అత్యంత పేరు గాంచిన కంపెనీలు సైతం ఏపీకి పెట్టుబడులు పెట్టేందుకు రావడానికి కృషి చేస్తున్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాలనే నిదర్శనం అన్నారు.విద్యార్థి చదువుపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.పాఠశాలలో డైనింగ్ హాలు లేక ఇబ్బందులు పడుతున్నా విద్యార్థుల కోసం రూ. 30 లక్షలతో నూతన డైనింగ్ హాల్ నిర్మాణం కొరకు కలెక్టర్ ద్వారా నిధులను మంజూరు చేయించమని తెలిపారు.త్వరలోనే పనులు ప్రారంభానికి కృషి చేస్తామని తెలిపారు.అనంతరం వివిధ రకాల క్రీడా పోటీలలో,వివిధ రకాల పరీక్షలలో రాణించిన విద్యార్థులకు దాత గోళ్ల వీర వెంకట సుబ్బారావు ద్వారా విద్యార్థులకు బహుమతులు అందజేశారు.విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన వీల్ చైర్స్,వినికిడి యంత్రాలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు,ఎంపిడివో బండారు శ్రీనివాసులు,యంఈఓలు పి ఆంజనేయులు,మల్లు నాయక్,మండల ప్రత్యేక అధికారి పొలిరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఖాసీం,మండల టీడీపీ అధ్యక్షుడు చిట్యాల వెంగళరెడ్డి,పిఏసి చైర్మన్ యపర్తి వీరయ్య,ఎస్ఎమ్ సి చైర్మన్ పఠాన్ రసూల్ ఖాన్,టిడిపి నాయకులు కంచర్ల సత్యనారాయణ గౌడ్, కొత్త మాసు సుబ్రహ్మణ్యం,తోట మహేష్ నాయుడు,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ అవసరం.






ఎంఈఓ బాబురావు.

జి.మాడుగుల, డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్): జి.మాడుగుల మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్%-%టీచర్స్ సమావేశాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈఓ బాబురావు పాల్గొని స్థానిక గురుకులం, ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో జ్యోతినివెలిగించి సమావేశాలను ప్రారంభించారు. విద్యార్థుల ప్రగతిపై నిరంతర దృష్టి అవసరంఅన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాబురావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇద్దరూ సమాన బాధ్యత వహించాలని తెలిపారు. పిల్లల్లోని ప్రతిభను వెలికితీయాలంటే రోజువారీ చదువు, ప్రవర్తనపై గమనిక ఉండాలన్నారు. ఇంట్లో కూడా చదువుపై ప్రోత్సాహం ఇవ్వడం, పాఠశాలతో నిరంతరం సంప్రదింపులు జరపడం అవసరమని సూచించారు. చెడువ్యసనాలపై అడ్డుకట్ట వేయాలన్నారు. ఇంజినీరింగ్ అధికారి మాణిక్యం కొత్తూరు ఆశ్రమ పాఠశాలలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి పరిస్థితుల్లో పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి, పిల్లలు బడి అనంతరం ఎవరి వద్ద ఉంటున్నారన్న దానిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పాఠశాలల్లో కూడా విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గమనించి తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. జూనియర్ కళాశాల సమావేశంలో ఎంపీపీ అప్పలరాజు, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై షణ్ముఖరావులు విద్యార్థులకు ముఖ్యమైన అంశాలపై వివరించారు. విద్య లేకుండా సమాజంలో ఎదగడం కష్టమని, లక్ష్యాన్ని నిర్ణయించుకొని దానిని చేరేందుకు క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ఈ వయస్సులో భావోద్వేగాలు ఎక్కువగా ఉండటం వల్ల తప్పుడు నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉంటుందని, స్నేహాలను జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. చట్టాలు తెలియక చేసిన తప్పులు కూడా శిక్షార్హమని విద్యార్థులకు స్పష్టం చేశారు. తల్లిదండ్రులు %-% ఉపాధ్యాయుల సక్రమ భాగస్వామ్యంతోనే విద్యార్థుల భవిష్యత్తు సాధ్యం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారులు, ఉపాధ్యాయులతో విద్యార్థుల భవిష్యత్తుపై చర్చించారు. సమావేశాలు విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అవగాహన కలిగించడంలో ఉపయోగకరంగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు.

# శ్రీశైల దేవస్థానం పరిపాలన భవనంలో శివరాత్రి ఏర్పాట్లపై అధికారులతో ప్రాథమిక సమావేశం

**శ్రీశైలం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 08వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరుగనున్నాయి. మహాశివరాత్రి పర్వదినం ఫిబ్రవరి 15తేదీన రానున్నది. 11 రోజులపాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించేందుకు ఈరోజు 05.12.2025) కార్యనిర్వహణాధికారివారు శ్రీ యం. శ్రీనివాసరావు, దేవస్థానం యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షకులు, మరియు వైదికకమిటీతో ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ముందుగా గత సంవత్సరపు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై రూపొందించిన డాక్యుమెంటరీ ప్రదర్శించబడింది. తరువాత కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాయంత్రాంగం, ధర్మకర్తల మండలి సహాయ సహకారాలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది అందరు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా భక్తుల సౌకర్యాల పట్ల పూర్తి శ్రద్ధవహించాలన్నారు. ముఖ్యంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్ని విభాగాల వారిని ఆదేశించారు. అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, ఆయా విభాగాలపరంగా చేపట్టాల్సిన చర్యలకు తగు ముందస్తున్న ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) రూపొందించాలన్నారు. ఏర్పాట్లలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లకు సిద్ధంకావాలన్నారు. గత సంవతర్సరం కంటే కూడా ఈ సంవత్సరం భక్తులరద్దీ పెరిగే అవకాశం ఉందన్నారు. అందుకే అన్నీ ఏర్పాట్లు కూడా గత సంవత్సరం కంటే కూడా అధికస్థాయిలో చేయాలన్నారు. ముఖ్యంగా గత సంవత్సరం కంటే కూడా ప్రతీచోటకూడా అవకాశం మేరకు 20శాతం నుంచి 30శాతం దాకా అదనపు ఏర్పాట్లు ఉండాలన్నారు. బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 8వ తేదీ ప్రారంభమవుతున్నప్పటికీ, ముందస్తుగానే భక్తులు క్షేత్రానికి చేరుకుంటారని చెబుతూ అన్ని ఏర్పాట్లు కూడా ముందస్తుగా పూర్తికావడం తప్పనిసరి అన్నారు. ఏర్పాట్లన్నీ కూడా జనవరి మాసం చివరిలోగా పూర్తయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. దేవస్థానం ఉద్యోగులందరు కూడా సమర్థవంతంగా విధులు నిర్వహించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. దేవస్థానం అన్ని విభాగాలు కూడా సమిష్టిగా పరస్పర సమన్వయంతో ఉత్సవ నిర్వహణలో విధులు నిర్వహించాలన్నారు. అనంతరం కార్యనిర్వహణాధికారివారు విభాగాల వారీగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లకు సంబంధించిన అంశాలను గురించి కూలంకుషంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాధిపతులకు, పర్యవేక్షకులకు పలుఆదేశాలుజారీ చేశారు. వైదిక సిబ్బంది మరియు ఆలయ విభాగాధికారులు పరస్పర సమన్వయంతో ఉత్సవాలలో జరిగే ఆయా కైంకర్యాలన్నీ ఎలాంటిలోటు లేకుండా సంప్రదాయబద్ధంగా జరిపించాలన్నారు. ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఆలయవిభాగానికి సూచించారు. తరువాత ఉత్సవాలలో నిర్వహించాల్సిన ఆయా వైదిక కార్యక్రమాలు, వాహనసేవలు, స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాల సమర్పణ, ఉత్సవాల





సమయములో ఆలయ వేళలు, దర్శనం ఏర్పాట్లు మొదలైన వాటి గురించి చర్చించారు. ఉత్సవాల యందు ఆయా కైంకర్యాలలో సమయపాలనను ఖచ్చితంగా పాటించాలన్నారు. అదేవిధంగా మహాశివరాత్రి రోజైన ఫిబ్రవరి 15న జరిగే ప్రభోత్సవం, పాగాలంకరణ, బ్రహ్మోత్సవ కల్యాణం, ఆ మరునాడు జరిగే రథోత్సవం తదితర కార్యక్రమాలకు సంబంధించి తగు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. అనంతరం పాదయాత్రతో వచ్చే భక్తుల సౌకర్యార్థం నాగలూటి, పెద్దచెరువు, భీమునికొలను, కైలాసద్వారం, సాక్షిగణపతి మొదలైన చోట్ల చేయవలసిన ఏర్పాట్ల గురించి చర్చించారు. అటవీశాఖ వారి సహకారముతో నడకదారిలో వచ్చే భక్తులకు ఆయా ఏర్పాట్లను కల్పించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. ముఖ్యంగా శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు, జ్యోతిర్ముడి సమర్పణకు చేయాల్సిన ఏర్పాట్లు మొదలైనవాటి గురించి పలుఆదేశాలుజారీచేశారు. అదేవిధంగా మహాశివరాత్రికి వచ్చే భక్తులు సేదతీరేందుకు ఆరుబయలు ప్రదేశాలలో పైప్ పెండాల్స్, షామియానాలు మొదలైన వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వీటివద్ద తగినంత విద్యుద్దీపాల ఏర్పాటు ఉండాలన్నారు. అదేవిధంగా తగినన్నీ శౌచాలయాలుఉండాలన్నారు. క్యూకాంప్లెక్స్ నందు మరియు క్యూలైన్ల యందు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా దర్శనానికి వేచివుండే భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారం మొదలైన వాటిని అందజేస్తుండాలని అన్నప్రసాదవితరణ విభాగాన్ని ఆదేశించారు. ఈ విషయమై ఎటువంటి లోపాలు ఉండకూడదన్నారు. క్యూలైన్లన్నీ దృడంగా ఉండేవిధంగా ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ప్రజాసౌకర్యాలకు మూత్రశాలలు మరియు మరుగుదొడ్లుఅవసరమైన అన్ని మరమ్మతులు చేయించి అన్నింటిని కూడా వినియోగంలోకి వచ్చేవిధంగా తగు ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ్య విభాగపు అధికారులను ఆదేశించారు. క్షేత్ర పరిధిలో అవసరమైన చోట్ల అదనపు కుళాయిలను ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛ శ్రీశైలంలో భాగంగా క్షేత్రపరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. గతంలో వలనే క్షేత్రపరిధిని జోన్లుగా, సెక్టార్లుగా విభజించి ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలను తొలగించేవిధంగా పారిశుద్ధ్య ఏర్పాట్లు ఉండాలన్నారు.

పార్కింగ్ ఏర్పాట్లు, సామానులు భద్రపర్చుగది, ట్రాఫిక్ నియంత్రణ మొదలైన అంశాలపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు మరియు భద్రతా విభాగం ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా ఈ సారి అదనపు ప్రదేశాలలో కూడా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. పార్కింగు ప్రదేశాల వివరాలు స్పష్టంగా తెలిసేవిధంగా సూచికబోర్డులను అధికసంఖ్యలో ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలలో ట్రాఫిక్ నిలిచిపోవడంలాంటి అంతరాయాలు లేకుండా ఉండేందుకు తగు ముందస్తు చర్యలు చేపట్టాలని భద్రతావిభాగాన్ని ఆదేశించారు. ఈ విషయమై స్థానిక పోలీస్‌శాఖవారితో తగు సమన్వయ చర్యలు చేపట్టాలని కూడా ఆదేశించారు. ఉత్సవసమయాలలో ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి రికవరీ వాహనం, టోయింగ్ వాహనాలను కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా పాతాళగంగలో కూడా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ముఖ్యంగా పాతాళగంగలో సేఫ్టీ మెష్ రక్షణ కంచెపాతాళగంగలో మహిళలు దుస్తులు మార్చుకునేందుకు అవసరమైన గదుల ఏర్పాటు పాతాళగంగమెట్లమార్గములో అవసరమైన మరమ్మతులు మొదలైనవాటిపట్ల శ్రద్ధ కనబర్చాలన్నారు. భక్తులరద్దీకి తగినట్లుగా అన్నప్రసాదవితరణ ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో అన్నదానం చేసే స్వచ్ఛందసేవాసంస్థలకు దేవస్థానం పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఉత్సవాలలో పండుగ వాతావరణం ఉండేవిధంగా విద్యుద్దీపాలంకరణ ఉండాలని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా ఆరుబయలు ప్రదేశాలలో తగినంతగా విద్యుద్దీపాల ఏర్పాటు ఉండాలన్నారు. ఉత్సవాలలో పుష్పాలంకరణను సంప్రదాయబద్ధంగా మరియు ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని ఉద్యానవన అధికారిని ఆదేశించారు. భక్తులను అలరించేందుకు ధార్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ప్రజాసంబంధాల విభాగాన్ని ఆదేశించారు. వేదసంస్కృతి, సనాతనధర్మంపై అవగాహన కలిగించే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.



## గండేపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

వెల్లువెత్తిన ప్రజానీకం...



**కాకినాడ జిల్లా గండేపల్లి డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అధిక సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వినతులు సమర్పించారు.ప్రజలు తెలియజేసిన సమస్యలను ఓపికగా విన్నారు. సంబంధిత శాఖల అధికారులకు సదరు సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్రవారం జగ్గంపేట రావులమ్మ నగర్ లోని క్యాంప్ ఆఫీస్ తో పాటు, ప్రతి మండల కేంద్రంలో ఏదో ఒకచోట ప్రజా దర్బార్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అధికారులు సైతం ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం156 వినతులు అందాయి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జడ్పిటిసి పరిమి మంగతాయారు బాబు, ఎంపీపీ చలగల దొరబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, కుంచే రాజా, అడబాల భాస్కరరావు, కొత్తకొండ బాబు, ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఎండిఓ హరికృష్ణ సత్యారెడ్డి, అధికారులు, స్వర్ణాంధ్ర టీం సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరం పాలెం గ్రామంలో 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**కాకినాడ జిల్లా గండేపల్లి డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం సింగరం పాలెం లో శుక్రవారం 33/11కెవి విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మూడు కోట్ల 29 లక్షలు రూపాయలతో నిర్మించిన ఈ సబ్ స్టేషన్ సుమారు మూడు గ్రామాలకుఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ లో వోల్టేజ్ సమస్యతో బాధపడుతున్న సింగరంపాలెం, రామయ్య పాలెం, కే గోపాలపురం గ్రామాలకు విద్యుత్ సమస్యలు తీర్చేందుకు 33/11 విద్యుత్ సబ్స్టేషన్ నిర్మించడానికి స్థలానందించిన మోహనరావుని ఈ సందర్భంగాఅభినందిస్తున్నానని అదేవిధంగా గండేపల్లి లో ఐదు ఎకరాల స్థలంలో విద్యుత్ సబ్స్టేషన్ నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, కుంచే రాజా, అడబాల భాస్కర రావు, ఉంగరాల రాము, పిల్లా చంటిబాబు, ఎస్ ఇ ప్రసాద్, ఇ ఇ వీరభద్రరావు, ఏ డి మలాకి అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సింగరంపాలెం గ్రామంలో ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**కాకినాడ జిల్లా గండేపల్లి డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం సింగరం పాలెం గ్రామంలో మండల ప్రజా పరిషత్ నిధులు సుమారు రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శుక్రవారం ప్రారంభించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరంపాలెం గ్రామంలో ప్రజలకు శుద్ధి చేసిన మంచినీళ్లు అందించేందుకు ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని మండల ప్రజా పరిషత్ నిధుల ఈ వాటర్ ప్లాంట్ నిర్మించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, ఎస్వీఎస్ అప్పలరాజు, అడబాల భాస్కరరావు, కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, బొల్లం రెడ్డి రామకృష్ణ, సింగలూరి రామ్ చేస్, అక్కిన సుదర్శన్ రావు, ఎంపీడీవో హరికృష్ణ సత్యరెడ్డి, అక్కిన నాగేశ్వరరావు, బోళ్ల సతీష్, కుక్కల రమేష్, కుక్కల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ తో కేసులకు శాశ్వత పరిష్కారం: అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి..

నందికొట్కూరులో జాతీయ లోక్ అదాలత్ పై అవగాహన కార్యక్రమం..



**నందికొట్కూరు, డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** జాతీయ లోక్ అదాలత్ ద్వారా న్యాయ సమస్యలకు త్వరితగతిన శాశ్వత పరిష్కారం లభిస్తుందని అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ మెగా లోక్ అదాలత్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, రాజీ పడదగ్గ కేసులు, కుటుంబ కలహాలు, బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన వివాదాలు, చెక్ బౌన్స్, సివిల్, క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. లోక్ అదాలత్‌లో పరిష్కారమైన కేసులకు శాశ్వత తీర్పు లభిస్తుందని, అప్పీల్ అవకాశమే ఉండదని స్పష్టం చేశారు. అంతేకాకుండా సమయం, డబ్బు రెండూ ఆదా అవుతాయని పేర్కొన్నారు. ప్రజలు చిన్నచిన్న కేసుల కోసం సంవత్సరాల తరబడి కోర్టు చుట్టూ తిరగకుండా లోక్ అదాలత్ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పుల్లల చెరువు జడ్పీహెచ్ పాఠశాల ఎం పి యు పి పాఠశాల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం



**పుల్లల చెరువు డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** మెగా టి టి యం సమావేశం లో టీడీపీ ఇంఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు పాల్గొన్న కూటమి నాయకులు . ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం 3.%ం% కార్యక్రమంలో పుల్లల చెరువు మండలంలో పలు పాఠశాలలో జడ్పీహెచ్ పాఠశాల , ఎం పి యు పి పాఠశాల , పాఠశాల లో జరిగిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం లో పుల్లల చెరువు మండల కన్వీనర్ పొట్ల గోవిందు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవిందు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అంటూ అలాంటి బాలలకు మంచి భవిష్యత్తు ముందు కాలంలో మీ అందరికీ ఉంటుందని విద్యార్థులకు తెలియజేసి నన్ను ఆహ్వానించిన స్కూల్ చైర్మన్ కి హెడ్మాస్టర్ కి గ్రామాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు... అదేవిధంగా మాజీ మండల అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్య అభివృద్ధికి మెరుగుపడాలంటే ప్రత్యేకంగా తల్లిదండ్రుల ప్రోత్సాహం లేకుండా విద్యార్థులు విద్య కొనసాగించడం జరగదని ఆయన అన్నారు అదేవిధంగా విద్యార్థులు స్కూల్ నుంచి ఇంటికి రాగానే తల్లిదండ్రులు విద్యార్థులను ఈరోజు స్కూల్లో ఏం చెప్పారు ఏం నేర్చుకున్నావు అని ఒక అంశం మీద తెలుసుకొని విద్యార్థులు విద్య మీద శ్రద్ధ చూపేలా నేర్పించాలని తల్లిదండ్రులకు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి చెందాలంటే విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం కూడా ఉండాలని ఆయన కోరుకున్నారు. అలాగే కార్యక్రమ కోటయ్య మాట్లాడుతూ బాల్యదశ నుండే విద్యపై విద్యార్థులు ఆసక్తి కలిగే ఉంటే విద్యార్థులపై ఉపాధ్యాయులు బోధన విషయం లో ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్లారు అని వాళ్ళు అన్నారు. విద్యాభివృద్ధి ప్రజా భాగస్వామ్యంతోనే ముందుకు వెళ్తుందని తెలియజేస్తూ విద్యార్థుల విద్యపై శ్రద్ధ వహిస్తూ చదువుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు, అలాగే విద్యార్థులు చిన్ననాటి నుండి ఒక టీచర్ ఒక డాక్టర్ ఒక పోలీస్ ఒక ఇంజనీరింగ్ అన్నాలని చిన్నతో నుండి పట్టుదల ఉన్నప్పుడు గొప్ప వ్యక్తులు గా జీవితం విజయాన్ని అందుకుంటామని విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు పొట్ల గోవిందు, కొలుకులూరి కృష్ణయ్య, కర్ర కోటయ్య ,శనగ నారాయణరెడ్డి , రెంటపల్లి సుబ్బారెడ్డి ,పయ్యావుల ప్రసాద్ , మెడికొండ లక్ష్మణ్ మేడికొండ అనిల్ ,కోలుకులూరి కుమార్,గజ్జేల్ భాస్కర్, ఎంపీటీసీ రాధ కృష్ణ ,విడియ్యమ్మ నాయుడు,శనగ వెంకటేశ్వరరెడ్డి,పటకోటి రామిరెడ్డి ,బడిపటి ఓబులు ,సిద్ధన్నపాలెం సుబ్బారావు , యంధ్రపల్లె శివ,జనసేనా ఆర్మీ బుజ్జి పెద్దలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయినిలు విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# శ్రీశైలదేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు భక్తులవిరాళం



**శ్రీశైలం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు బి. శరీష ఉమాధారెడ్డి, హైదరాబాద్ వారు ఈ అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,11,116 /- లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు వి.దేవికకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# భావి భారత సమాజం పాఠశాలల నుంచే రూపొందుతుంది.

కూటమి అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన...

తమ పిల్లలు ఏమి చదువుతున్నారో తల్లిదండ్రులకు తెలియడానికే మెగా పేరెంట్ మీటింగ్స్...

కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం.... జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్




**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** భావిభారత సమాజం పాఠశాలల నుంచే రూపొందుతుందని జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ వ్యాఖ్యానించారు. జగ్గంపేట బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకులలో జరిగిన మెగా పేరెంట్స్ మీట్ లో ఆయన పాల్గొన్నారు. ఉపాధ్యాయులతో, విద్యార్థుల తల్లిదండ్రులతో, విద్యార్థులతో మాట్లాడారు. ఒక రైతు అయినా,ఒక పారిశ్రామికవేత్త అయినా, ఒక రాజకీయ నాయకుడు అయినా విద్యార్థుల నుంచే వస్తారన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాడు - నేడు పేరుతో కొన్ని పాఠశాలల్లో రంగుల మార్పు, అసంపూర్తి పనులతో వాటి భవిష్యత్తును గాలిలోకి నెట్టారని అన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టకుండా విద్యా వ్యవస్థకు ఇబ్బందులు కలిగించారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో డబల్ ఇంజన్ సర్కార్ ప్రజల కోసం భావితరాల కోసం ఆలోచిస్తూ పనిచేస్తున్నాయన్నారు. మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టారని అన్నారు. యువ నాయకుడు నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా ఏరీ కోరి బాధ్యతలు తీసుకుని ఆ శాఖ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని అభినందించారు. విద్యాశాఖ మంత్రిగా మంచి పేరు తెచ్చుకోవడం చాలా కష్టంగా గతంలో ఉండేదని అయితే తన పనితీరుతో అందరి ప్రశంసలు అందుకునేలా నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్పొరేట్ స్కూళ్లతో పోటీపడి ప్రభుత్వ పాఠశాలలు ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఉన్నా విద్యావ్యవస్థను గాడిలో పెట్టి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన మంచి విద్యను అందజేస్తున్నారని ప్రశంసించారు. కార్పొరేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య, నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలు పెద్ద పెద్ద బిల్డింగుల్లో ఉండవచ్చని అయితే ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల ప్రతిభ కార్పొరేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు కన్నా అధికమన్నారు. గతంలో రెండు మెగా పేరెంట్ మీట్స్ నిర్వహించడం జరిగిందని ఇది మెగా పేరెంట్ మీట్ 3.0 అని అన్నారు. విద్యార్థులు ఎలా చదువుతున్నారు? ఎలా ప్రవర్తిస్తున్నారు అనేది తల్లిదండ్రులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అందుకోసం ఈ పేరెంట్ మీట్స్ అవసరమన్నారు. ఉపాధ్యాయుల్లో పోటీతత్వం పెరగడానికి ఎవరికి వారు తమ పాఠశాలల్లో విద్యార్థులకు కష్టపడి చదువు చెప్పి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలనే స్ఫూర్తిని అందివ్వడం కోసం ఈ మెగా పేరెంట్ మీట్స్ దోహదపడతాయని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో పిల్లల ఎదురుగా రాజకీయాలు మాట్లాడటం, నాయకులను తిట్టడం, ప్రతీదానికి జగనన్న, జీలుగన్న అనే పేర్లు పెట్టడం ఉండేదన్నారు. ఇప్పుడు అటువంటి పరిస్థితులు లేవన్నారు. మహానుభావులైన సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ వంటి మహనీయుల పేరుతో పథకాలు అమలవుతున్నాయన్నారు. తమ జీవితాన్నంతా సమాజం కోసం ధారపోసిన ఇటువంటి మహనీయుల పట్ల చిన్నారులకు అవగాహన కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కేజీ నుండి పీజీ వరకు ఒకే చోట విద్యను అందించేందుకు ఎడ్యుకేషనల్ హబ్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాధనం దుర్వినియోగం కాకూడదన్నదే మా ధ్యేయం

- ఏం చేసినా నగర అభివృద్ధి, ప్రజా శ్రేయస్సు కోసమే
- గోరక్షణ పేట రోడ్డు జాప్యానికి కారణాలివే
- పరిస్థితి ప్రజలు అర్థం చేసుకున్నందుకు ధన్యవాదాలు
- పనుల కారణంగా ట్రాఫిక్ మళ్లింపునకు సహకరించాలి
- నగరంలో రోడ్ల గుంతలు వరుసగా పూడిపిస్తున్నాం
- 7వ డివిజన్ బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వాసు




**రాజమహేంద్రవరం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ప్రజాధనం దుర్వినియోగం కాకూడదన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. గతంలో మాదిరిగా ప్రజాధనాన్ని ఇష్టం వచ్చినట్లు ఖర్చుచేయడం తమ విధానం కాదన్నారు. ఏది చేసినా నగర అభివృద్ధి, ప్రజాశ్రేయస్సు కోసమేనని ఆయన స్పష్టం చేశారు. స్థానిక 7వ డివిజన్లో రూ. 30 లక్షలతో చేపట్టనున్నబిటి రోడ్డు నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ జైలు రోడ్డు, గోరక్షణ పేట, శ్రీలంకాకరాజు రోడ్డు మీదుగా షెల్టన్ హోటల్ కి ఐవతలవైపు పెట్రోలు బంకువరకూ గల డ్రైన్ చాలా ముఖ్యమైనదని అన్నారు. ఆవకు వెళ్లే కీలక డ్రైన్ 60,70ఏళ్ళ క్రితం చేసారని,అది లీకేజి కారణంగా ఇబ్బంది రావడంతో అందర్ గ్రౌండ్ పైప్ లైన్ వేశామని ఆయన తెలిపారు. ఫలితంగా రోడ్డు నిర్మాణం ఆలస్యమైందని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఆలస్యానికి గల కారణం కూడా ప్రజలు అర్థం చేసుకుని ఇబ్బందులున్నా సరే సహకరించారని ఆయన అన్నారు. ఇందుకు గాను ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. పైప్ లైన్ సెట్ అవ్వడానికి తగిన సమయం తీసుకోవడంతో ఇప్పుడు రోడ్డు వేస్తున్నామని ఆయన అన్నారు. రోడ్డు వేయడం వలన ట్రాఫిక్ మళ్ళింపు కూడా ఉంటుందని, దీనికి కూడా సహకరించాలని ఎమ్మెల్యే వాసు కోరారు. గుంతలు కూడా పూడ్చే పని నడుస్తోందన్నారు. ప్రజలకు ఎక్కడైనా ఏదైనా ఇబ్బంది ఉంటే తక్షణమే స్పందిస్తున్నామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఏవి అప్పారావు రోడ్డు రామాలయం జంక్షన్ నుంచి ఎస్పీ ఆఫీసు వరకు, స్టార్ సెంటర్ నుంచి లాలాచెరువు వెళ్లే రోడ్డు, 12వ వార్డు సోమాలమ్మ టెంపుల్ రోడ్డు, టిటిడి కల్యాణ మండపం రోడ్డు కూడా రెండ్రోజుల్లో పిలిచారని, వారం రోజుల్లో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరగసానిపాడు, ఎం.పి.పి స్కూల్ నందు. ఘనంగా ఆత్మీయ సమావేశం




**రంపచోడవరం నియోజకవర్గం, డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం పెదభీంపల్లి ఆర్ %ఆ%ఆర్ కాలనీ, పరగసానిపాడు ఎం. పి. పి. స్కూల్ నందు, కూటమి ప్రభుత్వం, ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, ఆత్మీయసమావేశానికి, హాజరైన దేవిపట్నం విద్యాశాఖ శిరసం బాలుదొర అలాగే రిటైర్డ్ స్కూల్.. హెచ్.ఎమ్ .తుపాకుల వెంకటరమణ ప్రభుత్వం-విద్యార్థ,ఉపాధ్యాయుల,ప్రభుత్వం-విద్యార్థులతల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, పరస్పర అభిప్రాయాలు, చర్చ వేదిక ద్వారా, ప్రభుత్వందయుకునే పిల్లల కోసం చేసే సంక్షేమం గురించి, అలాగే పాఠశాలలో, నిర్వహించే,విద్యబోధన, ఆటలు, పాటలతో,పాటు శరీరదారుఢ్యం, కొరకు మరియు మానసికంగా,బలంగా ఉండేటందుకు,సునయనంగా అర్థం చేసుకునేలా అనేక మెళు కువలతో, పిల్లలకు బోధించడం జరుగుగుందని,ఉపాధ్యాయులు వివరించడం. అలాగే స్కూల్ లో పిల్లలు ఎదుర్కొనే చిన్నపాటి సమస్యలు, గురించి తల్లి దండ్రులు, అలాగే, స్కూల్ అభివృద్ధి కొరకు, ఇంకా తరగతి గదులు, పెంచాలని, మరియు, బాత్ రూమ్ లలో నీటి సదుపాయం రావట్లేదు, అలాగే మిగతా కొన్ని కొన్ని సమస్యలు పై,, గ్రామస్తులు,,,, ఇలా ఒకరికొకరు పిల్లల భవిష్యత్తు కొరకు, స్కూల్ అభివృద్ధికొరకు,,,, అధికారులు, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు,అభిప్రాయాలు, చెప్పడం, తెలుసుకోవడం, పరిష్కారించుకోవడం కొరకు ఈయొక్క చర్చ వేదిక (ఆత్మీయ సమ్మేళనం )కార్యక్రమం సారంశం. ఇటువంటి కార్యక్రమం గురించి ఈవిధంగా జరుపుకోడం చాలా శుభపరిణామం, అంటూ గ్రామస్తులు బంగారుబాబు, మాట్లాడడం జరిగింది. అలాగే స్థానిక అంగన్ వాడి టీచర్, కురసం వీర వెంకటలక్ష్మి, బాల్య వివాహాల గురించి,యువతకు ఎటువంటి నష్టాలు ఉంటాయి అనేది వివరించి. పిల్లలు, తల్లి దండ్రులతో, ప్రతిజ్ఞ చేయించడం, జరిగింది. ఇ కార్యక్రమం లో, ఎం. ఇ. ఓ - శిరసం బాలుదొర, రిటైర్డ్ సీనియర్ ఉపాధ్యాయుల- తుపాకుల వెంకటరమణ, స్కూల్ హెచ్. ఎమ్- ఆశజ్యోతి, పి. కమల-టీచర్. అంగన్వాడీ టీచర్- కురసం వీర వెంకటలక్ష్మి, ఆశవర్కర్, మడకం వెంకటలక్ష్మి, కుంజం దుర్గాదేవి, మడకం భవాని, కుంజం కళ్యాణి,పూడిపల్లి సచివాలయం (డి.ఎ)-కిరణ్బాబు,కంగాల వెంకటరమణ, బోరగ శ్రీరాములు, కుంజం నాగన్న దొర, మడకం బంగారుబాబు, కొమరం నాగన్న దొర, కంగాల నాగన్న దొర, ముత్యాల,తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో ఘనంగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు



**పుల్లల చేరు డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని స్థానిక కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు, కూటమి ప్రభుత్వం, ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, ఆత్మీయసమావేశానికి, ముఖ్య అతిథులుగా హాజరైన మండల టిడిపి అధ్యక్షులు పొట్ల గోవిందు పాల్గొన్నారు. ఆత్మీయ సమావేశం 3.0 కార్యక్రమాన్ని కేజీబీవీ ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాణి మాట్లాడుతూ ప్రభుత్వం-విద్యార్థ,ఉపాధ్యాయుల,ప్రభుత్వం-విద్యార్థులతల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, పరస్పర అభిప్రాయాలు, చర్చ వేదిక ద్వారా, ప్రభుత్వందయుకునే పిల్లల కోసం చేసే సంక్షేమం గురించి, అలాగే పాఠశాలలో, నిర్వహించే,విద్యబోధన, ఆటలు, పాటలతో,పాటు శరీరదారుఢ్యం, కొరకు మరియు మానసికంగా,బలంగా ఉండేటందుకు,సునయనంగా అర్థం చేసుకునేలా అనేక మెళుకువలతో, పిల్లలకు బోధించడం జరుగుగుందని, ప్రిన్సిపల్ వివరించడం. జరిగింది అలాగే స్కూల్ లో పిల్లలు ఎదుర్కొనే చిన్నపాటి సమస్యలు, గురించి తల్లి దండ్రులు,అలాగే, స్కూల్ అభివృద్ధి కొరకు, ఇంకా తరగతి గదులు, పెంచాలని, మరియు, బాత్ రూమ్ లలో , అలాగే మిగతా కొన్ని కొన్ని సమస్యలు పై,, గ్రామస్తులు,ఇలా ఒకరికొకరు పిల్లల భవిష్యత్తు కొరకు, స్కూల్ అభివృద్ధికొరకు,,,, అధికారులు, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు,అభిప్రాయాలు, చెప్పడం, తెలుసుకోవడం, పరిష్కారించుకోవడం కొరకు ఈయొక్క చర్చ వేదిక (ఆత్మీయ సమ్మేళనం )కార్యక్రమం సారంశం.ఇటువంటి కార్యక్రమం గురించి ఈవిధంగా జరుపుకోడం చాలా శుభపరిణామం, అని ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి , అలాగే టిడిపి మండల అధ్యక్షులు పొట్ల గోవిందు, మాట్లాడుతూ. బాల్య వివాహాల గురించి,యువతకు ఎటువంటి నష్టాలు ఉంటాయి అనేది వివరించి. పిల్లలు, తల్లి దండ్రులతో, మనను విప్పి మాట్లాడుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థినిలు తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో క్రమశిక్షణ పాటించాలని తల్లిదండ్రులు విద్యార్థినిలు అర్థం చేసుకొని వారిని ఉన్నత స్థాయికి ఎదిగేలా చదివించాలని బాల్య వివాహాలు లాంటివి చదువుకుంటే ఉన్నత విద్యార్థులు చేయకూడదని తల్లిదండ్రులని మనవి చేసుకున్నారు. బాల్య వివాహం చట్టరీత్య నేరమని బాల్యంలోనే వివాహం చేస్తే అనేక ఇబ్బందులు వస్తాయని విద్యార్థులకు సూచించారు. ఇక్కడి నుండి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఒక్కొక్క విద్యార్థి ఎదిగి తల్లిదండ్రులకి సమాజానికి ఎదురు నిలవాలని విద్యార్థులు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ లేదు లేదని అందరికీ తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు...

# ఘనంగా మెగా పేరెంట్స్ డే

ఎంపీపీ హెచ్ ఈ స్కూల్లో ఎంపిడిఓ షేక్ మెహబూబ్ సుభాని



**చెరుకుపల్లి డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని ఎంపీపీ హెచ్ ఈ స్కూల్లోని విద్యార్థిని విద్యార్థులు చదువుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారానే తమ భవిష్యత్తును బంగారు బాటగా మలుచుకోగలుగుతారని ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుభాని అన్నారు. శుక్రవారం మెగా పేరెంట్స్ - మెగా టీచర్స్ డే కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గతంలో ఎన్నడులేనివిధంగా నేడు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు విద్యార్థులకు అన్ని విధాల కల్పించడం జరిగిందని వాటిని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు విద్య నేర్చుకోవడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని తద్వారా నేటి సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు మార్గం సుగమం అవుతుందని ఆయన విద్యార్థికి వివరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినీ విద్యార్థులకు బహుమతిని అందజేసి అభినందనలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థిని -విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం లో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగాశ్రీ లలిత గాయత్రి సంగీత నిలయం, ఒంగోలు వారిచే వీణా వాయిద్య కచేరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ వీణా వాయిద్య కచేరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణేశ పంచరత్నం, శివపంచాక్షరి, శివాష్టకం, లింగాష్టకం, బిల్వాష్టకం, శ్రీచక్రరాజనిలయం, కాలభైరవాష్టకం, శివతాండవస్తోత్రం, శంకరపుజితే తదితర పలు కీర్తనలను, అష్టకాలను మానస, గీతాప్రత్యుష, దేవసేన, నాగలక్ష్మి తదితరులు ఆలపిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మృదంగ సహకారాన్ని శ్రీ జగన్మోహన్ అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్ల ఆయా కైంకర్యాల్లో పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయులకు గొప్ప స్థానం..

విద్యార్థులకు ప్రశంసలు.... పాఠశాలకు వరాలు..

గంజాయి పై పవన్ ఫైర్

చిలకలూరిపేటలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్









**చిలకలూరిపేట డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి దాగి ఉంటుందని.. దాన్ని వెలికితీసి విద్యార్థులను ప్రతిభావంతులుగా తయారు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చెప్పారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలోని శ్రీశారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.%ూ % కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రోడ్డు మార్గాన చిలకలూరిపేటకు చేరుకున్న పవన్‌కళ్యాణ్ నేరుగా పాఠశాలలోకి ప్రవేశించారు. సందర్భంగా పోలీసులు ఉప ముఖ్యమంత్రికి గౌరవ వందనాన్ని చేయగా దాన్ని స్వీకరించారు. అనంతరం అక్కడి నుంచి పాఠశాలలోకి నడుచుకుంటూ వెళ్లారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తిలకించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయులు కేవలం పాఠాలే చెప్పరు భవిష్యత్తును తీర్చిదిద్దుతారు..

ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయులకు గొప్ప స్థానం ఉంటుందని తెలిపారు. మంత్రి నారా లోకేష్ ప్రారంభించిన పేరెంట్స్ టీచర్ మీటింగ్ కీలకమైందని అన్నారు. విద్యార్థులు పాఠశాలలో ఏం చేస్తున్నారని తెలుసుకోవడానికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. అందుకు నారా లోకేష్ తీసుకున్న నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. పిఠాపురం స్కూల్లో ఇద్దరు విద్యార్థుల మధ్య గొడవని కొందరి రాజకీయ లబ్దికోసం కుల గొడవలుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని పిల్లల విషయంలో తల్లిదండ్రుల ప్రమేయం చాలా అవసరమన్నారు.పిల్లలు ఎక్కువ సమయం ఉపాధ్యాయుల దగ్గరే ఉంటారు కాబట్టి వారు దైవసమానులు అవుతారని, తల్లిదండ్రుల తరువాత విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయులకు గొప్ప స్థానం ఉంటుందని వివరించారు. విద్యార్థుల ఎదుగుదలకు ఈ పేరెంట్ - టీచర్స్ మీటింగ్ అద్భుతంగా దోహదపడుతుందన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలే చెప్పరు భవిష్యత్తును తీర్చిదిద్దుతారని పేర్కొన్నారు.విద్యార్థులు ఉదయించే సూర్యులని.. భవిష్యత్తు మీదేనని డిప్యూటీ సీఎం అన్నారు. జెన్ జీ తరం అనేది చాలా కీలకమన్నారు. ప్రతి రాజకీయ నాయకుడు, అధికారికి వారి భవిష్యత్తుపై ధ్యాస ఉండాలన్నారు. లక్ష మెదళ్లను కదిలించే శక్తి చదువు ఇస్తుందన్నారు.

పుస్తకాలను చదవాలి...

యూదులు పట్టుమని పది మంది ఉన్నా వెయ్యి మందికున్న శక్తి వారికి ఉంటుందన్నారు. మనం లక్షమంది ఉన్నా పోటీ ప్రపంచంలో నిలవలేమన్నారు. అబ్దుల్ కలాం రామనాథపురం నుంచి వచ్చి మిస్సైల్ మ్యాన్ అయ్యారన్నారు. తమిళ మాధ్యమంలో చదివిన కలాం ఎన్నో విజయాలను సాధించడం ద్వారా చదివే మాధ్యమం ముఖ్యం కాదని నిరూపించారని వివరించారు. మీకు బలం తప్పనిసరిగా ఉండాలన్నారు. మానసిక బలం కోసం పుస్తకాలు చదవాలన్నారు. మార్కులు వస్తాయని చదవొద్దన్నారు. గుంటూరు శేషంద్రశర్మ కవి రచించిన పుస్తకం విద్యార్థుల భావి జీవితానికి అండగా ఉంటుందని భావించి, దాన్ని పునఃముద్రించినట్లు వెల్లడించారు. తన పాఠశాల విద్య సమయంలో తమ ఉపాధ్యాయులు చరిత్ర పాఠం చెబితే నా గుండెల్లో నిలిచిపోయిందన్నారు. సోషల్ టీచర్ చంద్రశేఖర్ ఆజాద్ గురించి చెప్పిన కథనే తనను ఈ స్థాయికి తెచ్చిందన్నారు. ఉపాధ్యాయులు భవిష్యత్తు కోసం విద్యార్థులను తయారు చేయాలని కోరారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రభావితం చేస్తారన్నారు. మన జీవితాలను బాగు చేసేవారికి ఎలా విధేయతతో ఉండాలనేది తన తల్లి నుంచి నేర్చుకున్నానని డిప్యూటీ సీఎం వివరించారు. హర్యానా రాష్ట్రం నుంచి తెలుగు భాష నేర్చుకొని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా బాగా మాట్లాడుతున్నారని ప్రశంసించారు.

సినిమాలకు దూరంగా ఉండాలి..

పొద్దున లేస్తే బూతులు తిట్టే వ్యక్తులు, వినోదం పంచే సినిమాకు వీలైనంత దూరంగా ఉండాలన్నారు. సినిమాలు కేవలం వినోదం కోసమే. వాటిని చూసి యువత, విద్యార్థులు చెడిపోవద్దు. ఒక నటుడిగా ఈ మాట నేనే స్వయంగా చెబుతున్నా. మనం ఎప్పుడూ శాస్త్రవేత్తలకు కృతజ్ఞతగా ఉంటూ వారిని ఆదర్శంగా తీసుకోవాలి" అని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. అబ్దుల్ కాలం వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జీవితంలో మనం కూడా ఏదైనా అయ్యి సమాజం కోసం ఏదైనా చేయాలని ఆలోచించాలని విద్యార్థులను కోరారు. విద్యార్థుల వ్యక్తిత్వం దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని గుర్తుంచుకోవాలన్నారు.

విద్యార్థులకు ప్రశంసలు.... పాఠశాలకు వరాలు..

పాఠశాల మార్షల్ ఆర్ట్స్ ట్రైనర్ గౌసియాను డిప్యూటీ సీఎం అభినందించారు. చిలకలూరిపేటలో గౌసియా మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఆడపిల్లలకు ఇవ్వడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్ చూసినప్పుడు జుబేదా, రిహానలు ఫిజిక్స్ కు సంబంధించిన ఫైర్ అలారమ్, డైనమో ద్వారా విద్యుత్ ఉత్పత్తి గురించి బాగా వివరించారన్నారు. వారిలోని నిగూఢంగా ఉన్న శక్తిని వెలికి తీస్తే దేశానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని అధ్యాపకులకు చెప్పాలన్నారు. ఆడపిల్లలను తీర్చిదిద్దగలిగితే వారిలో అద్భుతమైన శక్తి ఉంటుందనే తెలుస్తుందన్నారు. రెస్పిరేటరీ సిస్టం గురించి పదో తరగతి విద్యార్థిని నయోమి బాగా వివరించిందన్నారు. శ్రుతి కుట్లు, అల్లికల గురించి, రత్నకుమార్ ఆర్ట్స్ అండ్ స్కిల్ గురించి బాగా చెప్పారన్నారు. జాతీయ విద్యా విధానంలో విద్యార్థులకు నైపుణ్య ఆధారిత విద్య గురించి తాను చాలా ప్రతిపాదనలు చేశామన్నారు.శ్రీ శారద పాఠశాలకు కావాల్సిన మైదానం విషయమై కూడా స్థలం కేటాయింపు కోసం ప్రభుత్వానికి విన్నవిస్తామన్నారు. లైబ్రరీని సొంతగా మెరుగుపరుస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. రాంధారి సింగ్ లాంటి కవి హిందీ పుస్తకాలు పంపిస్తామన్నారు. లైబ్రరీ నిండిపోయేన్ని పుస్తకాలతో పాటు బీర్వాలు పంపిస్తామని హామీనిచ్చారు. 25 కంప్యూటర్లు సొంత ఖర్చుతో ఇస్తామన్నారు.

గంజాయి పై పవన్ ఫైర్..

మాదక ద్రవ్యాల వినియోగం అంశంపై డిప్యూటీ సీఎం ఫైర్ అయ్యారు. పోలీసులు, తల్లిదండ్రులు మాదకద్రవ్యా బానిసలను గుర్తించి వారిని ఆ మత్తు నుంచి బయటపడేసే ప్రయత్నం చేయాలని సూచించారు. పంజాబ్ తో పాటు చాలా రాష్ట్రాల్లో యువత గంజాయి పెద్ద విషయం కాదన్నట్లుగా మాట్లాడడం తనకు భయం కలిగిస్తోందన్నారు. అది మధ్య తరగతి వారి జీవితాల్లోకి వస్తే సమాజం విచ్ఛిన్నం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై తప్పకుండా చర్చించి దాన్ని నిర్మూలించేందుకు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఒక దేశ సంపద కలల ఖనిజాలతో చేసిన యువతని గుర్తు చేసుకున్నారు. ఏం చేసినా కూడా అవి ఏవో ఒక రోజు కనుమరుగై పోతాయన్నారు. పోగొట్టుకోలేని నిజమైన సంపద జ్ఞానం అని అన్నారు. పిల్లలకు స్వయం శక్తి పై నిలబడే ఆలోచన విధానాన్ని అలవరచాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సూచించారు.

పవన్‌తో హిట్ సినిమా తీసేవాడిని... ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

తాను పవన్ కళ్యాణ్ అభిమానిని అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. తాను రాజకీయాల్లోకి రాకముందు దర్శకుడు భీమినేని శ్రీనివాసరావుతో కలసి పవన్ కళ్యాణ్‌ను కలసి పవన్‌తో సినిమా తీయాలని ప్రయత్నించానని, అందుకు పవన్ కూడా సుముఖత వ్యక్తం చేశారని గుర్తు చేశారు. అయితే తాను రాజకీయాల్లో ఆ కల నెరవేరలేదని తెలిపారు. పవన్ కళ్యాణ్ చిలకలూరిపేటకు రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ మైలవరపు కృష్ణతేజ చిలకలూరిపేటకు చెందిన వ్యక్తి అని, వారి తాతాగారి హయాంలో అనేక వందల ఎకరాల భూమి ప్రజా ప్రయోజనాల కోసం దానం చేశారని వివరించారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కుడి భుజంలా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. గత వైసీపీ ప్రభుత్వం విచ్చలవిడిగా వ్యవహరించి, విద్యా వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ డైరెక్టర్, స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కమిషనర్ పి రంజిత్‌భాష, ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ మైలవరపు కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జెడ్పీ చైర్‌పర్సన్ హెన్నాక్రిస్టినా తదితరులు పాల్గొన్నారు.

# పుల్లల చెరువు జడ్పీహెచ్ పాఠశాల ఎం పి యు పి పాఠశాల



తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం




**పుల్లల చెరువు డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** మెగా టి టి యం సమావేశం లో టీడీపీ ఇంఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు పాల్గొన్న కూటమి నాయకులు . ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం 3.%ూ% కార్యక్రమంలో పుల్లల చెరువు మండలంలో పలు పాఠశాలలో జడ్పీహెచ్ పాఠశాల , ఎం పి యు పి పాఠశాల , పాఠశాల లో జరిగిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం లో పుల్లల చెరువు మండల కన్వీనర్ పొట్ల గోవిందు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అంటూ అందరినీ మంచిగా చదువుకోమని మంచి భవిష్యత్తు ముందు కాలంలో మీ అందరికీ ఉంటుందని విద్యార్థులకు తెలియజేసి నన్ను ఆహ్వానించిన స్కూల్ చైర్మన్ కి హెడ్మాస్టర్ కి గ్రామల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు... అదేవిధంగా మాజీ మండల అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్య అభివృద్ధి మెరుగుపడాలంటే ప్రత్యేకంగా తల్లిదండ్రుల ప్రోత్సాహం లేకుండా విద్యార్థులు విద్య కొనసాగించడం జరగదని ఆయన అన్నారు అదేవిధంగా విద్యార్థులు స్కూల్ నుంచి ఇంటికి రాగానే తల్లిదండ్రులు విద్యార్థులని ఈరోజు స్కూల్లో ఏం చెప్పారు ఏం నేర్చుకున్నావు అని ఒక అంశం మీద తెలుసుకొని విద్యార్థులు విద్య మీద శ్రద్ధ చూపేలా నేర్పించాలని తల్లిదండ్రులకు తెలిపారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి చెందాలంటే విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం కూడా ఉండాలని ఆయన కొనియాడారు, అలాగే కాకర్ల కోటయ్య మాట్లాడుతూ బాల్యదశ నుండే విద్యపై విద్యార్థులు ఆసక్తి కలిగే ఉంటే విద్యార్థులపై ఉపాధ్యాయులు బోధన విషయం లో ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్తారు అని వాళ్ళు అన్నారు. విద్యాభివృద్ధి ప్రజా భాగస్వామ్యంతోనే ముందుకు వెళ్తుందని తెలియజేస్తూ విద్యార్థులు విద్యపై శ్రద్ధ వహిస్తూ చదువుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు, అలాగే విద్యార్థులు చిన్ననాటి నుండి ఒక టీచర్ ఒక డాక్టర్ ఒక పోలీస్ ఒక ఇంజనీరింగ్ అవ్వాలని చిన్ననాటి నుండి పట్టుదల ఉన్నప్పుడు గొప్ప వ్యక్తులు గా జీవితం విజయాన్ని అందుకుంటామని విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు పొట్ల గోవిందు, కొలుకులూరి కృష్టయ్య, కాకర్ల కోటయ్య ,శనగ నారాయణరెడ్డి , రెంటపల్లీ సుబ్బారెడ్డి ,పయ్యావుల ప్రసాద్ , మెడికొండ లష్మణ్ మేడికొండా అనిల్ ,కోలుకులూరి కుమార్,గజ్వేల్ భాస్కర్, ఎంపీటీసీ రాధ కృష్ణ ,విడియ్యమ్మ నాయుడు,శనగ వెంకటేశ్వరరెడ్డి,పటకోటి రామిరెడ్డి ,బడిపటి ఓబులు ,సిద్దన్నాపాలెం సుబ్బారావు , యంద్రపల్లె శివ,జనసేనా ఆర్మీ బుజ్జి పెద్దలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీలు విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు..

# నమ్మకానికి విశ్వాసానికి మారుపేరు పోతు భాస్కర్

తుది శ్వాస వరకు దామన్న చూపిన బాటలోనే పయనిస్తాం

ం వస్తే భాస్కర్ ను జెడ్పి చైర్మన్ ను చేస్తాం

బైరు శైలేందేర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ జన్మదిన వేడుకలు



**సూర్యాపేట, డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** మాజీ మున్సిపల్ కౌన్సిలర్, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బైరు శైలేందేర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకలలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డివ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గత 40 యేళ్ళుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రివర్యులు దివంగత నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి అనుచరుడిగా ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ నమ్మకానికి, విశ్వాసానికి మారుపేరని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో కేక్ కట్ చేయడంతో పాటు భాస్కర్ గారి నివాసంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి పోతు బాస్కర్ నేను ఒకే మనస్తత్వంతో ముందుకు పోతున్నామన్నారు. దామన్న నాయకత్వంలో నాటి నుంచి నేటి వరకు రక్తం పంచుకొని పుట్టకున్న రక్తమిచ్చే సోదరులెక్క దామన్నతో తుది శ్వాస వరకు దామన్న నాయకత్వంలో కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలకు అండగా ఉంటూ ఏ పదవి ఆశించకుండా దామన్న శ్రేయస్సు కోసం పని చేశామన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో మార్కెట్ చైర్మన్లను వేయాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్కు కమిటి జాబితాను పంపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు కోరగా తామంతా ఆలోచన చేశామన్నారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి నీ అబినందిస్తానికి మేమంతా వెళ్ళగా ప్రోటోకాల్ ఉండాలంటే ఎమ్మెల్యే లేడు కాబట్టి తనను మార్కెట్ చైర్మన్ గా ఛేయాలని దామన్న సూచించినట్లు తెలిపారు. కేవలం ప్రోటోకాల్ గురించి ప్రస్తావన రావడంతో వారంతా దృఢంగా తనను మార్కెట్ చైర్మ న్ను చేయాలని నిర్ణయించారనారు. ఈ పదవిని కోటి రూపాయలకు కొనుగోలు చేసేందుకు కుడా కొందరు మిత్రులు తయారైనా దామన్న నాయకత్వంలో నాకు వచ్చిందన్నారు. కొందరు దుర్మార్గులు పోతు భాస్కర్ పేరు పెట్టడంతో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల వద్ద బాస్కర్ చెప్పారు నాకు పదవులు వద్దని తాము దామన్నతోనే ఉంటామని చెప్పి మేమంతా దామన్న నాయకత్వంలో ఒక టీంగా ఉండి తనకు మార్కెట్ చైర్మన్గా అవకాశం అందించినట్లు గుర్తు చేశారు. 40 సంవత్సరాలుగా ఎలా కలసి కట్టుగా పని చేసుకుంటూ వస్తున్నామో అలాగే కాంగ్రెస్ నాయకులకు అండగా ఉంటూ దామన్న బౌతికంగా లేకున్నా ఆయన అందించిన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తామన్నారు. ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ నాన్న దామోదర్ రెడ్డి గారు, వేణాన్న, భాస్కరన్నలు మనుషులు వేరైనా ముగ్గురు ఒకే ఆత్మగా ఉన్నారని అన్నారు. నాన్నగారి మాట జవ దాటకుండా ఈ ఇద్దరిపై ఎవరెన్ని చెప్పినా వారు నా ఆత్మీయులని కట్ చేశారన్నారు. మా కుటుంబంలో ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఉమ్మడి కుటుంబంగా ఉన్నామని ఇప్పుడు కూడా అదే కొనసాగిస్తామన్నారు. రాజకీయాల్లో దామన్న అందరి గురించి ఆలోచన చేసిన తన కుటుంబం గురించి ఆలోచన చేయలేదని తన కుటుంబం అంటే వేణాన్న భాస్కరన్న అని అన్నారు. వేణారెడ్డికి ఒక పదవి వచ్చింది భాస్కర్కు కూడా ఏదో ఒకటి చేయ్యాలని దామన్న తలచారని దేవుడి ఆశీస్సులతో తప్పకుండా బాస్కరన్నకు పదవి వస్తుందన్నారు. నాన్న చనిపోయిన నాటి నుంచి గతంలో ఎలా ఉన్నారో ఇప్పుడు' కూడా నాతో అలాగే ఉన్నారని పెద్దన్నలుగా ఉండి అన్ని విషయాల్లో సలహాలు ఇస్తూ నాకు అన్నలు లేని లోటు దామన్న లేని లోటు వీరిలో చూసుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వం పక్షాన, కాంగ్రెస్ పార్టీ తరపున దామన్న కొట్లాడినట్లు భాస్కరన్న కోసం కూడా కార్యకర్తల తరపున కొట్లాడి అవకాశం వస్తే జిల్లా పరిషత్ చైర్మ న్ ను చేస్తానన్నారు.

# శ్రీశైలదేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు భక్తులవిరాళం



**శ్రీశైలం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద విధారణకు బి. శశిరేఖా ఉమాధారరెడ్డి, హైదరాబాద్ వారు ఈ అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,11,116 /- లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు పి.దేవికకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# ఘనంగా మెగా తల్లిదండ్రులు ఆత్మీయ సమీవేశం ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సత్యప్రభ





**ప్రత్తిపాడు డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో నిర్వహించిన పేరెంట్స్ మెగా మీట్ కార్యక్రమానికి గౌరవ శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మంత్రివర్యులు నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో విద్యారంగంలో వినూత్నమైన సంస్కరణలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థికి ప్రభుత్వం 15,000 రూపాయలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనం, బ్యాగులు, పుస్తకాలు, యూనిఫామ్‌లు, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పేరెంట్స్ మెగా మీటింగ్‌ల ద్వారా ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య సత్సంబంధాలు ఏర్పడి, పిల్లల విద్య ప్రగతిపై మరింత స్పష్టత లభిస్తుందన్నారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ఉపాధ్యాయుల బోధనా విధానాలు, పిల్లల విద్యార్జన స్థాయి గురించి తల్లిదండ్రులు ఇలాంటి సమావేశాల ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. అదేవిధంగా, కూటమి ప్రభుత్వం ప్రోగ్రెస్ కార్డులు మరియు అసెస్మెంట్ బుక్‌లెట్‌లు అందజేయడం ద్వారా విద్యార్థుల పురోగతిని తల్లిదండ్రులు సులభంగా తెలుసుకునేలా చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే వారితో కొద్దిసేపు ఉల్లాసంగా గడిపారు.. కార్యక్రమంలో కూటమి శ్రేణులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మెగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

ముఖ్య అతిధిగా పాల్గొన్న ఐ టి డి ఏ. పి ఓ.తిరుమణి శ్రీ పూజ...?





**అనంతగిరి(అరకు) అల్లూరి జిల్లా డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ఈ రోజుఏపీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతిష్టాత్మక మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0లో భాగంగా, అరకు వేలీలో రవలగూడ ఆశ్రమ పాఠశాలలో ముఖ్య అతిథిగా పాడేరు ఐటిడిఏ %ూా% శ్రీమతి తిరుమణి శ్రీ పూజ, ఐఏఎస్ మెగా పేరెంట్స్ మీటింగ్ యొక్క ప్రాముఖ్యతను, పిల్లల భవిష్యత్తు, మరియు తల్లిదండ్రులు సమాజంలో, టీచర్, ఎంత ప్రాధాన్యత ఉందో, ఉదాహరణకు ద్రోణాచార్యుడు,భీసముడు, శ్రీ కృష్ణుడు, గోప్ప వ్యక్తుల జీవిత విజయాలను విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేశారు, ఆత్మీయ సమావేశంలో విద్యార్థులకు ఉద్దేశిస్తూ మంచి ప్రేరణాత్మకమైన సందేశాన్ని ఈ కార్యక్రమంలో మంచి సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో,అరకు సి ఐ. హిమగిరి, తహసీల్దార్ కే. కుమారస్వామి, ఏ టి డబ్ల్యూ కూడ. వెంకటరమణ, ఎంఈఓ భారతీరత్నం, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, పాపారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి నాగేశ్వరరావు, పాఠశాల పూర్వ విద్యార్థులైన మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతి రావు, ఏ పి సి. జిల్లా అధ్యక్షుడు చట్టు మోహన్, అడ్వకేట్ మస్య బుజ్జి బాబు,మహిళా డిగ్రీ కళాశాల బోటనీ లెక్చరర్ డా. సిహెచ్ .మురళి, మరియు తల్లి తండ్రులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని వడ్డిస్తున్న జనసేన యువ నాయకులు కృష్ణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మాధవరం గ్రామంలో పేరెంట్స్ డే సందర్భంగా జనసేన పార్టీ యువ నాయకులు గుడివాడ కృష్ణ స్వయంగా పేరెంట్స్ డే సందర్భంగా వచ్చిన పిల్లల తల్లిదండ్రులకు తనే స్వయంగా భోజనం వడ్డించి వారి భావియోగులు తెలుసుకొని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తుందని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గుడివాడ కృష్ణ అన్నారు

# డీఎస్పీ ఉత్తర్వుల మేరకు సున్నిపెంట పెట్రోల్ బంకు సమీపంలో సీఐ చంద్రబాబు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్







**సున్నిపెంట డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం మండలం సున్నిపెంట పెట్రోల్ బంక్ సమీపంలో లో డీఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని సీఐ చంద్రబాబు ఆధ్వర్యంలో జరుగుతోందనిఎస్సై సుబ్బారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా పోలీసులు ప్రత్యేకంగా చేపట్టిన డ్రైవ్లు,ఇవి సాధారణంగా ట్రాఫిక్ నిబంధనల అమలు డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్, సీట్ బెల్ట్ వంటివినేర నివారణ, మరియు పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారం కోసం జరుగుతాయి, దీనిలో పోలీసులు ప్రత్యేక బృందాలతో నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటారు, జరిమానాలు విధిస్తారు, వాహనాలను సీజ్ చేస్తారు, మరియు ప్రజల్లో అవగాహన పెంచుతారు. ఈ స్పెషల్ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశాలు గా ట్రాఫిక్ క్రమశిక్షణరోడ్డు ప్రమాదాలు తగ్గించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చేయడం. నేర నివారణడ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ

మద్యపానం,మరియు ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దృష్టి పెట్టడం.

చట్ట అమలు:చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలుతీసుకోవడం,అరెస్టులు చేయడం.

అవగాహన: ప్రజల్లో చట్టాల గురించి, నిబంధనల గురించి అవగాహన కల్పించడం. ఈ

ప్రత్యేక బృందాలు: ఉంటాయనిఎస్సై స్థాయి అధికారుల

ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తారు.

నిరంతర తనిఖీలు: నిర్దేశించిన ప్రాంతాల్లో నిరంతర తనిఖీలు నిర్వహిస్తారు.

చర్యలు: నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధించడం, వాహనాలను సీజ్ చేయడం డీఎస్పీ ఆదేశాల మేరకు ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతోందని సిఐ చంద్రబాబు తెలిపారు

# 'మానే' ప్యానల్ కు ఓటేసి భద్రాచలాన్ని కాపాడుకోండి

– ఎమ్మెల్సీ తాతా మధు

– భద్రాచలానికి భద్రత కావాలి బండారు రవికుమార్





**భద్రాచలం, డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి సిపిఎం,జిడిపి, ఆదివాసి జేఏసీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మానే రామకృష్ణను, అలాగే కూటమి వార్డ్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించుకొని భద్రాచలాన్ని కాపాడాలని ఎమ్మెల్సీ తాతా మధు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్, సిపిఎం, గోండ్వానా దండకారణ్యపాటి, ఆదివాసి జేఏసీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ నిర్వహించిన కార్యకర్తల సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్, బిజెపి కూటమి తరుపున బరిలో నిలిచిన అభ్యర్థుల సంగతి, వారి వ్యాపార, వ్యవహారాల గురించి స్థానికులకు అందరికీ తెలిసిందేనని ఆయన వ్యాఖ్యానించారు. మానే రామకృష్ణ ప్యానెల్ గెలుపు కోసం కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలో ఎవరిని అడిగినా మానే మంచితనం గురించి చెబుతున్నారని ప్రశంసించారు. ఎవరెన్ని పార్టీలు మారినా, ఎన్ని అవతారాలు ఎత్తినా భద్రాచలంలో మానే రామకృష్ణ బీఆర్ఎస్ ని అంటిపెట్టుకొని నాటి ఉద్యమ కాలం నుంచి నేటి వరకు కూడా ప్రజాక్షేత్రంలోనే ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనకు సీటు రాకపోయినా తెల్లం వెంకట్రావు గెలుపులో మానే కృషిని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేస్తూ వచ్చిందని..బీసీలను మభ్యపెడుతూ వారి రిజర్వేషన్ అంశంలో నిలువునా మోసం చేసిందని ఆయన దుయ్య బట్టారు

– భద్రాచలానికి భద్రత కావాలి:బండారు రవికుమార్

సర్పంచి అభ్యర్థిగా బరిలో నిలిచిన మానే రామకృష్ణ ఇతర అభ్యర్థులతో ఏ విషయంలో పోల్చి చూసినా ఉత్తముడని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ వ్యాఖ్యానించారు. ఆయన విజయం దాదాపు ఖాయమైపోయిందని వెల్లడించారు. అక్రమ వ్యాపారాలు, అక్రమ దందాలకు పాల్పడిన వారు ఎన్నికల్లో పోటీ చేస్తుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. భద్రాచలం సంస్కృతి చాలా గొప్పదని, ఇక్కడి రాజకీయాలు కూడా క్రమశిక్షణాయుతంగా ఉంటాయని అటువంటి ఈ క్షేత్రంలో దుర్మార్గులను ప్రజాక్షేత్రంలోకి రానివద్దని పిలుపునిచ్చారు. గంజాయికి, డ్రగ్స్ కు భద్రాచలం కేంద్రం కాకుండా చూడాలని తెలిపారు. రాజకీయాలకతీతంగా ఆలోచించి బిజెపి,టిడిపి,జనసేన కూటమిని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించి వారికి తగు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ముగ్గురు మంత్రులు జిల్లాలో ఉండి కూడా ఈ భద్రాచలానికి చేసింది లేదని ఆయన గుర్తు చేశారు

– గ్రామాల్లో కేసీఆర్ చేయని పని లేదు: రాకేష్ రెడ్డి

పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక అభివృద్ధి పనులు చేశారని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి వెల్లడించారు. కెసిఆర్ చేసిన మంచి పనులను గుర్తు చేశారు. పల్లెలు స్వర్గధామంలా మొన్నటి వరకు ఉంటే, రెండేళ్ల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అధ్వాన స్థితిలోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకత ఉండటం కాంగ్రెస్ నేతలు నేడు హెల్మెట్లు పెట్టుకొని తిరగాల్సిన గత్యంతరం ఏర్పడిందని ఆయన ఏద్దేవ చేశారు. ఇక్కడి పరిస్థితులను గమనిస్తుంటే మానే గెలుపు దాదాపు ఖాయమైందని ఆయన జోష్యం చెప్పారు. భద్రాచలానికి రాముడు లాంటి రాజే కావాలని అది మానే రామకృష్ణ అని ఆయన వ్యాఖ్యానించారు.

**– భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంపై కూటమి జెండా ఎగరాలి: గుండు శరత్**

భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంపై కూటమి జెండా ఎగరాలని గోండ్వాన దండకారణ్య పార్టీ రాష్ట్ర నాయకులు గుండు శరత్ పిలుపునిచ్చారు. ఉద్యమ పార్టీల కలయికతో కాంగ్రెస్,బిజెపి తదితర బూర్జువా పార్టీలు కొట్టుకపోవటం ఖాయమని ఆయన దుయ్యబట్టారు. బి.ఆర్ఎస్, సిపిఎం, జిడిపిల మ్యానిఫెస్టో ప్రజల మేనిఫెస్టో అని వ్యాఖ్యానించారు.

– సర్పంచ్ అభ్యర్థిగా మానే దొరకటం మా అదృష్టం

– బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావులపల్లి

భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మా కూటమి తరపున మానే రామకృష్ణ దొరకటం మా అదృష్టం అని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ వెల్లడించారు. ఉద్యోగాన్ని సైతం వదిలిపెట్టుకొని ప్రజాక్షేత్రంలో మానే సేవలను గుర్తు చేశారు. డబ్బే ప్రధానం కాదని, మానే గెలుపును ఆపటం ఎవరి తరం కాదని ఆయన వ్యాఖ్యానించారు.

**– ప్రజల ఆశీర్వదిస్తే పుణ్యక్షేత్రాన్ని తీర్చిదిద్దుతా: మానే రామకృష్ణ**

భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం తాను సర్పంచ్ బరిలో నిలిచానని, ప్రజల ఆశీర్వదించాలని సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ పేర్కొన్నారు. అదేవిధంగా కూటమి అభ్యర్థులను కూడా గెలిపించాలని ఆకాంక్షించారు. భద్రాచలం ప్రజలు ప్రేమ గల వారిని, ఇప్పటికే చాలామంది పెద్దలు, మహిళలు, యువతి, యువకులు తన గెలుపును కోరుకుంటున్నారని, ఇదే విషయాన్ని ప్రచార సందర్భంగా తనకు తెలుపుతున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.సిపిఎం పార్టీ భద్రాచలం మండల కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు ఏజే రమేష్,బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజ్ సునీల్ కుమార్ తదితరులు ప్రసంగించారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలు సందర్భంగా ముందస్తు చర్యలలో భాగంగా ముమ్మర తనిఖీలు



**బెల్లంపల్లి డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి డిసిపి భాస్కర్,బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పర్యవేక్షణలో బెల్లంపల్లి పట్టణంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హానోక్ చే శుక్రవారం బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సాధారణ ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు నిర్వహించడం జరిగింది.రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలతో పాటు టీ అండర్ బ్రిడ్జి పైన సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగింది.సాధారణ సార్వత్రిక సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల్లో భాగంగా ముందస్తుగా ఎలాంటి గొడవలు జరగకుండా ఈ తనికిలు నిర్వహించడం జరిగింది.ఎన్నికల ప్రక్రియ మొదలుకొని ఫలితాల వెల్లడించే వరకు ప్రతిరోజు ఈ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు పోలీసు శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించాలని చట్టాన్ని ఉల్లంఘించే పనులు ఎవరైనా చేస్తే ఉపేక్షించకుండా వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.అసాంఘిక శక్తులకు ఎవరు తావివ్వొద్దని గుర్తు తెలియని అనుమానిత వ్యక్తులు ఎక్కడైనా కనిపిస్తే తమకు సమాచారం అందించాలన్నారు.ఆపద సమయంలో కానీ అత్యవసర సమయంలో 100 నెంబర్ కు సమాచారం అందిస్తే తమ సిబ్బంది అక్కడికి చేరుకొని సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు...

## లిల్లీపుట్ పాఠశాలలో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్

-లీడ్ కాన్ఫరెన్స్ తో విద్యార్థుల్లో అవగాహన పెరుగుతుంది - ఎంఈఓ రాజగంగారం..

-మేధో శక్తి అభివృద్ధి చెందుతుంది..

కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాలతో విద్యార్థుల శక్తి అభివృద్ధి చెంది, మేధోశక్తి అభివృద్ధి చెందుతుందని ఎంఈఓ రాజగంగారం, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని 25వ వార్డు లో గల లిల్లీపుట్ పాఠశాలలో శుక్రవారం స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ ను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వివిధ రకాల వర్కింగ్ మోడల్స్ టి ఎల్ ఎం చాట్స్ తో అందర్నీ ఎంతగానో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ రాజగంగారం, వినయ్ రెడ్డి హాజరై ఈ విధమైన కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు సబ్జెక్టుపై అవగాహన పెరిగి, విద్యార్థుల్లో దాగి ఉన్న శక్తిని వెలికి తీయవచ్చు అన్నారు. విద్యార్థుల మేధోశక్తి అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులందరూ చక్కటి ప్రదర్శన కనబరచారని, విద్యార్థులు చేసిన ప్రతి ఒక్క మోడల్ చాలా అద్భుతంగా ఉన్నాయని వారు విద్యార్థులను ప్రశంసించారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని, విద్యార్థులకు ఆత్మవిశ్వాసం పెరిగి, ప్రతి విద్యార్థి ధారాళంగా సబ్జెక్టు గురించి మాట్లాడగలుగుతారని, పాఠశాలలో ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ ముఖ్య అతిథులు రాజగంగారం, వినయ్ రెడ్డికి తెలిపారు. ఈ కాన్ఫరెన్స్లో ప్రిన్సిపాల్ దాసు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేవునిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా యువ నాయకురాలి కుర్వ లలిత మల్లేష్

మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తు కు వేసి గెలిపించగలరు

గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా






**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో ఎన్నికల వేడెక్కింది గ్రామాల్లో అభ్యర్థుల ప్రచారాలు జోరందుకున్నాయి. ఇక విషయానికి వస్తే ఇప్పుడు షాద్ నగర్ నియోజకవర్గం లో ఎక్కడ విన్న ఒక గ్రామం గురించే చర్చ జోరుగా నడుస్తుంది. అది ఏ గ్రామం అనుకుంటున్నారా దేవునిపల్లి గ్రామం ఎందుకంటే ఈసారి ఆ గ్రామం లో యువ నాయకురాలి కుర్వ లలిత సర్పంచ్ గా పోటీచేయడమే. ఎప్పుడు ప్రజల మధ్య లో ఉండి ప్రజాసమస్యలు ప్రభుత్వానికి అటు అధికారులకు చేరవేస్తూ వాటిని పరిష్కారం దిశగా తీసుకెళ్తూ ప్రజలకు చేరువైన యువ నాయకురాలి కుర్వ లలిత ప్రజల ఆశీస్సులతో ఈ సారి దేవునిపల్లి గ్రామ సర్పంచ్ గా పోటీలో దిగారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ అభ్యర్థి గా ఈ సారి సర్పంచ్ గా నిలబడడం జరిగిందని సర్పంచ్ ఎన్నికల గుర్తు గా బ్యాట్ రావడం జరిగిందని గ్రామ ప్రజలు తనను ఆశీర్వదిస్తున్నారని అన్నారు.యువత తోనే గ్రామభివృద్ధి జరుగుతుందని మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తు కు వేసి నన్ను గెలిపించుకుంటే గ్రామభివృద్ధి కొరకు తన కృషి చేస్తానని గ్రామం ను అభివృద్ధి చేసి గ్రామం లో గల సమస్యలు తీరుస్తానని అభివృద్ధి అంటే ఇలా ఉండాలని అందరు అనుకునేలా చేసి చూపెడుతానని అన్నారు.

## జిల్లాలో అత్యధిక స్థానాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధిస్తారు...

బిజెపి జిల్లా ఇంచార్జ్ విక్రమ్ రెడ్డి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా పదాధికారుల సమావేశం శుక్రవారం ఏర్పాటు ేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా ఇంచార్జి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ. సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి బీజేపీ కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలని అన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ చేసి బిసిలను 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి కామారెడ్డి ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. భారతీయ జనతా పార్టీ తరుపున బిసి లకు 50 శాతం బలపరిచామని అన్నారు. అబద్ధపు 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదని అన్నారు. జిల్లా లోని అన్ని మండలాల పరిధిలో బీజేపీ తరుపున సర్పంచ్, వార్డు సభ్యులకి అభ్యర్థులను నిలిపమని మెజారిటీ స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని అన్నారు.

## అధికార పార్టీకి ఓటేద్దాం అభివృద్ధికి బాటేద్దాం

ఉంగరం గుర్తుకే మన ఓటు..



**కరకగూడెం, డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కరకగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పోలేబోయిన సుజాత మరియు వార్డు సభ్యుల గెలుపు కొరకు అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి 4వ - 5వ వార్డులో ప్రచారం నిర్వహించిన మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు,మండల యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు బయలుదేరిన జిల్లా బాలుల జట్టు....




**ఆలేరు డిసెంబర్ 5. (అఖండభూమి న్యూస్):** మహబూబ్నగర్ జిల్లాలో డిసెంబర్ 5 నుండి 7 వరకు జరుగుతున్న 51వ జూనియర్ కబడ్డీ రాష్ట్ర స్థాయి క్రీడా యాదాద్రి భువనగిరి జిల్లా జూనియర్ బాలల జట్టు క్రీడాకారులు శుక్రవారం నాడు బయలుదేరారు. క్రీడాకారులకు ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో పలువురు అతిథులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలలో తమ ప్రతిభను చాటి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విశ్రాంత అధ్యాపకులు మంద సోమరాజు, పరిగెల రాములు, ప్రముఖ న్యాయవాది, దిన శరణ్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చింతల సాయిబాబా, జానకిపురంలో కబడ్డీ క్రీడలు నిర్వహించిన గ్రామ యువకులు, నిర్వాహకులు సమ్మయ్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య, అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పూలచంద్ర కుమార్, క్రీడల న్యాయ నిర్ణయిత మరాఠీ లింగస్వామి, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు రాహుల్ తేజ, తదితరులు పాల్గొన్నారు....

## చిన్న ఎల్కి చర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి మరాఠీ రాజ్ కుమార్ ఇంటింటికి ప్రచారం చాలా వేగంగా నడుస్తుంది

పరసు గుర్తుకే ఓటు వేసి గెలిపించగలరు

షాద్ నగర్ నియోజకవర్గం కొందూరు మండలం పరిధిలోని చిన్న ఎల్కి చర్ల



**డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా మరాఠీ రాజ్ కుమార్ శుక్రవారం రోజు ఇంటింటి ప్రచారము నిర్వహించారు ఇంటింటి ప్రచారము నిర్వహించారు గ్రామ ప్రజలు అభిప్రాయాలు తెలుసుకుంటూ గ్రామ సమస్యలు వినూత్నంగా పరిష్కరించి గ్రామ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు మరియు వాడు మెంబర్లను గెలిపించగలరని మనవి ఒకటోవాడు శోభ రెండు వాడు సువర్ణ వడ్ల మూడోవాడు యూనుస్ నాలుగో వార్డ్ శారద గోపి ఐదో వాడు అనురాధ ఆరవ వాడు మరాఠీ అశోక్ ఏడవ వాడు అన్నారం జ్యోతి ఎనిమిదో వాడు మహేష్ మరియు ఈ సందర్భంగా ఈ చిన్న ఎల్కి చర్ల గ్రామంలోని మరాఠీ రాజ్ కుమార్ గ్రామంలోని మద్దతు ప్రకటించారు గ్రామంలోని రహదారులు కాలువలు మౌలిక వసతులు కల్పిస్తానని మరాఠీ రాజ్ కుమార్ చెప్పారు మరియు %వీణ% ఖలీమ్ భాయ్ కృష్ణయ్య రాఘవేందర్ రాంరెడ్డి రాజేష్ శివకుమార్ ఆంజనేయులు కృష్ణయ్య రాఘవేందర్ రాంరెడ్డి రాజేష్ శివకుమార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు సామాజిక సేవలు అభినందనీయం

రక్తదాన శిబిరం విజయవంతం..

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాలు,వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు సామాజిక సేవలు అభినందనీయమని అన్నారు. దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు బ్యాంకు కార్యాలయాల్లో నిర్వహించడం సామాజిక బాధ్యతకు నిదర్శనమని అన్నారు. సకాలంలో రక్తం దొరకకపోవడంతో ఎంతోమంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని అలాంటి వారి ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన బ్యాంకు మేనేజర్ సామల ప్రకాష్ లకు , రక్తదానం చేసిన బ్యాంకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ శిబిరంలో భాగంగా 18 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో విక్రం రెడ్డి,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది డాక్టర్ అభిషేక్, టెక్నీషియన్ ప్రమోద్ లు పాల్గొన్నారు.

## లత గెలుపు ద్వారానే గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం....



**యాదగిరిగుట్ట డిసెంబర్ 5. (అఖండభూమి న్యూస్):** గ్రామంలోని అన్ని సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన కాల్లే లత నరసింహులు గెలుపు ద్వారా గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా వారు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మాజీ దేవస్తానం పాలకవర్గ సభ్యులు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ సీసా మనోహర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గుజ్జ బలరాం, రమేష్, యాదగిరిగుట్ట పట్టణ కాంగ్రెస్ కార్యనిర్వహక అధ్యక్షులు గుండు నరసింహ గౌడ్, నాయకులు రాంపల్లి రజనీకాంత్ గౌడ్, గొర్ల నరేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు....

## తాడ్వాయి మండలంలో ఘనంగా సద్గురు శ్రీ శబరి మాతాజీ దివ్య పాదుకా పూజోత్సవం...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో సద్గురు శ్రీ శబరి మాతాజీ దివ్య పాదుకా పూజోత్సవ వేడుకలు శోభాయమానంగా శుక్రవారం నిదానంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి పాదుకాలకు అభిషేకం చేశారు. భక్తుల సమక్షంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొని, వచ్చిన భక్తులకు స్వయంగా అన్నదానం చేశారు. భక్తులకు సేవ చేయడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. స్థానికులు, భక్తులు, సేవక బృందం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నవీన్, శ్రీనివాస్ గౌడ్ లను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**హైదరాబాద్ డిసెంబర్ 5. (అఖండభూమి న్యూస్):** బీసీ ఉద్యమానికి మద్దతు తెలుపుతూ ఈశ్వర చారి అనే యువకుడు గురువారం నాడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, సికింద్రాబాద్లోని గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ చింతపండు నవీన్, అలియాస్ తీన్మార్ మల్లన్న, బీసీ తెలంగాణ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ లు గాంధీ హాస్పిటల్ ముందు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా అక్కడ ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు ముందస్తుగా వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు న్యాయం చేయకుంటే రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు....

## గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించండి

ఓటర్లను కోరిన మంజుల మహేందర్ రెడ్డి....



**ఆలేరు డిసెంబర్ 5. (అఖండభూమి న్యూస్):** గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో పరిధిలోకి దిగిన ఏసీరెడ్డి మంజుల మహేందర్ రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గుండ్లగూడం గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఆమె ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో నుండి నిరంతరం ప్రజల మధ్యలో ఉంటున్న తన భర్త మహేందర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తున్న తనకు ఓటు వేసి గెలిపించి, గ్రామ అభివృద్ధి కోసం అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## చంద్రబాబును కలిసిన బీర్ల....







**ఆలేరు డిసెంబర్ 5. (అఖండభూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాతోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. డిసెంబర్ 8, 9 తేదీలలో హైదరాబాదులో ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తరపున అధికారికంగా ఆహ్వానాన్ని అందజేశారు. దావోస్ ఆర్థిక ఫోరం నమూనాలో నిర్వహిస్తున్న ఈ గ్లోబల్ సమ్మెకు ప్రపంచ, జాతీయస్థాయి పరిశ్రమల నేతలు, వ్యాపార సంస్థలు, అధిక నిపుణులు, విధాన రూపకర్తలు పాల్గొనడం ఉన్నట్లు ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు వివరించారు. ఈ సందర్భంగా శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి గారిని దర్శించుకోవాలని చంద్రబాబు నాయుడును బీర్ల ఐలయ్య కోరగా జనవరిలో లక్ష్మీనరసింహస్వామిని వారిని దర్శించుకుంటానని తెలిపారు....

## బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించన గొంగిడి




**మోట కొండూరు డిసెంబర్ 5.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో అనుసరించాల్సిన విధానాలను కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు, ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమ వ్యక్తం చేశారు, అనంతరం మోటకొండూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వడ్డేబోయిన శ్రీలతకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.....

## ఏకగ్రీవ గ్రామపంచాయతీ సభ్యుడిని సన్మానించిన మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట డిసెంబర్ 5.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లిగూడెం గ్రామ పరిధిలోని 6వ వార్డు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులుగా గడ్డం చందు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి చందును శాలువతో సత్కరించి, శుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## గ్రామ అభివృద్ధిలో అవకాశం కల్పించి, సర్పంచ్ గా గెలిపించండి

### గ్రామ ప్రజలను కోరిన సర్పంచ్ అభ్యర్థి ఉపేందర్ రెడ్డి....



**యాదగిరిగుట్ట డిసెంబర్ 5. (అఖండభూమి న్యూస్):** నిరంతరం ప్రజల మధ్యలో ఉంటున్న తనకు గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించేందుకు, సర్పంచ్ గా అవకాశం కల్పించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండం ఉపేందర్ రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం నాడు ఆయన బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి, ఓటర్లను కలిసి, కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## గ్రామ అభివృద్ధి కోసం దానమ్మ నరసయ్య బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి....

### బిఆర్ఎస్ నాయకుల ప్రచారం...



**ఆలేరు డిసెంబర్ 5. (అఖండభూమి న్యూస్):** నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ మద్దతుతో బరిలోకి దిగిన ముదపాక దానమ్మ నరసయ్య బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించి, గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని బిఆర్ఎస్ ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులు బీదని బాలరాజులు ఓటర్లను కలిసి కోరారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయి గూడెం గ్రామంలో ముదపాక దానమ్మ నరసయ్యకు మద్దతుగా వారు ఇంటింటికి వెళ్లి, ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. గ్రామంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే దానమ్మ నరసయ్యను గెలిపించుకోవడం ద్వారా గ్రామంలో మౌలిక సమస్యల పరిష్కారం, గ్రామ అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్, సీనియర్ నాయకులు మొగుళ్ళ దేశాయిరెడ్డి, మాజీ అధ్యక్షులు కొండ చంద్రారెడ్డి, ఊదరి రాములు, యువజన అధ్యక్షులు చింతకాయల నగేష్, సంగి స్వామి, బండి శ్రీనివాస్, నింజా రాజు, ఎండి మక్బుల్, ముదపాక రమ్య, ముత్యం రామచందర్, మహిళ ఐలయ్య, బొప్పాపురం వెంకటేష్, బోగారం మురళి, చింతకాయల రవి, ముదపాక లక్ష్మయ్య, ముత్యం లక్ష్మయ్య, టంగుటూరు రవి, సంగి అంజయ్య, అలవాల చంటి, బొట్టు మహేందర్, తదితరులు పాల్గొన్నారు....

## వినూత్న తరహాలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి....



**ఆలేరు డిసెంబర్ 5. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గుడ్లగూడం గ్రామ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన దూసరి స్వప్న మురళీధర్ గౌడ్ విజయం కోసం మహిళ కాంగ్రెస్ నేతలు వినూత్న రీతిలో పాటలు పాడుతూ ప్రజలను ఆకర్షిస్తూ, ఓట్లు అభ్యర్థించారు. దూసరి స్వప్న మురళీధర్ గౌడ్ గెలుపు ద్వారా గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పాటల ద్వారా వివరించారు....

# పోరులో ఒరిగిన రైతాంగ కమ్యూనిస్టు పోరాటయోధులు అంజన్న

### అంజన్న ఆశయాల సాధన కోసం పార్టీ శ్రేణులు పునరంకితం కావాలి....

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ పిలుపు....




**రాజపేట డిసెంబర్ 5. (అఖండభూమి న్యూస్):** దున్నే వానికే భూమి దక్కాలని నినాదంతో నలుదిక్కుల పోరాటాలను వ్యాపింపజేసి, రైతాంగ ఉద్యమాన్ని నిర్మాణాత్మకంగా నడిపించి, కూలోళ్లకు కూలి రేట్లు పెంచి, పాలేరులకు జీతాల పెంపు కోసం నిరంతరం పోరాడిన కటకం అంజన్న ఎదుర్కోలేక కాంగ్రెస్, భూస్వామ్య గుండాల దాడులను, పోలీసుల నిర్బంధాలను తట్టుకొని, జైలు జీవితం సైతం అనుభవించి మొక్కవోని దీక్షతో ప్రజా పోరాటాలను ముందుకు నడిపిన గొప్ప పోరాట యోధులు అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ అన్నారు. కటకం అంజయ్య 45వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రఘునాథపురం, యాదగిరిగుట్ట మండలంలోని చిన్న గౌరాయపల్లి సమీపంలోని ఆయన స్మారక స్థూపం వద్ద సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ నాయకులతో కలిసి, స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను నాయకులు ఉచ్చంతల మల్లేష్ ఆవిష్కరించిన అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఉద్యమ సహచరులైన రైతాంగ ఉద్యమకారులు గఫూర్, సాదిక్ లను 1978లో ఆలేరు మునిసిపాలిటీ పరిధిలోని బహదూర్ పేటలో జరిగిన భూవివాదంలో కాంగ్రెస్ ఐ, భూస్వామ్య గుండాలు దాడి చేసి హత్య చేసినప్పటికీ ఏమాత్రం చలించకుండా, ప్రజా విముక్తి లక్ష్యంగా ప్రజల మధ్యన ఉంటూ, వారి హక్కుల కోసం పోరాడుతూ వీరమరణం పొందిన అంజయ్య అమరత్వానికి 45 సంవత్సరాలు నిండాయని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న వీరులు అమరవీరుడుగా పోరాట జెండాలై, దున్నేవానికే భూమి, రణ నినాద హోరులో, పోరులో నిరంతరం మనకు కనిపిస్తారని అన్నారు. విప్లవ నినాదమై మనకు వినిపిస్తారని చెప్పారు. రైతు, కూలీ, కార్మిక వర్గం జీవన విధానంలో మార్పు రావాలని, దోపిడి వ్యవస్థ కులాలని, నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కావాలని పోరాడిన అంజయ్య పోరాట పందాలు పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని మతతత్వ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గాలు అన్ని ఇన్ని కావని తెలిపారు. ప్రజల జీవితంలో ఎలాంటి ఆర్థిక, సామాజిక న్యాయం, సమానత్వాన్ని ప్రజలు నేటికీ మోడీ పాలనలో సాధించలేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రజలను వారు నిత్యం ఎదుర్కొంటున్న ప్రధానమైన, మౌలిక వసతులు, సమస్యల నుండి తప్పుదోవ పట్టించేదేందుకు అదే పనిగా మతతత్వాన్ని రెచ్చగొట్టి, మతం పేరుతో ప్రజలను విడగొట్టి, విచ్ఛిన్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసీలను, మావోయిస్టులను, కమ్యూనిస్టు విప్లవకారులను, ప్రజాస్వామిక వాదులను, ప్రజలను సజీవంగా పట్టుకొని కాల్చి చంపి ఎదురు కాల్పుల కట్టుకథలు అల్లుతున్నారని ఆరోపించారు. ఏమి అభివృద్ధి చేద్దామని ఈ బూటకపు ఎన్కౌంటర్లు అని ప్రజలు ఏదో ఒక సమయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయకుండా, తిరుగుబాటు చేయకుండా ఉండరని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి భక్తుడు చేయకుండా అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నదని అన్నారు. బీసీ ఉద్యమకారులు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి, పలు అయ్యేలా షెడ్యూల్ తొమ్మిదికి అనుకూలంగా చట్టం చేసే విధంగా బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రత్యేక కార్యచరణ రూపొందించి, ప్రజల మద్దతుతో ఉద్యమిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, జిల్లా నాయకులు అన్రెడ్డి బాల్రెడ్డి, ఒగ్గు మల్లయ్య, ఎర్ర మల్లేష్, కొంగరి సాయిరాం, గడ్డం మంకయ్య, మార్క నారాయణ, ఇంజ శ్రీను, గడ్డం యాదగిరి, బరిగె రాములు, పాకాల నరేష్, తదితరులు పాల్గొన్నారు....

## ఈ నెల 7న నవ కలశ పూజ, అయ్యప్ప పడి పూజా మహోత్సవం

### దీక్షాధారణ స్వాములు పాల్గొని విజయవంతం చేయాలి



**సూర్యాపేట, డిసెంబర్ 05,(అఖండ బూమి న్యూస్):** ఈ నెల 7న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రిలయర్స్ ట్రెండ్స్ ఎదురు సందులో నిర్వహించే నవ కలశ పూజ, అయ్యప్ప పడి పూజా మహోత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు గుండా వెంకన్న (సుమన్), గోపారపు రాజు, బొల్లం సురేష్లు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక శబరి నగర్ అయ్యప్పస్వామి దేవాలయంలో మాలధారణ స్వాములకు నవ కలశపూజ, అయ్యప్ప పడిపూజ మహోత్సవానికి ఆహ్వానించి మాట్లాడారు. ఈ నెల 7న సాయంత్రం 5.30 నిమిషాలకు నిర్వహించే ఈ పూజా కార్యక్రమాలకు అన్ని మాలధారణ స్వాములు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మొరిశెట్టి రాము, యాట సతీష్, బి.కె. రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట..... టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



### కులమతాలకతీతంగా స్వాములకు అన్నదానం చేయడం

**సూర్యాపేట , డిసెంబర్ 05,(అఖండ బూమి న్యూస్):** సంస్కృతి సంప్రదాయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శబరి నగర్ లో గల అయ్యప్పస్వామి దేవాలయంలో యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ ఫరూక్ ఆధ్వర్యంలో వివిధ మాలాధార స్వాములకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కుల మతాలకతీతంగా యువజన కాంగ్రెస్ నాయకులు ఫరూక్ మాలధార స్వాములకు గత కొన్ని సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ పూర్వ వైభవం తీసుకొస్తుందన్నారు. 41 రోజులపాటు దీక్ష చేపట్టి భగవంతుని పూజిస్తూ కటోరమైన నియమ నిబంధనలను పాటించడం గొప్ప విషయం అన్నారు. భగవంతుని కృప ప్రజలపై, రాష్ట్ర ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డి పై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అన్నదానానికి తన వంతుగా ఆర్థిక సాయం అందజేస్తున్నానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ దీక్ష చేపట్టడం వల్ల భక్తితో పాటు ఆరోగ్యం కూడా ఎంతో మెరుగుపడుతుందన్నారు. భగవంతుడు మాల ద్వారా స్వాముల కోరికను తీర్చాలని కోరారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ ఫరూక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కుల మతాలకు అతీతంగా మాలాధార స్వాములకు అన్నదాన నిర్వహిస్తున్నారని తెలిపారు. అన్ని మతాల సారం ఒక్కటేనని స్పష్టం చేశారు. అంతకముందు హరిహరస్తుడు అయ్యప్ప కు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఫరూక్, మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, గౌట్టి ముక్కల శ్రీనివాస్ రెడ్డి, జటంగి రవి, గోపారపు రాజు, గుండా వెంకన్న, వివిధ మాలధర స్వాములు, భక్తులు పాల్గొన్నారు

## ఆలూరులో ఓ వ్యక్తి దారుణ హత్య

### –తమ్ముడు చంపి ఉంటాడని ఫిర్యాదు వచ్చిందన్న పోలీసులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గంలోని ఆలూరు మండల కేంద్రంలో గొల్ల పెద్ద గంగారాం (46) దారుణ హత్యకు గురయ్యాడు. మృతుని చెల్లెలు పెద్దన్న గంగాధర్ ను చిన్న అన్నయ్య గంగాధర్ చంపి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గొల్ల పెద్ద గంగారం అనే వ్యక్తి తన ఇంటి ముందు వరండాలో మంచంపై పడుకోగా తలపై పదునైన మరణాయుధంతో కొట్టి చంపారని అన్నారు. సొంత తమ్ముడు గొల్ల గంగాధర్ చంపి ఉంటాడని చెల్లెలు అంజలి ఫిర్యాదు చేసిందన్నారు. చంపడానికి గల కారణాలను తెలుసుకుంటామన్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శుభపంచనామ చేశారు. అనంతరం శవాన్ని మృతుని బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.

## క్షత్రియ సమాజ్ మినీ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవంలో వినయ్ రెడ్డి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని రామ్ నగర్ కాలనీలో ఎస్ ఎస్ కె సమాజ్ (క్షత్రియ) మినీ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవంలో గౌరవ అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ వినయ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గుండ్ల చెరువు, స్మశాన వాటిక లకు, వివిధ అభివృద్ధి పనులకు నిధులను కేటాయిస్తున్నామన్నారు. దీంతోపాటు క్షత్రియ మినీ ఫంక్షన్ హాల్ కు 10 లక్షల రూపాయలను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కుల సంఘం ప్రతినిధులు మాజీ అధ్యక్షుడు పడాల్ గణేష్, వైద్య సంజయ్, వడ్డే ప్రశాంత్, మురళి, ఖోడే స్వామి, సాత్ పూతే గంగాధర్, జెస్సు ఆనంద్, రాంనగర్ కాలనీ మహిళలు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పండిత్ వినీత పవన్, మాజీ కౌన్సిలర్ ఖాందేష్ సంగీత శ్రీనివాస్, పిసిసి మాజీ సభ్యుడు ఖాందేష్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ డార్లింగ్ రమేష్, రాజు భాయ్, విజయ్ అగర్వాల్, చిక్కు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల నాయకులు సహదేవ్ కత్తెర గుర్తుకు ఓటు వేసి, గ్రామ సమస్యల పరిష్కారం కోసం ప్రజల సహకరించాలి

### సిపిఐ ఎంఎల్ నాయకులు...




**ఆలేరు డిసెంబర్ 5. (అఖండభూమి న్యూస్):** నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సర్పంచ్ అభ్యర్థి ఇక్కిరి సహదేవ్ పార్టీ డివిజన్ కార్యదర్శిగా పనిచేస్తూ ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తూ, ప్రజల హక్కులకై పోరాడుతున్న నాయకుడు అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు మారుజోడు సిద్దేశ్వర్ అన్నారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఇక్కిరి సహదేవ్ కత్తెర గుర్తు పై ఓటు వేసి ప్రజా ఉద్యమాలను బలపరుస్తూ, గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తాత్కాలిక ప్రయోజనాలు అయిన డబ్బు, మద్యం, విందులకు మోసపోకుండా పారదర్శకంగా గ్రామ పాలన అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేస్తే అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, నాయకులు గోధుమ కొమురయ్య, కళ్లెపు చంద్రయ్య, కొత్తపేట వీరమల్లు, ఎలగందుల సిద్దులు, మారుజోడు కుమార్, కళ్లెపు మధుసూదన్, వడ్డేపల్లి బాలరాజు, నల్ల నరసింహారావు, గజరాజు మధు, కళ్ళెపు సురేష్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు....

## ఓటు హక్కును నిజాయితీగా వినియోగించుకోవాలి....

### ప్రలోభాలకు గురై విలువైన ఓట్లను అమ్మవద్దు....

### ప్రజాస్వామ్యానికి పునాదిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.....

### మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన ర్యాలీ, మానవహారం, ఓటర్ ప్రతిజ్ఞ....

### అదనపు డిఆర్డిఓ జంగారెడ్డి పిలుపు....






ఆత్మకూర్ ఎం డిసెంబర్ 5. (అఖండభూమి న్యూస్): భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ నిజాయితీగా వినియోగించుకోవాలని అదనపుడి ఆర్డిఓ కోట జంగారెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డిఆర్డిఓల ఆదేశాల మేరకు మహిళ సమాఖ్య సభ్యులతో ఆత్మకూర్యం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయం నుండి గ్రామపంచాయతీ ప్రధాన కూడలి వరకు ఓటర్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి, ఓటు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికలలో ప్రలోభాలకు గురై తమ విలువైన ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోవద్దని సూచించారు. ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటింగ్ లో పాల్గొని, ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లావణ్య, ఎంపీడీవో రాములు నాయక్, ఆర్ఐ మల్లికార్జున్ రావు, జిల్లా సమాఖ్య కార్యదర్శి రచ్చ పల్లవి, మండల ఏపీఎం గోదాస్ నరసింహ, సీసీలు అన్నారపు హరిబాబు, జెటంగి కొమురయ్య, మండల సమాఖ్య కార్యదర్శి గుండు మాధవి, సి ఓ నల్ల చంద్ర స్వామి, అకౌంటెంట్ వ్యాస మానస, వివో ఏలు మోలుగురి శిరీష, పాశం శ్యామల, తవిటి స్వప్న, వేముల నరసింహ, కడారి నిర్మల, కోరుకొప్పుల సుధాకర్, కే మౌనిక, మరియాల నాగభూషణం, తీగల భాగ్యలక్ష్మి, ఏనుగు మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు....

## పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న మల్లేష్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్

**ఆలేరు డిసెంబర్ 5. (అఖండభూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా అనేక రోజులుగా వ్యవహారాలు చేస్తున్న సిరబోయిన మల్లేష్ యాదవ్ ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం 7 సంవత్సరాల పాటు సిరిబోయిన మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సభత్వం నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన గతంలో కూడా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన సందర్భంగా పలు మార్లు పార్టీ అధిష్టానం దృష్టికి వెళ్లిందని గుర్తు చేశారు. తాజాగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సైతం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి లోపాయి కారి ఒప్పందం చేసుకొని పనిచేస్తుండడంతో 7 సంవత్సరాల వరకు కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గమనంలోకి తీసుకొని, తనను పార్టీ కార్యక్రమాలలో పాల్గొనకుండా చూడాలని కోరారు....

## యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో మాజీ డిసీసీబీ చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గారి ప్రచారం.






**డిసెంబర్ 05 (అఖండ భూమి న్యూస్):** గడప గడపకు వెళ్లి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని రేపాక మౌనిక గారి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలను నమ్మి మోసపోవద్దని, ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు. విద్యావంతురాలైన మౌనికకు వంగపల్లి గ్రామస్తులు అండగా నిలవాలని కోరిన గొంగిడి మహేందర్ రెడ్డి గారు..